07-05Pg1VS:Layout 1 5/7/23 12:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 96, పేజీలు : 10+6 వెల : 8.00

జోషిమఠ్‌లో విరిగిపడుతున్న కొండచరియలు

మణిపూర్ ఘర్షణల్లో 54 మంది మృతి

# టెన్త్‌లో బాలికల హవా

● 75.38 శాతంతో ఉత్తీర్ణత ● బాలుర ఉత్తీర్ణతా శాతం 69.27 ● ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా టాప్, నంద్యాల జిల్లా ఆఖరిస్థానం ● 33 పాఠశాలల్లో జీరోశాతం ● జూన్ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ● ప్రభుత్వ పాఠశాలల్లో 3.47% పెరిగిన ఉత్తీర్ణత


టెన్త్ ఫలితాలు మీడియాకు వివరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ పదవ తరగతి పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి.ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణతశాతం 72.6గా ఉంది.గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణతశాతం గణనీయంగా పెరిగింది,ఈ ఏడాది ఫలితాల్లో బాలిక హవా కొనసాగింది.బాలికల్లో 75.38శాతం ఉంది.బాలురల్లో ఉత్తీరణ 69.27శాతంగా ఉంది.గత ఏడాదితో పొల్చుకుంటే ఈ ఏడాది అయిదుశాతం ఉత్తీర్ణత పెరిగింది.అదే ప్రభుత్వపాఠశాలల్లో గత ఏడాదితో పోలిస్తే 3.47శాతం ఉత్తీర్ణత పెరిగింది. ప్రభుత్వ ఆశ్రమ (రెసిడెన్షియల్) పాఠశాలల్లో 92.25శాతం మంది ఉత్తీర్ణతను సాధించారు.శనివారం విజయవాడ సత్యనారాయణపురంలో విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ 10వ తరగతి పరీక్షల ఫలితాలను వెల్లడించారు.ఈ ఫలితాలు విడుదల సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాకు తెలిపిన వివరాలను అనుసరించి పదవ తరగతి పరీక్షలు హాజరయ్యేందుకు 6,64,152 మంది ఫీజులు చెల్లించి,దరఖాస్తు చేసుకున్నారు.అయితే 6,09,081 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు.వీరిలో 3,09,245 మంది బాలురు,2,95,807 మంది బాలికలు ఉన్నారు. ఈ ఏడాది పరీక్షలను ప్రభుత్వం కట్టుదిట్టంగా నిర్వహించింది. నిమిషం ఆలస్యమైన పరీక్షలకు విద్యార్థులను అనుమతించలేదు.గత నెల 3వ తేది నుంచి 18వరకు పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా 3,449 పరీక్షా కేంద్రాలలో నిర్వహించారు.పరీక్షలు ముగిసిన వెంటనే ఏప్రిల్ 19 నుంచి 26వ తేది వరకు స్పాట్ వాల్యూయేషన్ పూర్తి చేసారు.రికార్డు స్థాయిలో 18 రోజుల్లో పదవ తరగతి ఫలితాలను వెల్లడించారు.రాష్ట్రంలోని 933 ఉన్నత పాఠశాలల్లో నూటికి నూరుశాతంమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ≫2

రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్ ప్రియంవద 2లో


శనివారం వెస్ట్ మినిస్టర్ అబెలో బ్రిటన్ రాజుగా పట్టాభిషిక్తుడవుతున్న చార్లెస్-3

# సింహాసనంపై ఛార్లెస్

## అంగరంగవైభవంగా బ్రిటన్ రాజు పట్టాభిషేకం

### రాజమకుటాన్ని ధరించిన మూడో ఛార్లెస్

### శతాబ్దాలనాటి సింహాసనంపై ఆశీనులైన రాజ దంపతులు

### రాణి కిరీటం ధరించిన ఛార్లెస్ సతీమణి కెమెల్లా


ఛార్లెస్ పట్టాభిషేకానికి వస్తున్న బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ దంపతులు

**లండన్, మే 6:** బ్రిటన్ రాజదంపతుల పట్టాభిషేకం అత్యంత ఘనంగా జరిగింది. కింగ్ ఛార్లెస్3 రాజకిరీటాన్ని ధరించి సింహాసనాన్ని అధిష్టించారు. వెస్ట్‌మినిస్టర్ అబేలో జరిగిన ఈ పట్టాభిషేకం వేడుకలు అత్యంతఘనంగాజరిగాయి. బ్రిటన్ సామ్రాజ్యంలో సుమారు 70ఏళ్ల తర్వాత తొలిపట్టాభిషేకం జరిగింది. బ్రిటన్ రాజుగా ఇప్పటికే అధికారికంగా నియమితులయిన మూడో ఛార్లెస్ సాంప్రదాయాలను అనుసరించి కిరీటాన్ని ≫2

# స్కూళ్లలో సెమిస్టర్ విధానం

## విద్యాసంవత్సరం ఆరంభంనాటికి పాఠ్యపుస్తకాలు అందజేత

## సర్కారీ బడుల్లో టెన్త్‌లో చక్కటి ఫలితాలు: సిఎం జగన్



**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాల విద్యాస్థాయిలో సెమిష్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ విద్యావిధానానికి తగినట్లుగానే ఎస్సీఈఆర్టీ నిర్దేశిత సిలబస్‌కు అనుగుణంగా సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి పాఠ్యంశాలతో పుస్తకాలను రూపొందించింది.ఈ పాఠ్యపుస్తకాలను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జాతీయ విద్యా పరిశోధనశిక్షణమండలి(ఎస్సీఈఆర్టీ) రూపొందించిన సిలబస్‌కు అనుగుణంగా రూపొందించారు.
ప్రభుత్వం ప్రాథమికోన్నత విద్యాస్థాయి నుంచే విద్యార్థులకు పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులను నియమించింది.అందుకు వీలుగా పాఠ్యపుస్తకాలను రూపొందించాలన్నది సిఎం జగన్ అధికారులకు ఇస్తున్న ఆదేశం. ఆయన విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ కన్పిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం పాఠశాలల్లో ప్రాథమిక స్థాయినుంచి ఆంగ్ల మాధ్యమాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.పాఠ్యంశాలు విద్యార్థులకు సులభ గ్రాహ్యంగా ఉండేందుకు వీలుగా పాఠాలు ఆంగ్లలోను, తెలుగులోను ఉంటాయి.
సమాచార శాఖ, విద్యాశాఖ తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఇక విద్యావ్యవస్థలో జరుగుతున్న సంస్కరణలకు వీలుగా సెమిష్టర్‌కు ఇబ్బంది లేకుండా పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుతో కొనసాగే ప్రైవేట్ స్కూళ్ళు కుడా ఎస్సీఈఆర్టీ సిలబస్ పుస్తకాలనే అనుసరించాల్సి ఉంటుంది. గత ఏడాది 8వ తరగతిలో ఎస్సీ ఈఆర్టీ పాఠ్య పుస్తకాలను పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టింది. గత ఏడాది 8వ తరగతిలో ఎస్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలనుపాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టింది.స్కూళ్ళు తెరిచేనాటికి కల్లా కొత్త పాఠ్యపుస్తకాలను ఇవ్వాలన్న సిఎం జగన్ ఆదేశాలను అమలు చేసేందుకు విద్యాశాఖ ముద్రణ పనులు వేగవంతం చేసింది.సిఎం జగన్మోహనరెడ్డి పాఠ్యపుస్తకాలకు వినియోగించే పేపరుతో పాటు ముద్రణ విషయంలో దృష్టిపెట్టి వ్యవహరించాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు. పేపరులోను, ముద్రణలో నాణ్యతాలోపం ≫2

## 3 రోజులు వర్షసూచన

**అమరావతి, మే 6, ప్రభాతవార్త :** దక్షిణ అంతర్గత కర్ణాటక, అనుకుని ఉన్న తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. దీని ప్రభావం వల్ల రాష్ట్రంలో మూడు రోజుల పాటు పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆయన పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పల్నాడు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని, చిత్తూరు. అన్నమయ్య, వైఎస్ఆర్, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కూడా వర్షాలు కురుస్తాయని ఆయన వివరించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురుస్తాయని ఆయన చెప్పారు.



## తడిసిన ధాన్యం తక్షణమే కొనండి

### 72 గంటల డెడ్‌లైన్

### ప్రభుత్వాన్ని హెచ్చరించిన చంద్రబాబు

**నిడదవోలు (తూర్పుగోదావరి జిల్లా ) మే 6, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వలన తీవ్ర స్థాయిలో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఏవిధమైన షరతులు లేకుండా తడిసి,మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకు పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని 72 గంటలలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టకపోతే భాదిత రైతాంగానికి న్యాయం జరగకపోతే పోరుబాట తప్పదని మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో నిడదవోలు మండలంలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించి తడిసి,మొలకెత్తిన ధాన్యాన్ని,కల్లాలో నేలవారిన ధాన్యాన్ని,తడిసి ధాన్యం రాశులను పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా నిడదవోలు మండలం కాటకోటేశ్వరంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన భాదిత రైతాంగంతో ముఖా ముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు పి.నాగేశ్వరావు, పుల్లూరి నాగమణి,పి.శ్రీనివాస్,వేలివెన్నుకు చెందిన రైతు రాంబాబు,బుల్లి కృష్ణమూర్తి బొట్టా సుబ్బారావు తదితర రైతులు మాట్లాడుతూ తాము పండించిన పంటను తమకు అమ్ముకునే హక్కు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుందని ఆరో ≫13

## బాలినేని చుట్టూ

# కారుమబ్బులు

### అధిష్టానంతో చర్చించినా లభించని మద్దతు

### కోరుకున్న డిఎస్‌పికి ఏకంగా అనంతలో పోస్టింగ్

### జిల్లాల్లోనూ పెరుగుతున్న సమస్యలు

### అంతర్మథనంలో బాలినేని అనుయాయులు



**న్యూస్‌నెట్‌వర్క్ / ప్రభాతవార్త**
పార్టీలో బలం తగ్గుతోందని ఒక వర్గం ప్రచారం చేయడం ప్రారంభించడంతో ప్రకాశం జిల్లా నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి క్రమంగా సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఒకప్పుడు పార్టీకి జిల్లాలో పెద్దదిక్కుగా ఉండి దిశానిర్ధేశం చేసిన బాలినేనికి ప్రస్తుతం పార్టీలో తన భవిష్యత్తు ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మంత్రి పదవి నుంచి తొలగించినప్పటి నుంచి అసమ్మతితో ఉన్న బాలినేని తీసుకుంటున్న నిర్ణయాలతో క్రమంగా పార్టీకి దూరం అవుతున్నట్లు ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి, చివరకు తాను కోరుకున్న డిఎస్‌పిని ఒంగోలు వేయించుకోలేకపోగా ఏకంగా దూరప్రాంతంలో ఉన్న అనంతపురానికి బదిలీ చేయడం ఆయనకు అధిష్టానం వద్ద ఏమేరకు పట్టు కోల్పోయాన్నఅంశం చర్చనీయంగా మారింది. తనను కొందరు నేతలు తనపై కుట్రలు పన్నుతున్నారని బాలినేని మథన పడుతున్నారు. అయితే ఇలాంటి పరిస్థితులు ఆయన చేజేతులా తెచ్చుకున్నారని ఆయనను వెన్నంటి ఉన్న కేడర్‌లో కొందరు నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సిఎం జగన్ జిల్లాపర్యటన సంద ≫2

## రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ దుర్మరణం

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన ఓ ఆర్మీ జవాన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే జిల్లాలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన మధుమంతి మహేశ్ అనే వ్యక్తి ఆర్మీ జవాన్‌గా పంజాబ్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన డ్యూటీలో భాగంగా తోటి ఆర్మీ ఉద్యోగులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలో ప్రత్యేక వాహనంలో తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ట్రాఫిక్ అధికంగా ఉంది. దీంతో ఆయన వాహనం దిగి ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా అధిక వేగంతో ప్రయాణిస్తున్న ఓ బైక్ మహేశ్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన మహేశ్‌ను తోటి ఆర్మీ ఉద్యోగులు సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మహేష్ మృతి చెందిన సమాచారాన్ని ఆర్మీ ఉన్నత అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. మహేష్‌కు ఇటీవలే వివాహమైంది మాకవరపాలెం మండలానికి చెందిన యువతితో ఈ ఏడాది ఫిబ్రవరి 22వ తేదీన వివాహం జరిగింది. సెలవుల అనంతరం ఇటీవలే మహేశ్ రక్షణ రంగంలో విధి నిర్వహణకు వెళ్లారు. వివాహమై రెండు నెలలు కాకుండానే మహేశ్‌ను బైక్‌రూపంలో మృత్యువుకబళించింది. మహేష్ మృతితో ఆయన భార్య తల్లి కన్నీటిపర్యంతమయ్యారు.



7-5Pg4 :Layout 1 5/7/23 12:41 AM Page 1



వాస్తవంగా ఎక్కువైనా ప్రభుత్వాలు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటాయి. పోటీ పరీక్షల ద్వారా నిరుద్యోగుల్లో అత్యంత ప్రతిభ ఉన్నవారిని ఎంపిక చేసుకుంటారు. అందులో భాగంగా ఒక పోటీ పరీక్ష ముగిసిన తరువాత కొన్ని నెలల సమయం ఇచ్చి మరో పోటీ పరీక్షను నిర్వహిస్తారు. ఆటువంటి గత ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా టీఎస్‌పీఎస్‌సీ ద్వారానే కాకుండా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిక్రూట్‌మెంట్‌బోర్డుల ద్వారా కూడా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేయించింది. వాటి ద్వారా వెలువడిన నోటిఫికేషన్లలో పోలీస్ శాఖలో సుమారు 16వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులున్నాయి. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సుమారు 8వేల వరకు స్టాఫ్‌నర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్స్ తదితర పోస్టులకు నోటిఫికేషన్లను జారీ చేసి పరీక్షలను నిర్వహించారు. 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు ఉన్న నేపథ్యంలోనే రాష్ట్ర సర్కార్ రాజకీయ లబ్ధి పొందడం కోసమే ఇంత హడావుడిగా ఒకే ఏడాది వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేసిందని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ఒకేసారి ఎక్కువ నోటిఫికేషన్ల జారీ చేయడం వల్లనే ప్రశ్నపత్రాల లీకేజీకి ఆస్కారం ఏర్పడిందని రాజకీయ పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. ఒక నోటిఫికేషన్‌కు మరొక నోటిఫికేషన్‌కు కనీసం 45 రోజుల సమయం ఇవ్వాల్సి ఉంటుందని నిరుద్యోగులు సైతం చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ ఇచ్చే నోటిఫికేషన్లు కాకుండా ఇతర రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా ఇచ్చిన నోటిఫికేషన్ల మూలంగా కొందరు నిరుద్యోగులు అర్హత ఉన్నప్పటికీ అన్ని పోటీ పరీక్షలకు హాజరయ్యే పరిస్థితి లేకుండా పోయిందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పరీక్ష పేపర్ల లీకేజితో నిరుద్యోగుల్లో నిరాసక్తత

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఏడున్నర సంవత్సరాల తరువాత ఒకేసారి వేల సంఖ్యలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడటంతో గత ఏడాది డిసెంబర్ నెలలో రాష్ట్రంలోని నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం కనిపించింది. అయితే ఆ ఆనందం ఎంతో కాలం నిరుద్యోగుల కళ్లల్లో నిలబడలేదు. టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకైనట్లు ఫిబ్రవరి నెలాఖరులో బయటపడింది. దీంతో అప్పటికే వివిధ పోటీ పరీక్షలను రాసిన నిరుద్యోగులు వ్యాకులయ్యారు. ప్రస్తుత తరుణంలో ఏమి చేయాలో పాలుపోక నిరుద్యోగులు నిరాశలో ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారు. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌తోపాటు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జరిగిన పరీక్షల ప్రశ్నపత్రాలు కూడా ముందే లీకయ్యాయి. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల కోసం పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని వివిధ ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్న వారు.. అలాగే చిన్న చిన్న స్థాయిల్లోని ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సైతం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) జారీ చేసిన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడమే కాదు.. కొందరైతే ఏకంగా సెలవు తీసుకొని గ్రూప్-1 కోచింగ్‌కు సైతం వెళ్లారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను బాగా రాశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారు వేరే ఎటువంటి వ్యాపకాలు పెట్టుకోకుండా.. సమయం వృథా చేయకుండా జూన్‌లో నిర్వహించబోయే మెయిన్స్ పరీక్షకు ఎంతో కష్టపడి సిద్ధం అవుతున్న తరుణంలో పిడుగులాంటి వార్త నిరుద్యోగులను కలచి వేసింది. ముఖ్యంగా గ్రూప్-1 నిర్వహించిన అన్ని పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకయ్యాయి. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు కూడా తీవ్ర ఆందోళన చెందారు. పేపర్ లీకేజీలో కేవలం గ్రూప్-1 ప్రశ్నపత్రం ఒక్కటే కాదు.. ఇంకా మరికొన్ని ప్రశ్నపత్రాలు కూడా లీకైనట్లు విచారణలో తేలింది. దీంతో ఇప్పటి వరకు గ్రూప్-1 తరువాత జారీ చేసి.. ఫిబ్రవరి 26న నిర్వహించిన డీఏవో పరీక్షతో సహా అన్ని ప్రశ్నపత్రాలు లీకైనట్టు ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) విచారణలో తేలింది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో హైకోర్టు జడ్జితో సమానమైన హోదా కలిగిన టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌ను.. కమిషన్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారిని సైతం సిట్ అధికారులు విచారణ పేరుతో గంటల కొద్దీ ప్రశ్నించిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని పబ్లిక్ సర్వీస్



కమిషన్లలో టీఎస్‌పీఎస్‌సీ నంబర్1 స్థానంలో ఉందని అవార్డులను తెచ్చుకున్న కమిషన్ ఇప్పుడు పరీక్షల నిర్వహణలో ప్రశ్నపత్రాలను కూడా జాగ్రత్తగా భద్రపరచలేని స్థితిలో ఉండి ప్రశ్నపత్రాల లీకేజీలో బదనామై విమర్శల పాలయింది. బదనాం కావడమే కాదు.. పోటీ పరీక్షలను టీఎస్‌పీఎస్‌సీ పకడ్బందీగా నిర్వహించలేదు అనే పరిస్థితిని తెచ్చుకుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్‌సీని.. విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు.. ఇక రాజకీయ పార్టీలు విమర్శించడమే కాకుండా మొత్తం కమిషన్‌నే రద్దు చేసి.. కొత్తగా ఛైర్మన్‌ను, సభ్యులను నియమించాలని డిమాండ్ చేశాయి. డిమాండ్ చేయడమే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. వీరికి నిరుద్యోగులు కూడా మద్దతు పలుకుతున్నారు. తాము ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధం అవుతూ..పోటీ పరీక్షలను రాస్తుంటే కొందరు స్వార్థ పూరితంగా వ్యవహరించి ప్రశ్నాపత్రాలను దొంగిలించి లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమంటున్నారు. తాము ఇంత కష్టపడి చదివిన ఫలితం ఏముంటుందని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోనే నంబర్ 1 పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా చెప్పుకునే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇంటి దొంగలే పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్లను కాజేసి వాటి ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం చరిత్రలో మాయని మచ్చగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇలా కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల మూలంగా పేపర్ లీకేజీలు జరిగిన సంఘటనలు లేవని గతంలో పోటీ పరీక్షలకు హాజరైన వారు చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రానికి అత్యున్నతమైన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన దాదాపు అన్ని పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలను దొంగిలించి ఆర్థిక లబ్ధి పొందడమే కాకుండా.. స్వామి కార్యం.. స్వకార్యం అన్నట్టు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్ తవ్వుతున్న కొద్దీ కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్‌లో 17 మందిని అరెస్టు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కమిషన్ కార్యదర్శి అయిన ఐఏఎస్ అధికారిని సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు చెందిన అధికారులు ప్రశ్నించారు. చివరాఖరుకు రాష్ట్ర హైకోర్టు జడ్జితో సమానమైన హోదాలో ఉన్న కమిషన్ ఛైర్మన్ వాంగ్మూలం సైతం సిట్ అధికారులు విచారణలో భాగంగా తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే లీకేజీ వ్యవహారం ఎంత వరకు దారితీసిందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది 2022లో పదుల సంఖ్యలో ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడగా.. వేలాది పోస్టుల భర్తీకి ప్రక్రియ ప్రారంభమైంది. ఉద్యోగాల భర్తీనోటిఫికేషన్లలో భాగంగా గ్రూప్- 1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థిక శాఖ సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. టీఎస్‌పీఎస్‌సీ గత ఏడాది ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 4ను జారీ చేసింది.అప్పటి నుంచి వరుసగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ కోసం ఉద్యోగాల నోటిఫికేషన్‌ను జారీ చేస్తూనే ఉన్నారు.చివరిగా డిసెంబర్ 28న 1365గ్రూప్-3 పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 29 వరకు చూసుకుంటే.. ఒకే ఏడాదిగ్రూప్-1, 2,3,4 తోపాటు వివిధప్రభుత్వశాఖల్లోని పోస్టుల భర్తీ కోసం 26 నోటిఫికేషన్లను 17,457 పోస్టుల కోసం జారీచేసింది.ఇందులోగ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షతోపాటు మరో 7పరీక్షలను పూర్తిచేసింది.గతఏడాదిలో టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసి ఇప్పటివరకు నిర్వహించిన దాదాపు అన్ని పోటీపరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కమిషన్ కార్యదర్శి పీఏగా వ్యవహరించిన ప్రవీణ్ దొంగిలించినట్టు సిట్ విచారణలో వెల్లడైంది.అప్పటినుంచి రాష్ట్రంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు తీవ్రఆందోళనలో ఉన్నారు. తాము తిరిగిపోటీపరీక్షలకు సిద్ధంకావాలా?వద్దా? అనే సందిగ్ధంలో కొందరునిరుద్యోగులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు.●

మహారాష్ట్ర

# కొత్త ఎత్తుగడ!

ఎ.వి.వి ప్రసాద్

శరద్‌పవార్ హఠాత్తుగా చేసినరాజీనామా ప్రకటన, అంతోనే ఉపసంహారణ వారం రోజులుగా ఎన్సీపి లోనేగాక దేశ రాజకీయవర్గాలలో సైతం సంచలనం సృష్టిస్తూనే ఉంది. 'మరాఠా బెబ్బులి'గా పేరుపొందిన పవార్ దాదాపు ఆరు దశాబ్దాలుగా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తూనే ఉన్నారు. పాతికేళ్ల క్రితం వరకు కాంగ్రెస్‌లో తిరుగులేని నేతగా చలామణి అయిన పవార్ కొన్ని విచిత్రమైన పరిస్థితుల్లో పార్టీ నుండి సస్పెండ వడం,తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) పేరిట సొంత పార్టీ పెట్టుకుని తిరిగి అదే ప్రభావాన్ని దేశ రాజకీయ యవనికపై చూపడం ఆయన ప్రత్యే కత. అయితే తరాలు మారుతున్నాయి. తన పార్టీలోనే కుమార్తె సుప్రియా సూలె, అన్న కుమా రుడు అజిత్‌పవార్ ప్రధానంగా ఎదిగారు. జయంత్ పాటిల్ వంటి నేతలు, పవార్‌కు దగ్గరివారు మరి కొందరు ఉన్నా సుప్రియ, అజిత్‌పవార్ మధ్యనే 'కొత్త నాయకత్వ' పోటీ ప్రధానంగా కనిపిస్తోంది. పవార్ ప్రకటన వెంటనే పార్టీలో తీవ్ర నిరసన వ్యక్త మైంది. పార్టీ అధ్యక్షుడిగా పవారే కొనసాగాలనీ, లేకుంటే ఆత్మహత్యలకు పాల్పడతామనీ పార్టీలోని వీరవిధేయుల నుంచి అభిప్రాయాలు వినిపించాయి. ఆ పరిస్థితిని కొంత అదుపుచేయడం కోసం రెండు, మూడు రోజుల్లో తన తుది నిర్ణయం ప్రకటిస్తా నంటూ పవార్ ఓదార్పు మాటలు పలికినా, నాయ కత్వ మార్పునకే పవార్ ఈ నిర్ణయం తీసుకున్నారని అప్పుడే స్పష్టంగా అర్థమైంది. ఈ నేపథ్యంలో గమనించవలసిన అంశాలు కొన్ని ఉన్నాయి. పవార్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టుకున్నా, కాంగ్రెస్ సీనియర్ నేతలందరు పవార్‌ను తమ వర్గీయుడుగానే భావిస్తూంటారు. అలాగే పవార్ కూడా కాంగ్రెస్ మీద ఈగవాలకుండా తన మాతృ సంస్థపై అభిమానం ప్రకటిస్తూంటారు. అయితే తరువాత పరిణామాలనుకోవచ్చు, లేదా రాజకీయ అవసరాలనుకోవచ్చు. బిజెపితో కూడా ఆయన సఖ్యతగానే ఉంటున్నారు. మిగిలిన ప్రతిపక్ష నేతలు బిజెపిని దుమ్మెత్తిపోస్తున్నపుడు కూడా ఆయన కిమ్మనరు. ముఖ్యంగా ప్రధాని మోడీని విమర్శించే సాహసం చేయరు. మోడీని ఎవరైనా విమర్శిస్తూంటే పవార్ వారికి దూరంగా ఉంటారు. బిజెపిని ఆయన పొగడక పోవచ్చు. కానీ దూషించరు. అది చాలు. ఆ పార్టీతో ఆయన ఎటువంటి సంబంధాలు కొనసాగిస్తున్నారో చెప్పడానికి. అజిత్ పవార్ ఇటీవల బిజెపితో చేతులు కలపడానికి ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. దాని వెనుక పవార్ ఆశీస్సులు లేవని కూడా చెప్పలేం. మహారాష్ట్రలోని శివసేన,బిజెపి ప్రభుత్వం పడి పోతే, ప్రభుత్వాన్ని 'ఆదుకొనడానికి' ఎన్సీపి మద్దతిచ్చే ఆలోచనలున్నాయి. షిండే పదవిలో కొనసాగే సూచనలు ఎంతమాత్రం కనిపించడం లేదు గనుక, మహారాష్ట్రలో కొత్తసంకీర్ణం



శరద్‌పవార్

అని వార్యమనే అనిపిస్తుంది. ఈ కొత్త సంకీర్ణంలో అజిత్ కీలక పాత్ర పోషించవచ్చు. సిఎం కావాలనే కోరిక ఆయనలో ఇప్పటికే బలంగా ఉంది. ఒకవేళ కాలేకపోతే, డిప్యూటీ సిఎం పదవి ఆయననే వరిస్తుంది. ఏదిఏమైనా అధికారం జేబులోకి వస్తుంది. ఆయనకు అదిచాలు. పవార్‌కు కొత్తగా అధికార కాంక్ష ఏదీ లేకపోయినా, సుప్రియ, అజిత్‌లకు 'బంగారు భవిష్యత్తు' అందించాలనే కాంక్ష మాత్రం బలంగానే ఉంది. ఒకప్పుడు కాంగ్రెస్‌లో ప్రధాని పదవికి చాలా సార్లు పోటీపడిన పవార్, తర్వాత సొంత పార్టీతో కూడా ఆ కోరిక తీర్చుకోలేకపోయారు. ఇప్పుడాయనకు 82 యేళ్లు. వార్ధక్య ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది కూడా.ఈ పరిస్థితిలో ఇంకా తాను పదవులకోసం పోటీపడడం కంటె తన కుమార్తెనో, అన్న కుమారుడినో ముందుకు తీసుకు వెళ్లడం అవసరం గనుక ఆయన ఆదారిలో కదులుతున్నట్లుగానే, అందుకు అవసరమైన పావులు కదుపుతున్నట్లుగానే అనిపిస్తుంది. ముఖ్యంగా సుప్రియకు పార్టీ అధ్యక్ష బాధ్యతలప్పగించి అజిత్‌ను తొలుత రాష్ట్ర అధికారంలోకి ప్రవేశపెడితే తరువాత నిచ్చెనమెట్లు వారు తేలికగా ఎక్కవచ్చనే అభిప్రాయం ఆయనలో కనిపిస్తోంది. పార్టీలో తన పట్టును సుస్థిరం చేసుకొనడానికి ఆయన ఈ రాజీనామా డ్రామా ఆడుతున్నారనే అభిప్రాయం వాస్తవం కాదనేచెప్పాలి. ఎందుకంటే పార్టీలో ఆయన స్థానం ఎప్పటికి సుస్థిరమే. పవార్ మాట జవదాటని వారు ఇతర పార్టీలలోనే ఉన్నప్పుడు, సొంత పార్టీలో ఉండరని చెప్పలేం కదా! అజిత్ విధానాలు పవార్‌కు వ్యతిరేకంగా పైకి కనిపించినా, వారిద్దరిదీ ఒకే బాట అని పలు సందర్భాలలో స్పష్టమైంది. పార్టీ పటిష్టంగా ఉంటేనే కదా! ఎవరైనా ఎన్ని ఆటలైనా ఆడేది. బారామతి ఎంపిగా ఉన్న సుప్రియకు పగ్గాలు అప్పగిస్తే పార్టీకి కొత్త జవసత్వాలు లభించగలవనే అభిప్రాయం చాలా మంది నాయకుల నుండి ఇప్పటికే వ్యక్తమైంది గనుక అందుకు అజిత్ కూడా వ్యతిరేకత ఏదీ చెప్పలేదు గనుక దానికే మార్గం సుగమం కావచ్చు. అజిత్ లక్ష్యం పాలనాధికారం గనుక అవసరమైతే అందుకు బిజెపితో చేయి కలపడానికి సిద్ధంగా ఉన్నారు గనుక కర్ణాటక ఎన్నికల తర్వాత ఆయన ఆశ కూడా నెరవేర వచ్చు. ఒకవేళ పార్టీ అధ్యక్షుడిగా పవార్ కొనసాగినా,అజిత్ భవిష్యత్ప్రణాళికలో మార్పు రాకపోవచ్చు. ఎన్సీపి-బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఆయన పాత్ర కీలకం అవుతుంది. 2024 అక్టోబర్‌లో జరిగే మహా రాష్ట్ర ఎన్నికలు, దానికి ముందే జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యం దిశగా కదలడానికి పవార్ కదుపుతున్న పావులుగా ఈ మొత్తం ఉదంతాన్ని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఎన్సిపికి ఇదొక టర్నింగ్ పాయింట్.పావులు జాగ్రత్తగా కదిపితే అధికారం అందుబాటులోకి వస్తుంది. పావులు కదపడంలో పవార్‌ను మించిన దిట్ట దేశ రాజకీయాలలో మరొకరు ఎవరున్నారు? ●

రష్యా

# బంకర్లనుంచే అధ్యక్షుడు పుతిన్ పాలన!

గన్ని మోహన్

రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడి అన్న అంశం ఇపుడు ప్రపంచదేశాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. పైగా ఆదేశ భద్రతా మండలి డిప్యూటీ ఛైర్మన్ స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్య చేసేందుకు ఉక్రెయిన్ అమెరికా శక్తుల సాయంతో కుట్రలుచేస్తోందని, ఇది ఖచ్చితంగా ఉక్రెయిన్‌దాడి అనే భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనల యుద్ధం అటుంచితే క్రెమ్లిన్‌పైకి అర్థరాత్రి దాటిన తర్వాత మానవరహిత డ్రోన్లు రెండు తిరుగాడిన మాట నిజమే. అయితే వీటిని రష్యా సైనిక దళాలు కూల్చివేసాయి. అంతటితో ఆగకుండా రష్యా అధ్యక్ష భవనం కావడంతోనే ఇపుడు ఈదాడులు అంతర్జాతీయంగా చర్చకుతెరలేపాయి.డ్రోన్లు తిరిగిన సమయంలో అధ్యక్షుడు పుతిన్ తన అధికారిక నివాసంలో లేరని కూడా దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. భవనానికి ఎలాంటినష్టం జరగలేదని, వెల్లడించిన మంత్రి రెండోప్రపంచ యుద్ధం విజయోత్సవ వేడుకలు జరిగిన కాసేపటికి ముందు ఈనెల 9వ తేదీ జరిగాయని ఆయన ప్రకటించేంతవరకూ ఈ డ్రోన్ల కదలికలు బాహ్యప్రపంచానికి తెలియలేదు. మే తొమ్మిదవ తేదీని రష్యా విక్టరీపెరేడ్‌గా నిర్వహిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ దాడుల అనంతరం అధ్యక్షుడు పుతిన్‌ను బంకర్‌లోకి తరలించారు. రక్షణాత్మకచర్యలు కట్టుదిట్టంగాచేపట్టారు. ఇప్పటికీ పుతిన్ బంకర్‌నుంచే కార్యకలాపాలను సాగిస్తున్నారు. రష్యా రక్షణరంగ స్థావరాల్లో అత్యంత రహస్యంగా ఈస్థావరం ఉంటుంది.అలాంటి బంకర్‌కు పుతిన్‌ను తరలించారంటే ఇపుడు రష్యా ఇంటెలిజెన్స్ హెచ్చరికలతోనే ఈ చర్యలుచేపట్టారని తెలుస్తోంది. ఇపుడు అధ్యక్షుడు పుతిన్ తన అధ్యక్ష నివాసం వదిలి ఇక బంకర్లనుంచే పాలన సాగించేపరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దాడుల సంగతి అటుంచితే ఇపుడు రష్యా ఏకంగా ఉక్రెయిన్ అధ్యక్షుడినే టార్గెట్‌చేసింది. ఉక్రెయిన్‌అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీనిఅంతం చేయడం, ఆదేశంలో ఉక్రెయిన్ అనుకూల బలగాలను మొత్తం నాశనం చేయడం ఒక్కటే తమకు ఏకైక లక్ష్యం అని ప్రకటించారు. అంతటితో ఆగకుండా జెలెన్‌స్కీ లొంగిపోతామన్నా అంగీకరించే ప్రసక్తేలేదని, బేషరతుగా లొంగిపోయేందుకు ఒప్పందాలపై సంతకాలు చేసినా రష్యా ఎంతమాత్రం అంగీకరించదని, ఈ దాడులకు కుట్ర అమెరికా చేస్తుంటే ఉక్రెయిన్ అమలుచేస్తోందని రష్యా డిప్యూటీ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇవన్నీ అమెరికా పథకాలేనని రష్యాకు ముందునుంచే తెలుసన్నది అమెరికా కూడా గుర్తిస్తే మంచిదని లేదంటే భవిష్యత్తులో బాధిత దేశంగా ఉక్రెయిన్ మిగిలిపోతుందని అన్నారు.అంతటితో ఆగలేదు ఉక్రెయిన్‌ను ఉగ్రవాద ఇస్లామిక్ రాజ్యంతోపోల్చారు. రష్యా మౌలికవనరుల విధ్వంసం, క్రెమ్లిన్‌పై దాడి, రాజకీయ నేతలపై హత్యాయత్నాలు,రైళ్లలోవిధ్వంసం, క్రిమియా వంతెన పేల్చివేత, గ్యాస్‌పైపులైన్లపై క్షిపణి



డ్రోన్ల దాడి

దాడులు వంటివి ఉక్రెయిన్ ఉగ్రవాద చర్యలకు అద్దం పడుతున్నాయని ప్రకటించారు.అయితేరష్యా ఉక్రెయిన పౌరులపైనే దాడులకు తెగబడుతున్నదన్న అంశాన్ని ఆయన విస్మరించారు. అంతర్జాతీయ న్యాయస్థానం జారీచేసిన సమన్లకు సంజాయిషీ ఇచ్చుకునే స్థితిలో ఉన్న పుతిన్‌పై ఉక్రెయిన్ నిజంగానే హత్యకు కుట్రలు చేసిందా? వచ్చిన డ్రోన్లు ఉక్రెయిన్‌కు చెందినవేనా? అన్న ప్రశ్నలు ఇపుడు ఉదయిస్తున్నాయి. క్రెమ్లిన్‌పై డ్రోన్ల సంచారానికి తమకు ఎలాంటి సంబంధం లేదని ఉక్రెయిన్‌ప్రకటించినా రష్యాఎంతమాత్రంవిశ్వసించడం లేదు. ఈదాడి ఖచ్చితంగా ఉక్రెయిన్‌పనేనని అందుకు ఆదేశ అధ్యక్షుడు మూల్యం చెల్లించుకోవాల్సిందేనని రష్యా చెపుతోంది. రష్యాపదేపదే చేస్తున్న వ్యాఖ్యలు, ఆదేశ సైనిక బలగాల్లో స్థైర్యం దెబ్బతిన్నదా అన్న సందేహాలు కూడా వెల్లువెత్తుతున్నాయి.ఓపక్క పుతిన్ ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నదన్న వార్తలు మరోపక్క ఆదేశానికి చెందిన వాగ్నార్‌సైన్యంచీఫ్ బలగాలను వెనక్కి పంపించేస్తామన్న హెచ్చరికలు వంటివన్నింటినీ పక్కదారి పట్టించేందుకే రష్యా ఈకొత్త వ్యూహం అనుసరించిందా అన్నసందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నాటోదేశాలు ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సాయం అందిస్తున్న వైనం రష్యాకు సుతరాము ఇష్టం లేదు. పైగా ఉక్రెయిన్‌ను ఎప్పటికైనా స్వాధీనంచేసుకోక తప్పదన్న భావననే వ్యక్తంచేస్తోంది. ఇప్పటికీ యుద్ధం అన్న పదాన్ని వినియోగించకుండా సైనిక చర్య అని చెపుతూ ఉక్రెయిన్‌లో సగభాగాన్ని స్వాధీనంచేసుకున్న రష్యా ఉక్రెయిన్‌ను తనదారికి తెచ్చుకునేందుకే మొగ్గ చూపిస్తోంది. చర్చలప్రస్తావన అనేది ఎక్కడా లేదన్నది తెలిసిందే.ఈ తరుణంలో ఇపుడు పుతిన్‌హత్యకు కుట్ర అన్న రష్యా అంతర్జాతీయంగా తన ఉనికిని కాపాడుకుంటుందా అన్నసందేహాలను రేకెత్తిస్తోంది. 14నెలలుగా రష్యా కొనసాగిస్తున్న దండయాత్ర ఇప్పటికీ ఓ కొలిక్కిరాలేదు.సరికదా ఉక్రెయిన్‌లోని కీలకప్రాంతాలను స్వాధీనంచేసకుని రష్యాప్రాదేశిక ప్రాంతాలుగా ప్రకటించుకుంటూనే ఉంది. ఈదశలో ఉక్రెయిన్ నేరుగా రష్యా అధ్యక్షుడిని హతమార్చే శక్తియుక్తులు కలిగి ఉందాఅన్నది తీవ్రంగా పరిశీలించాల్సినఅంశం. రష్యా తన యుద్ధతంత్రంలో భాగంగానే ఇలా ఆరోపణలు చేస్తున్నదా అన్న ప్రశ్నలకు ఇపుడు రష్యాజవాబుదారి కావాల్సి ఉంది. లేనిపక్షంలో ప్రపంచ సమాజంముందు దోషిగా నిలబడే పరిస్థితులను ఎదుర్కొనక తప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రపంచదేశాలన్నీ ఉక్రెయిన్‌పై దండయాత్రనుముక్త కంఠంతో ఖండిస్తున్నా, అమెరికా, బ్రిటన్, ఇతర యూరోపియన్ దేశాలు వెల్లువలా ఆంక్షలు ప్రకటించినా పుతిన్ తన ధృఢ వైఖరిని మాత్రమే మార్చుకోలేదు. ఆధునిక నియంత అని ప్రపంచదేశాలుఅభివర్ణించినా వెనక్కుతగ్గని పుతిన్‌కు ఇపుడు ప్రాణహాని ఉన్నదా అన్న ఆరోపణలకు పుతిన్ అధికారిక ప్రకటన ఒక్కటే ఇపుడు జవాబు దారి అవుతుందనడంలో సందేహంలేదు. ●

# మన్యం విప్లవ మహావీరుడు అల్లూరి

ఎన్.సీతారామయ్య

భారత స్వాతంత్ర్య పోరాటంలో చిరస్మరణీయుడు అల్లూరి సీతారామరాజు. ఆయన అసలు పేరు శ్రీరామరాజు. వారి తండ్రి వెంకటపతి రాజు, తల్లి సూర్యనారాయణమ్మ.వారి స్వస్థలం పశ్చిగోదావరి జిల్లా మోగల్లు. 4.7.1897వ తేదీన విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పాండ్రంగిలో జన్మించారు. బ్రిటిష్ నిరంకుశ పాలనలో గిరిజనులు అనుభవిస్తున్న దయనీయ పరిస్థితిని తొలగించి, గిరిజనుల జీవితాలలో వికాస అభ్యుదయాలు కలిగించడానికి రామరాజు మన్యం విప్లవం సాగించారు. సీతారామరాజుకు మొదట ఆశ్రయం కల్పించింది కృష్ణదేవపేటలోని చిటికెల భాస్కరుడు. అక్కడే ఆయన శ్రీరామ విజయనగరం అనే తనతొలి స్థావరాన్ని ఏర్పరుచుకొన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును అక్కడి నుండి తరలించి పైడిపుట్టలో యాభై ఎకరాల భూమిని ఎడ్లను ఇచ్చింది. అక్కడ వ్యవసాయం చేస్తూనే తిరుగుబాటు చేయడానికి సరైన సమయం కోసం, బలమైన సందర్భం కోసం రామరాజు ఎదరుచూశాడు.ఆయన హృదయంలో అగ్నిజ్వాలలు, ఆయన మనస్సులో బడగాగ్నులు, రగులుతోన్న మన్యం విప్లవానికి ఎదురుచూసింది. చివరికి 20.08.1922న పైడిపుట్టలోని భూమిని, ఎడ్లను వదిలిపెట్టి రామరాజు విప్లవం వైపు సాగిపోయాడు. మే నెల 7వ తేదీ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్మరణీయమైన రోజు. ఒక గొప్ప దేశభక్తుడు దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని ధారపోసిన రోజు. దుర్మార్గ బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఒక వీరయువకుడ్ని బ్రిటిష్ పాశవిక శక్తిపొట్టన పెట్టుకున్న రోజు. అమాయకులైన గిరిజనుల కోసం, వారి కనీస హక్కుల కోసం, వారు స్వేచ్ఛ కోసం పోరాడి, బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి నిలచిన అల్లూరి సీతారామరాజును కాల్చి చంపిన రోజుది. సరిగ్గా 99 ఏళ్ల కిందట రాజేంద్రపాలెం (కొయ్యూరు) వద్ద చింతచెట్టుకు కట్టివేసి ఆ వీర యువకుడ్ని కాల్చివేశాడు మేజర్ గుడాల్. కేవలం 27ఏళ్ల వయసులోనే దేశం కోసం దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం జీవితాన్ని గర్వంగా అర్పించిన మహావీరుడే అల్లూరి సీతారామరాజు. ఆ వీరుడ్ని మహోత్యాగాన్ని బలిదానాన్ని స్మరించడం మనందరి కర్తవ్యం మనందరి బాధ్యత. అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యంవిప్లవం చాలా గొప్పది. ఈ విప్లవం భారత స్వాతంత్ర్యపోరాటంలో మన్యం విప్లవ పాత్ర చాలా ప్రత్యేకమైనది. ఇది సాయుధ పోరాటమే అయినా గిరిజన వీరుల సౌజన్యం ఈ పోరాటంలో అడుగడుగునా కనిపించింది. ఈ పోరాటం కేవలం దుర్మార్గ విదేశ శక్తుల పైనే సాగింది. ఏ పరిస్థితిలో కూడా సోదర భారతీయులపైన తుపాకీ ఎక్కుపెట్టని పోరాటం మన్యం పోరాటం. శ్రీఅల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యం విప్లవం దాదాపుగా రెండున్న సంవత్సరాల పాటు సాగిన పోరాటం ఇది. భారత స్వాతంత్ర్యపోరాటంలో సుదీర్ఘకాలం సాగిన సాయుధ పోరాటం మన్యంవిప్లవం అనడంలో ఎటువంటి సందేహం లేదు. 1922 జనవరి నుండి 1924 ఆగస్టు దాకా సాగిన పోరాటం ఇది. దీనికే మరొక పేరు మంప పితూరీ. ఈ పోరాటం లండన్‌లోని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూడా గజగజలాడించింది. దాదాపుగా ఐదు వందలమంది గిరిజనవీరులు ఈ మన్యంపోరాటంలో పాల్గొన్నారు. వీరందరిని గొప్ప యోధులుగా తీర్చిదిద్దడంలో సీతారామరాజు చూపిన శ్రద్ధ చాలాగొప్పది. మన్యం విప్లవం 22.8.1922 చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడంతో ఆరంభమైంది. పోలీస్ స్టేషన్ ఆక్రమించి తుపాకులు, తూటాలు తీసుకున్నాడు రామరాజు. 23.8.1922న కృష్ణదేవపేట పోలీస్ స్టేషన్, ఆ మరుసటి రోజు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లను ఆక్రమించి, తుపాకులు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నాడు రామరాజు. మన్యంపోరాటంలో మరొక గొప్ప సంఘటన. కర్కశులైన బ్రిటిష్ మిలటరీ అధికారులు స్కాట్ కవర్డ్, హైటర్‌లను అంతం చేయడం బ్రిటిష్ సామ్రాజ్యంలోని అనేక దేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలను అణచివేయడంలో పేరొందిన స్కాట్ వర్డ్ హైటర్‌లు మన్యంవిప్లవం అణచడానికి విశాఖజిల్లా వచ్చినప్పుడు 24.9.1922న రామరాజు నాయకత్వంలో మన్యంవీరులు వారిని అంతంచేశారు.ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి పెద్దదెబ్బ. 15.10.1922న అడ్డతీగల పోలీస్ స్టేషన్ 19.10.1922న చోడవరం పోలీస్ స్టేషన్లను ముందుగానే ముట్టడిస్తానని మిరపకాయ టపా పంపి వశపరుచుకున్నాడు రామరాజు. అయినా బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును ఏమీ చేయలేకపోయింది. 6.11.1922న పెద్దగడ్డపాలెంలో బ్రిటిష్ అధికారి జాన్‌తో జరిగిన పోరాటంలో నలుగురు విప్లవ వీరులు మరణించారు. 7.11.1922న స్వీనీ, కీనీ అనే బ్రిటిష్ మిలటరీ అధికారులతో విప్లవ వీరులకు సాగిన పోరాటంలో ఎనిమిది మంది విప్లవ వీరులు మరణించారు. ఈ లోగా ప్రధాన విప్లవ వీరుడైన గాం మల్లుదొర నడింపాలంలో బ్రిటిష్ అధికారులకు దొరికిపోయాడు. ఇది విప్లవానికి పెద్ద దెబ్బ. విప్లవాన్ని అణచడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో దుర్మార్గం చేసింది. గ్రామాల్ని తగలబెట్టింది. గిరిజన పురుషుల్ని, బిడ్డల్ని చిత్రహింసలకు గురిచేసింది. గిరిజన స్త్రీలనుఎన్నో రకాలుగా అవమానించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాజీవితాన్ని నరకం చేసింది.తనకోసం మన్యంప్రజలు పడుతున్న వేదన చూసిన రామరాజుఎంతో బాధపడ్డాడు. బ్రిటిష్ అధికారులు చేతుల్లో మన్యం ప్రజలు అనుభవిస్తున్న చిత్రహింసలకు రాజు హృదయం కరిగిపోయింది.చివరకు తనంతట తానుగానే బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోవాలని నిశ్చయించుకొని,మంప గ్రామంలో మహాపర్వతం మీద వేదనాభరిత హృదయంతో రాత్రి తెల్లవార్లు గడిపాడు. తెల్లవారు జామునే పర్వతాలు దిగివచ్చి మడుగులో స్నానం చేయబో తున్న రామరాజు గురించిన సమాచారాన్ని పోలీసు అధికారులకు చేరవేశాడు ఒక ద్రోహి. అంతే నిరాయుధుడైన సీతారామ రాజును పట్టి బంధించారు ఇన్‌స్పెక్టర్ ఆళ్వారు నాయుడు, జమేదార్ కుంజమేనన్. పరిస్థితి చేజారిపోయింది. నరాలు చిట్లిపోయేంత ఉత్కంఠ, గుండె బద్ధలైపోయేంత ఒత్తిడి. నిరాయుధుడైన సీతారామరాజు చేతులు విరిచి, చింతచెట్టుకు కట్టి కిరాతకంగా కాల్చివేశాడు మేజర్ గుడాల్. 1924వ సంవత్సర మే 7వ తేదీ భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు. జాతికోసం, నేల కోసం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది. రామరాజు మతృదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి, ఫొటో తీసి, పంచనామా వేసి, తెల్లవారుతుండగానే దహనం చేసింది బ్రిటిష్ ప్రభుత్వం. తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపోయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయగీతంకొండల్లో, కోనల్లో, అరణ్యాల్లో గిరిజన జీవితాల్లో జనజ్ఞాపకాలలో నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది. మన్యం విప్లవ మహావీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుతోపాటు మన్యం విప్లవంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులెందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో,వారందరి జీవిత చరిత్రలు ఎక్కడ ఎవరూ రాయలేదు సరికదా వారి వివరాలు దొరకడం కూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది. ఆ మహనీయుల్లో కొందరు పేర్లు మాత్రమే నేడు మనకు లభిస్తున్నాయి. పెదవలస గ్రామవాసి కంకిపాటి ఎండు పడాల్, లక్కవరపు కోటకు చెందిన కంకిపాటి కొత్త పడాల్, పెదవలస నివాసి కంకిపాటి శరభన్న పడాల్, పోతుని మల్లయ్య,సింగన్నపల్లి నివాసి సంకోజిముక్కడు, గనగర్ల పలెంకు చెందిన గొప్ప విల్లుకాడు గోకిరి ఎర్రేసు, చింతల పూడి వాసి బొంకుల మాదిగాడు, కొయ్యూరులో ఉన్న ముట్టాడు బుడ్డయ్యదొర, గనగర్లపలెంకు చెందిన సుంకర కొండయ్య, శరభన్నపాలెం నుండి బోనంగి పోతరాజు, గూడెం చింతపల్లిలో జన్మించిన మొట్టడం వీరయ్యదొర, గూడెం కొత్తవీధి జర్తా గంటయ్య, పూజారిపాకల నివాసి పూజారి బంగారయ్య వంటి వీరులెందరో ఈ పోరాటంలో పాల్గొని ప్రాణాలు అర్పించారు. మరికొందరు జైళ్లలో చిత్రహింసలకు గురయ్యారు. ●



**1924వ సంవత్సర మే 7వ తేదీ భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు.జాతికోసం, నేల కోసం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది. రామరాజు మతృదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి,ఫొటోతీసి,పంచనామా వేసి, తెల్లవారుతుండగానే దహనంచేసింది బ్రిటిష్ ప్రభుత్వం.తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపోయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయగీతంకొండల్లో, కోనల్లో,అరణ్యాల్లో గిరిజన జీవితాల్లో జనజ్ఞాపకాలలో నేటికీ ప్రతి ధ్వనిస్తూనే ఉంది. మన్యం విప్లవ మహావీరుడు శ్రీఅల్లూరి సీతారామ రాజుతోపాటు మన్యంవిప్లవంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులు ఎందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో, వారందరి జీవిత చరిత్రలు ఎక్కడఎవరూ రాయలేదు సరికదా వారి వివరాలు దొరకడంకూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది.**

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 7 మే, 2023


# ఆలయాలకు రోడ్ల అనుసంధానంపై ఏసీ దృష్టి



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలోని దేవాలయాలకు రోడ్లు అనుసంధానం చేయడంపై దేవదాయ ధర్మదాయశాఖ సహాయ కమిషనర్ కె శిరీష, దృష్టి సారించారు. ముఖ్యంగా ఆలయాలకు సరైన రహదారులు లేని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నాతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి రహదారుల నిర్మాణం కు తగిన చర్యలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇసుక కొండ సత్యనారాయణ స్వామి ఆలయానికి కేజీహెచ్ లోపల నుంచి భక్తులు వెళ్లాల్సి పరిస్థితి ఉంది. మార్చురీని దాటుకొని భక్తులు వెళ్లడం ఇబ్బందికరంగా ఉందన్నారు. దీంతో ఇదివరలోనే దేవాలయం నుంచి పూర్ణామార్కెట్ వరకు రోడ్డు ను నిర్మించ తలపెట్టి రోడ్డు పనులు దాదాపుగా పూర్తయినప్పటికీ పూర్ణామార్కెట్ దగ్గర ఉన్న స్థలం విషయమై మిగతా 7లో



సీడ్స్ ఉద్యోగులతో కలిసి శనివారం భోజనం చేస్తున్న మిస్టర్ రాబర్ట్ జీఎం, ఇండియా భాగస్వామి దొరైస్వామి (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# 2030 నాటికి పేదరిక నిర్మూలన సాధ్యమే

## వనరుల నిలయమైన తూర్పు ప్రాంతం ప్రగతి కీలకం

## ఎంపి విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



భారతదేశంలో పేదరికం గత 32 ఏళ్లలో గణనీయంగా తగ్గిపోయింది. 1991 వేసవిలో ప్రభుత్వం ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలు దేశంలో సంపద సృష్టికి మాత్రమే గాక దారిద్ర్య నిర్మూలనకు దారితీశాయి. ఇండియాలో 2005-2006 సంవత్సరం 2019-2021 ఏడాది మధ్య దాదాపు 41 కోట్ల 50 లక్షల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. ఇంకా ఈ కాలంలో దారిద్ర్యం 55 శాతం నుంచికేలం 16 శాతానికి తగ్గిపోయిందని కూడా గ్లోబల్ బహువిధ దార్యి సూచిక 2022 (ఎంపీఐ) గత అక్టోబర్‌లో వెల్లడించింది. పేదరికాన్ని ఇలా తగిగంచగలిగినా ప్రపంచంలో అత్యధిక పేద ప్రజలు 2020లో (22 కోట్ల 89 లక్షలు) ఇండియాలోనే ఉన్నారని ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యూఎన్డీపీ), ఆక్స్ ఫర్డ్ యూనివర్శిటీ ఆక్స్ పర్డ్ దారిద్ర్యం, మానవాభివృద్ధి మిగతా 7లో

# కలిగొట్లలో గడప గడపకు 9.95 కోట్ల రూపాయలతో సంక్షేమ ఫలాలు

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





7లో

# ఆరంభ శూరత్వం

## - విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం - అధికారుల అలసత్వపు చర్యలు - ప్రజల సహకారం అంతంత మాత్రం - కొత్త కమిషనరు కొరడా ఝులిపించేనా...

గోపాలపట్నం, మే 6, ప్రభాతవార్త

మానవాళి మనుగడను ముప్పుగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ వినియోగంపై మహావిశాఖ నగర పాలక సంస్థ యుద్ధం ప్రకటించి ఏడాది కావస్తుంది. ప్రారంభ దశలో పటిష్టమైన చర్యలు చేపట్టిన జివిఎంసి అధికారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టి జరిమానాలు విధిస్తూ వర్తకులను బెంబేలు పెట్టించారు. వివిధ కార్యక్రమాలు చేపడుతూ వినియోగదారులను మేలుకొలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను తెలియజెప్పుతూ కొనసాగిన కార్యక్రమాలు అర్ధంతరంగా అటకెక్కాయి. అధికారుల అలసత్వం, వ్యాపారుల సౌలభ్యం, ప్రజల అవివేకం వెరసి ప్లాస్టిక్ వినియోగం యధేచ్ఛగా సాగిపోతోంది.

*ఉద్దేశ్యం మంచిదైనప్పటికి దాని ఆచరణ అత్యంత ఆవశ్యకం... చిత్తశుద్ధితో ఎంతటి ఘన కార్యాన్నైనా సాధించవచ్చు... ప్రచార ఆర్భాటాలకు పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో నియంత్రిస్తే శత శాతం కాకపోయినా దరిదాపుగా ఫలితాన్ని సాధించవచ్చు... అయితే ఇందుకు విరుద్ధంగా "ప్లాస్టిక్ నిషేధం" నినాదానికే పరిమితమయిపోతుంది... అధికారుల అలసత్వమో, ప్రజల అమాయకత్వమో కాని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం యధావిధిగా కొనసాగిపోతోంది...*




### ఎటు చూసినా ప్లాస్టిక్ సంచులే:

ఇప్పుడు ఎక్కడ చూసినా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు దర్శనమిస్తున్నాయి. మటన్, చికెన్ సెంటర్లతో పాటు కాయగూరల మార్కెట్, తినుబండారాల షాపులలో 120 మైక్రోన్‌ల మందం కన్నా తక్కువ వున్న నిషేధిత ప్లాస్టిక్ సంచులు దర్జాగా వినియోగించేస్తున్నారు. రెండవ సారి వినియోగించేందుకు ఉపయోగపడని ప్లాస్టిక్ సంచులను వీధులలో పడవేస్తున్నారు. దీంతో భూమిపై అత్యంత ప్రమాదకరమైన ప్లాస్టిక్ ఏళ్ళ తరబడి పేరుకుపోతూ మానవుల మిగతా 7లో



## బ్రిటీష్ పాలకులకు ఎదురెళ్లి ప్రాణత్యాగం చేసిన అల్లూరి

పోరాట పటిమపై అల్లూరి జీవిత విశ్లేషణ

వార్త 13లో...

## ప్రజా విప్లవోద్యమాలకు సృష్టి ఉన్నంత వరకు అల్లూరే మార్గదర్శి

నేడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి

వార్త 7లో...

# ఖాదీ, చేనేత దేశ సంస్కృతిలో అంతర్భాగం

## -ఈ పరిశ్రమ వృద్ధి సాధిస్తే

## కోట్లాది కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం

## ఎంపి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 6 ప్రభాతవార్త

ఖాదీ, చేనేత వస్త్రాలు దేశ సంస్కృతిలో అంతర్భాగమని రాజ్యసభ సభ్యుల, వైఎస్ఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటను విడుదల చేశారు. భారతీయ మూలలగా భవించే ఖాదీ చేనేత వస్త్రాలు మహాత్మాగాంధీ వీటికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే కాకుండా ప్రజా ఉద్యమంలో వీటిని భాగం చేశారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం వీటిని విస్మరించినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ వీటి ఇమేజ్‌ను, వ్యాపారాన్ని పునరుద్ధరించే బాధ్యతను తీసుకున్నారని పేర్కొన్నారు. పర్యావరణానికి అనుకూలమైన ఈ పరిశ్రమ ఎదిగితే దేశంలోని కోట్లాది కుటుంబాలు మిగతా 7లో

# 86వ వార్డులలో అవినీతి రాజ్యమేలుతుంది

## ప్లానింగ్ సెక్రటరీ తన జేబు నింపుకోవడంతో జీవీఎంసీ ఆదాయానికి మాత్రం గండి కొడుతుంది





7లో

# పేదల కోసం పుట్టిన పార్టీ టిడీపీ

## -మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

## -ఎన్టీఆర్ జయంతోత్సవాల వేడుకలు





విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

పేదల కోసం పుట్టిన పార్టీ టిడిపి పార్టీ అని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు ఎన్టీ రామారావు జయంతోత్సవాల వేడుకలలోభాగంగా శనివారం సాయంత్రం జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మేము మంత్రులుగా వున్నప్పుడు చెట్లు నాటే కార్యక్రమంలో ఎన్టీఆర్ చుస్తే నటన కాదు మనిషి ఎలాుండాలో చూపించేవారని అన్నారు. ఎన్టీఆర్ ఒక ఆకర్షణగా కనిపించేవారని అన్నారు. రాజకీయంగా ఎంతోమందికి స్థానం కల్పించిన మిగతా 7లో

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## మేయర్ గొలగాని హరివెంకట కుమారి



7లో

# అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో 615వ అన్నయమ్మ జయంతి కార్యక్రమం

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణం రింగ్ రోడ్డు పెంటకోట కన్వెన్షన్ హాల్‌లో అన్నమాచార్య వాగ్దేయ వరదాయిని 615వ అన్నమయ్య జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు తిమ్మపాత్రుని చక్రవర్తి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర ఇంచార్జి మల్ల సురేంద్ర పాల్గొని విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో ఉన్న వాగ్దేయ వరదాయిని అనుబంధ సంస్థలతో కలిసి శ్రీ అన్నమయ్య జయింతిని ఇంత పెద్ద స్థాయిలో నిర్వహించిన నిర్వాహకులు అందర్నీ సురేంద్ర అభినందించారు.




# డిఎస్పీల బదిలీలు

- విశాఖ ట్రాఫిక్ జోన్1 ఏసీపీగా జన్ మనోహార్
- విశాఖ ట్రాఫిక్ జోన్ 2 ఏసీపీగా రాజీవ్ కుమార్
- రైల్వే డిఎస్పీగా మోహన్‌రావు

13లో

# విశాఖలో భారీ చోరీ



13లో

- వైద్యుడి ఇంటిని కొల్లగొట్టిన దొంగలు
- 20 తులాల బంగారం, కేజీ వెండి, నగదు మాయం

# 'ఆదిపురుష్' ట్రైలర్ రిలీజ్ డేట్



2023లో ప్రపంచం అంతా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం ఆదిపురుష్... ఇప్పటికే భారీ అంచనాలు తెచ్చుకున్న ఆదిపురుష్ మూవీ ట్రైలర్ లాంచ్‌కే వేళయింది.. మే 9న గ్లోబల్ ట్రైలర్ లాంచ్‌తోచరిత్ర సృష్టించటానికి సిద్ధంగాఉంది.. ఈ మెగా ట్రైలర్ లాంచ్‌ను ప్రకటిస్తూ ఆదిపురుష్ నుంచి పాన్ఇండియా స్టార్ , ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ మాగ్నమ్ ఓవన్ ఇప్పటికే న్యూయార్క్‌లోని ట్రిబెకా ఫెస్టివల్‌లో అంతర్జాతీయ ప్రీమియర్‌కు సెలక్ట్ కావటం ద్వారా ఓ గొప్ప మైల్‌స్టోన్‌ను సాధించింది.. ఇప్పటికే విడుదలైన ప్రతి గ్లింప్స్‌తో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచింది.. ఇక ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల కోసం అద్భుతమైన ట్రైలర్‌తో రెడీ అయ్యింది.. మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల్లో ఈ ట్రైలర్‌ను రికార్డుస్థాయిలో లాంచ్ చేయబోతున్నారు.. అందుకే ఇది వరల్డ్‌వైడ్‌గా మారింది.. భారతదేశంతోపాటు సింగపూర్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, మలేసియా, హాంకాంగ్, పిలిప్పీన్స్, యూకే అండ్‌యూరప్ , రష్యా దేశాల్లో ట్రైలర్ లాంచ్ జరగబోతోంది.. ఈ గొప్ప భారత ఇతిహాస కథ ప్రపంచ ప్రేక్షకులను ఓ సాహోసోపేతమైన యాక్షన్ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.. ప్రభాస్, కృతిసనన్, సైఫ్ ఆలీఖాన్, సన్నీ సింగ్, దేవదత్త నాగే, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటించారు..ఆదిపురుష్ జూన 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# మరో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం: విజయ్ అంటోనీ

2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు విజయ్ అంటోనీ.. ఈ మూవీకి సీక్వెల్‌గా ఇపుడు బిచ్చగాడు2 తో వస్తున్నారు.. విజయ్ అంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం ఈనెల 19న విడుదలకానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం విశేషాల గురించి యూనిట్ మీడియాతో మాట్లాడింది. హీరో, దర్శకుడు విజయ్ అంటోనీ మాట్లాడుతూ, పిలవగానే వచ్చిన గెస్ట్‌లందరికీ ధన్యవాదాలు అన్నారు. మాసినిమాను విడుదల చేస్తున్న విజయ్ గారు థాంక్యూ



సో మచ్ అన్నారు. హీరోయిన్ కావ్య నన్ను పెద్ద యాక్సిడెంట్ నుంచి కాపాడిందని అన్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి నన్ను సపోర్ట్‌చేస్తున్న ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు.. బిచ్చగాడు తర్వాత మరో బిగ్ బ్లాక్‌బస్టర్ వస్తోందన్నారు. మొదటి భాగంలో మదర్‌సెంటిమెంట్ చూశారని, ఈ చిత్రంలో సిస్టర్ సెంటిమెంట్‌ను చూడబోతున్నారని అన్నారు. నటుడు జాన్ విజయ్ మాట్లాడుతూ, తొలిసారిగా తెలుగు సినిమా స్టేజ్ మీద నించున్నానని, ఇక్కడ ఉన్నందుకు చాలా హ్యాపీగా ఉంద న్నారు. ఈ అవకాశం ఇచ్చిన విజయ్ అంటోనీగారికి ధన్యవాదాలు అన్నారు. తెలుగు డిస్ట్రిబ్యూటర్ ఉషా పిక్చర్స్ విజయ్‌కుమార్, తెలుగుఅనువాద రచయిత భాష్యశ్రీ, .నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, ఆర్.నారాయణమూర్తి, హీరోయిన్ కావ్య థాపర్, నిర్మాత ఫాతిమా అంటోనీ, తదితరులు మాట్లాడారు.

# 'గడిచిన కాలం'



గడిచిన కాలం ఫ్యూచర్‌ఫిల్మ్‌ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతులమీదుగా శనివారం హైదరాబాద్‌లో తన నివాసంలో లాంచ్ చేశారు. ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ మూవీ చిత్తూరు మాజీ ఎంపి దివంగత శివప్రసాద్ మనుమడు కేతన్ శివప్రీతమ్ నిర్మించి దర్శకత్వం వహించారు.. ఈకార్యక్రమంలో మంచు మనోజ్ మాట్లాడుతూ, నా తమ్ముడు ప్రీతమ్ ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ చాలా బాగా తీశాడని అన్నారు. తను త్వరలో మేఘాఫోన్ పట్టుకుంటాడని అన్నారు. దానికి అన్ని రెడీ చేసకుంటున్నాడని తెలిసిందన్నారు. అలాగే ప్రీతమ్ కూడ తన తండ్రి దివంగత గుంతాటి వేణుగోపాల్, శివప్రసాద్ తాతగార్ల అడుగుజాడల్లో నడుస్తూ కళ, అన్నిరంగాల్లో రాణించటం చాలా అనందంగా ఉందన్నారు. దర్శక, నిర్మాత ప్రీతమ్ మాట్లాడుతూ, తాను చాలా కవర్‌సాంగ్స్ షార్ట్ ఫిల్మ్స్ చేయటం జరిగిందన్నారు. చాలా కష్టపడి ఖర్చుకు వెనుకాడకుండా ఈచిత్రాన్ని చేశామన్నారు. మే 6న తన యూట్యూబ్ ఛానల్ కెఎస్‌పి టాకీస్‌లో ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ రిలీజ్ అయిందన్నారు. అఖల్, సతీష్, చంద్రశేఖర్, మధుసూదన్, హిమశేఖర్ పాల్గొన్నారు.

# 'కొత్త రంగుల ప్రపంచం'



కమెడియన్‌గా ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృధ్వీ.. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగాఉన్నారు. ఈయన ఇపుడు డైరెక్టర్‌గా మారారు. తన కూతురుని హీరోయిన్‌గా పెట్టి కొత్త రంగుల ప్రపంచం అనే సినిమా చేశారు. క్రాంతి హీరోగా నటిస్తునానరు. పృధ్వీ కూతురు శ్రీలు హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. శ్రీపిఆర్ మూవీస్ బ్యానర్‌పై పద్మరేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి కలిసినిర్మించిన చిత్రమిది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. నటుడు నాగబాబు ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.. అనంతరం మీడియాతో యూనిట్ మాట్లాడింది. ముందుగా నటుడు సుమన్ మాట్లాడుతూ, టీజర్‌నుచూస్తుంటే చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. నటుడు పృధ్వీ మంచి కథను ఎంచుకని దర్శకత్వం వహిస్తున్నారని అన్నారు. హీరో, హీరోయిన్లు కొత్తవారైనా చాలా బాగాచేశారన్నారు. నిర్మాతలకు ఈచిత్రం మంచి బిగ్‌హిట్ అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు పద్మ రేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి మాట్లాడారు. నటుడు, దర్శకుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ, నేను చెప్పిన కథ నచ్చటంతో ఈ సినిమా చేయటానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు.. ఈచిత్రం ద్వారా పరిచయం అవుతున్న హీరో, హీరోయిన్లను ఆశీర్వదించాలని కోరారు.

# మీడియా ఇండస్ట్రీలో వెలుగుచూడని మరోకోణం



ప్రముఖ ఓటిటి 'ఆహా' తాజాగా న్యూసెన్స్ సీజన్ 1 అనే వెబ్‌సిరీస్‌కు సంబంధించి ట్రైలర్‌ను విడుదల చేసింది.. దీనికి సంబధించి మీడియాతో మాట్లాడారు.. ఈ కార్యక్రమలో నటుడు నవదీప్, బిందు మాధవి, దర్శకుడు శ్రీప్రవీణ్, నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి నిర్మాత వివేక్ తదితరులు పాల్గొన్నారు.. న్యూసెన్స్ మే 12 నుంచి ఆహాలోస్ట్రీమింగ్‌కానుంది.. మీడియాకు సంబంధించి మరోకోణాన్ని ఇది ఆవిష్కరించనుందని మేకర్స్ తెలిపారు. సెన్సేషనల్‌న్యూస్‌ను ప్రజలకు అందించే క్రమంలో ముఖ్యమైన విషయాలను ఎలా పరిష్క రించాలనే విషయాన్ని ఇందులోచూపిస్తున్నా మన్నారు. మన సమాజంపై మీడియా పాత్ర ఎలా ఉందనే ఆలోచించేవారు తప్పకుండా చూడాల్సిన సిరీస్ అని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫొటోషూట్: అనన్య నాగళ్ల

# నిఖిల్...థ్రిల్లర్‌గా 'స్పై' రిలీజ్ డేట్



కార్తికేయ 2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత హీరో నిఖిల్ మరోనేషనల్ థ్రిల్లర్‌తో వస్తు న్నారు ఇది భారత్ హిడెన్ స్టోరీ..2023 ఇండియన్ బెస్ట్ సీక్రెట్ కోసం పోరటం ..ఇది నిఖిల్ పాన్ఇండియన్ చిత్రం స్పై నేపథ్యం. బ్యాక్‌డ్రాప్‌ను రివీల్‌చేయటానికి మేకర్స్ ఒక చిన్న వీడియోను విడుదల చేశారు. కంట్రీ బెస్ట్ సీక్రెట్ ఏంటి? తుమ్ ముజే ఖూన్ దో, మై తుమ్హే ఆజాదీ దూంఅ.. అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ గురించి, సుభాస్ చంద్రబోస్ మరణం. ఇప్పటికీ మిస్టరీగా ఉంది..ఇలా దాగి ఉన్న కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా ప్రేక్షకులను థ్రిల్ చేయటం ఖాయంగా తెలుస్తోంది.. స్పై చిత్రం ఈ జానర్‌లో మరో డిఫరెంట్ మూవీ..ప్రముఖ ఎడిటర్‌గాగ్రఈ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్ టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖర్‌రెడ్డి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ఏడాది జూన్29న స్పై విడుదల కానుంది.. ఈమేరకు మేకర్స్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు.. టీజర్‌ను మే 12న విడుదల చేయనున్నారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సన్యా ఠాకూర్ సెకండ్ లీడ్‌గా ఓ పవర్‌ఫుల్ రోల్ చేస్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో విడుదల కానుంది..

# కస్టడీ' కోసం జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేశా

**అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్ మేకర్ వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌లో భారీ నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. మే 12న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతిశెట్టి మీడియాతోమాట్లాడింది.**



**కస్టడీ కథలో ఆసక్తికరమైన అంశం ఏంటి?**
దాదాపు సినిమాల్లో హీరో, విలన్‌ను అంతం చేయటానికి ప్రయత్నిస్తాడు.. కానీ కస్టడీలోమాత్రం హీరో విలన్‌ను కాపాడటానికి ప్రయత్నిస్తాడు.. ఇది చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

**కస్టడీలో మీ పాత్రలో నచ్చింది ఏంటి?**
కస్టడీ కథలో నా పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంది.. కథ సీరియస్ అవుతున్నపుడునా పాత్ర దాన్ని బ్యాలెన్స్ చేస్తుంది.. స్క్రీన్‌ప్లేతో నా పాత్ర ప్రయాణిస్తూ ఉంటుంది.. నటనకు ఆస్కారం ఉండే పాత్ర. నా పాత్ర నిడివి కూడ ఎక్కువే.. సాధారణంగా సినిమాలకు డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తాం. కస్టడీ కోసం జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేశాను.. ఇదియాక్షన్‌ఎంటర్‌టైనర్.. ఈసినిమా తర్వాత మార్వల్స్ స్టూడియో నుంచి నాకు కాల్ వచ్చింది.. వెంకట్‌ప్రభుగారితో చెప్పాను ('నవ్వుతూ) నా పాత్రలో మంచి ఎమోషన్ ఉంటుంది

**నాగచైతన్యతో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**
నాగచైతన్యగారు నా ఫేవరేట్ నటుడేకాదు. వ్యక్తి కూడ.. తను చాలా నిజాయితీగా ఉంటారు. ఈ కథలోపాత్రలు చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉండాలి..నేను ఆఫ్ స్క్రీన్‌చైతో కంఫర్ట్‌గా ఉంటాను కాబట్టి ఆన్‌స్క్రీన్ కూడచక్కగా వర్కవుట్ అయ్యింది..

**లేడీ ఓరియెంటెడ్ చిత్రాలుచేయాలని ప్రయత్నంచేస్తున్నారా?**
ప్రస్తుతానికి లేదు.. భవిష్యత్‌లో మంచి కథ వస్తే దాని గురించి ఆలోచిస్తా.

**దర్శకత్వంచేసే ఆలోచనలు ఉన్నాయా?**
నాకు దర్శకత్వం చేయాలనే ఉంది.. అయితే అది ఇపుడేకాదు. నేను ప్రతివిషయాన్ని పరిశీలిస్తాను. ఇంకా చాలా విషయాలు నేర్చుకోవాలి

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**
శర్వానంద్ గారితో ఓ సినిమా చేస్తున్నా.. ఓమలయాళ చిత్రం చేస్తున్నా.. ఇంకొన్ని ప్రాజెక్టులను మేకర్స్ అనౌన్స్ చేస్తారు.

**స్వప్న సినిమా నిర్మాణలో నందినిరెడ్డి దర్శకత్వంలోసంతోష్ శోభన్ మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్‌కంటెంట్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. మే 18న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలోనిర్మాతలు స్వప్నదత్, ప్రియాంక దత్ మీడియాతో మాట్లాడారు.**

**ప్రాజెక్టు కె. లాంటి పెద్ద ప్రాజెక్టు చేస్తూ ఇపుడు ఈ చిన్నసినిమా చేయటానికి కారణం?**
ఏ సినిమాను చిన్న సినిమా, పెద్ద సినిమా అనలేం.. మాకు ఆ తేడా లేదు. ప్రాజెక్టు కె కచ్చితంగా చాలా హ్యూజ్ ప్రాజెక్టు. మేం ఎవడే సుబ్రహ్మణ్యంతో మొదలయ్యాం.. మా జీవితం టర్న్ తీసుకుంది ఆసినిమాతోనే.. మా వరకు అది మాకు కరెక్ట్ బిగ్గెస్ట్ మూవీ.. మంచి కథ చేయటం ముఖ్యం. అలా ఒక మంచి కథ చెప్పాలనే ఉద్దేశ్యంతోఅన్నీ మంచి శకునములే చేశాం... అయితే ఒకటి చెప్పాలి.. ఒకేసారి మూడు, నాలుగు, సినిమాలు చేయాలనే ఇష్టం కానీ బ్యాండ్‌విడ్త్ గానీ మాకు లేదు. ఒక సినిమా చేస్తున్నపుడు దర్శకుడికి సపోర్ట్‌గా వెనుక ఉండటం మాకు ఇష్టం.. అయితేకరోనా వలన మూడు సినిమాలు ఒకేసారి అవ్వటం జరిగింది

**అన్నీమంచి శకునములే.. ఎలాంటి సినిమా?**
వేసవిలో మన అమ్మమ్మగారి ఇంటికి వెళ్లి ఓ పది రోజులు హాయిగా గడిపి వస్తే ఆ జ్ఞాపకం ఎలా ఉంటుందో ..ఈ సినిమా అలా ఉంటుంది.



## జగదేకవీరుడు అతిలోకసుందరికి పార్ట్ 2 చేయాలనేది అందరి కోరిక

**ఈ కథకు నిజజీవిత సంఘటనలు స్ఫూర్తి ఉందా?**
ఈసినిమా అంతా కునూర్ స్టేషన్‌లోఅవుతుంది.. చిన్నపుడు నాన్నగారితో పాటు ఊటీ లాంటి ప్రదేశాలకు వెళ్లేవాళ్లం.. ఎప్పటి నుంచో హిల్‌స్టేషన్‌లో ఒక ఫ్యామిలీ కథ చేయాలని ఉండేది.. నందిని చెప్పిన కథ.. దీనికి సరిగ్గా సూట్ అయ్యింది.. హిల్‌స్టేషన్‌లోసినిమా చేయాలనే కోరిక అన్నీ మంచి శకునములే తో తీరింది.. ఈసినిమా కోసం ప్రత్యేకంగా ఓ టౌన్‌ని క్రియేట్ చేసిందినందిని.. చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. ఓచిన్న ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.

**సీతారామం విజయం ఎలాంటి నమ్మకాన్ని ఇచ్చింది?**
నమ్మకం కంటే గొప్ప తృప్తిని ఇచ్చింది. అందులో ప్రతి అడుగు ఒక సవాల్. పరభాస హీరో, ఖరీదైన లొకేషన్స్, మార్కెట్ ఎదురీత.,ఇలా ప్రతిదీ ఒక సవాలే.. ఇలాంటి సమయంలోసీతారామం మరోస్థాయి తృప్తిని ఇచ్చింది.. మనం నమ్మింది జరిగిందనే తృప్తి.

**మీరు కథలు ఎంపిక చేసుకునే విధానం ఎలా ఉంటుంది?**
కథని సింపుల్ ఫీలింగ్‌తో వింటాం.. ఒక ప్రేక్షకుడిగా తెరపై చూడాలనే ఆసక్తి ఆ కథ కల్గించగలిగితే దాన్ని ఎంచుకుంటాం

**మీ సినిమాల్లో లొకేషన్స్ ప్రత్యేకంగా ఉంటాయి.. ఈచిత్రం కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**
నందిని కథచెప్పినపుడు అది కూనూర్‌లో లేదు, వైజాగ్, విజయవాడ, హైదరాబాద్‌లోఏదో ఒక చోట అయ్యుండొచ్చు.. అయితే విజువల్‌ఆ ఒక ప్రత్యేక ఉండాలి.. ప్రేక్షకులు ఆ హాయిని పొందాలి.. ఇది ఖర్చుతోకూడుకున్న విషయమే.. అయితే ఒక బ్యూటిఫుల్ విజువల్ ఉండటం వలన ఒక ఎక్స్‌ఫ్యాక్టర్ వస్తుంది.. పైగా ఈసినిమా కథకుఏ అలాంటి లొకేషన్స్ అవసరం.

**వైజయంతీ మూవీస్‌కి 50ఏళ్లు పూర్తవుతుంది.. మీరు ఇండస్ట్రీకి వచ్చిన పదేళ్లు అవుతుంది.. అయినప్పటికీ మీచిత్రాలు ఎందుకు ఓవర్ బడ్జెట్ అనే మాట విన్పిస్తుంది?**
బహుశా.. అండర్ బడ్జెట్ చేసుకోవటం వలనేమో. మహానటి సినిమా తీసినపుడు నాన్నగారితో 10 కోట్లలో అయిపోతుందని చెప్పాం.. ఆయన ఒక నవ్వు నవ్వి 25 కోట్ల లోపల తీయండి నేను మార్చుకుంటాను..అన్నారు (నవ్వుతూ).. పేపర్ మీద చాలా పద్ధతి ప్రకారమే మొదలుపెడతాం..కానీ కథ డిమాండ్ చేస్తే దానికి పెట్టాల్సిందే..

**వైజయంతీ మూవీస్‌లో చాలా క్లాసిక్స్ ఉన్నాయి.. అందులో ఏసినిమా రీమేక్ చేయాలని ఉంది?**
జగదేకవీరుడు అతిలోకసుందరికి పార్ట్ 2 చేయాలనేది అందరి కోరిక.

# 'మా ఊరి పొలిమేర-2' పోస్టర్ లాంచ్

శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వలో మా ఊరి పొలిమేర2 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి,అక్షత, బాలాదిత్య, సాహితి దారి తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. శనివారం ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను తెలంగాణమంత్రి తలసాని



శ్రీనివాసయాదవ్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరంమంత్రి మాట్లాడారు. పోస్టర్ చాలా బాగుందన్నారు. ఈచిత్రానికి పనిచేసిన వారందరికీ శుభాకాంక్షలు అనితెలిపారు. నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలోతెరకెక్కినచిత్రమన్నారు.. నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడుతూ, మా ఊరి పొలిమేర చిత్రం చూసి చాలా ఎగ్జయిట్ అయ్యానని అన్నారు..దానికి సీక్వెల్ చిత్రమ న్నారు. మా బ్యానర్‌లో చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, ఈచిత్రం విడుదల తేదీని త్వరలో వెల్లడిస్తామన్నారు. డిఓపి ఖుషేందర్ రమేష్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'

సూపర్ హిట్‌చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం జిలేబి.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్‌కె ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రానిచిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈచిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయికగా నటిస్తోంది... ఇప్పటికే





విడుదలైన జిలేబి ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. బ్యాంకాక్‌లో రెండు పాటలను గ్రాండ్‌గా చిత్రీకరించారు. దీంతో షూటింగ్ పూర్తయింది.. శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. రాజేంద్రప్రసాద్, మురళీశర్మ, గెటప్ శ్రీను, గుండు సుదర్శన్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## పేదలు పథకాలకు దూరం కాకూడదు



### భయాందోళనలో ప్రజలు

**పార్వతీపురం, మే 6 ప్రభాతవార్త :**
పేదవారు ప్రభుత్వం పథకాలకు దూరం కాకుండా చూడాలని జిల్లా ప్రత్యేక అధికారి ఎం.రవిచంద్ర తెలిపారు. జిల్లా పర్యటనకు శనివారం విచ్చేసిన ప్రత్యేక అధికారి కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టరు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, స్పందన, జగనన్నకు చెబుతాం, మొబైల్ టవర్స్, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, నాడు-నేడు, రీసర్వే పథకాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి ఎం.రవిచంద్ర మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుకు, అభివృద్ధికి కావలసిన సహకారంపై తెలియజేస్తే రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఆధార్ కార్డు, బ్యాంకు అక్కౌంటు లేకపోవడం వల్ల చాలామంది పేదవారు ప్రభుత్వ పథకాలను పొందలేకపోతున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరికి బ్యాంకు అక్కౌంటు, ఆధార్ నంబరు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరికైనా ప్రభుత్వ పథకాలు అందకపోతే అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, వారికి పథకాలు అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలలో రక్తహీనత లేకుండా చేయుటకు వారికి వైద్య సేవలు, పౌష్టికాహారం అందించుటకు వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, వారి వద్దగల డేటాను పంచుకొని సరిచూసుకోవాలని తెలిపారు. సదరు డేటా ప్రకారం ఏ ఒక్కరు మిగిలిపోకుండా పిల్లలందరికీ టీకాలు, పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రభుత్వ శాఖలు తమవద్ద గల గణాంకాలను యితర శాఖలతో సరిచూసుకోవాలని తెలిపారు. జిల్లాకు మంజూరైన వెల్ నెస్ సెంటర్లను పూర్తిగా నిర్మించాలని, వాటి నిర్మాణంలో గల ఇబ్బందులు, ఆర్థిక వనరులపై నివేదిక అందించాలని తెలిపారు. గ్రామీణ, మన్య ప్రాంతాలలో ప్రజలు వైద్య సహాయం కోసంపూర్తిగా ప్రభుత్వ ఆసుపత్రులపై అధారపడతారని కాబట్టి వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లా ప్రగతిని పవర్ పాయింటు ప్రజెంటేషను ద్వారా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు సి.విష్ణుచరణ్, జిల్లారెవిన్యూ అధికారి జె.వెంకటరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి కె.హేమలత, జిల్లా డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



**గుర్ల, మే 6 ప్రభాతవార్త :**
రైతులు సమస్యలు తెలుసుకుని అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పేర్కొన్నారు. శనివారం జమ్ము గ్రామంలో రైతు భరోసా కేంద్రం ద్వారా మొక్కజొన్న కొనుగోలు ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఇటీవల జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గర కొంత మంది రైతులు మొక్కజొన్న కొనుగోలులో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని తెలిపారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలోనే మూడు రోజుల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రికి జిల్లా రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని అన్నారు. రైతులెవరు దళారీల వద్ద మోసపోవద్దని రైతు భరోసా కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలుకు ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తి చేసిందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్, పలాస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు (పులిరాజు), జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జిల్లా పశుసంవర్ధక చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాల విద్యార్థి జ్యోత్స్నకు 582 మార్కులు






**నెల్లిమర్ల, మే 6 ప్రభాతవార్త :**
పదో తరగతి వార్షిక పరీక్షల్లో నెల్లిమర్ల మండల విద్యార్థులు 76శాతం ఉత్తీర్ణత సాధించారు. సతివాడ ఆదర్శ పాఠశాల 98 శాతం, నెల్లిమర్లలోని ఎంజెపి ఎపి బాలికల గురుకుల పాఠశాల 95 శాతం, మొయిద ఉన్నత పాఠశాల 94 శాతం ఉతీర్ణత సాధించారు. కాగా నెల్లిమర్లలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థిని పి.జ్యోత్స్న 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి మండలంలో ప్రథమురాలిగా నిలిచింది. కాగా ఎంజెపి ఎపి బిసి బాలికల గురుకుల కళాశాలకు చెందిన బెల్లాన రేష్మా, దేశెట్టి మధురవాణి, సతివాడ ఆదర్శ పాఠశాలకు చెందిన ఎం.అశ్రిత 580 మార్కులు వంతున సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.

### ప్రభుత్వ పథకాల లక్ష్యసాధనలో

## అధికారులు ముందంజలో ఉండాలి



### - ఎంపీపీ హైమావతి

**గంట్యాడ, మే 6 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పథకాల లక్ష్యసాధనలో అధికారులందరూ ముందంజలో నిలవాలని ఎంపీపీ పీరుబండి హైమావతి సూచించారు. గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసుకుని నిర్ణీత లక్ష్యాలు సకాలంలో సాధించాలన్నారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి మురళీకృష్ణ సాకలవారీగా సంబంధిత అధికారులతో సమీక్షించి వారికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ జడ్పిటిసి నరసింహామూర్తి, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో భానోజీ రావు, తహశీల్దార్ ప్రసన్న రాఘవ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై గట్టి నిఘా : సిఐ ధర్మారావు



**శృంగవరపుకోట, మే 6 ప్రభాతవార్త :**
గంజాయి రవాణాపై గట్టినిఘా ఉంచామని ఎస్.కోట ఎస్ఈబి సిఐ ఎస్.ధర్మారావు తెలిపారు. శనివారం మండలంలోని బొడ్డవర తాటిపూడి ప్రధాన రహదారిలో సిఐ ధర్మారావు ఆధ్వర్యంలో ఎస్.కోట ఎస్ఈబి, జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ ధర్మారావు మాట్లాడుతూ అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు విశృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే గంజాయితో పాటు నాటుసారా రవాణాపై గట్టినిఘా ఉంచామన్నారు. ఏజెన్సీ నుంచి నాటుసారా రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టామని అలాగే గంజాయి అక్రమ రవాణాను కూడా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని సిఐ ధర్మారావు తెలిపారు. ఈకార్యక్రమంలో డిటిఎఫ్ సీఐ రాజేశ్వరి, ఎస్.కోట ఎస్ఈబి ఎస్.ఐ రమ్యశ్రీ, డిటిఎఫ్ ఎస్ఐ ఇబ్రహీం సిబ్బంది పాల్గొన్నారు.

## కురుపాం నియోజకవర్గంలో టాపర్‌గా తనుశ్రీ



**కురుపాం, మే 6 ప్రభాతవార్త :**
కురుపాంలో గల ఎ పీ మోడల్ స్కూల్లో విద్యార్థిని తనుశ్రీ నియోజకవర్గ పరిధిలో ప్రథమ స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటింది. మండల కేంద్రంలో గల శోభలత దేవి కాలనీకి చెందిన విద్యార్థిని కర్రీ తనుశ్రీ 10వ తరగతి పరీక్షల్లో 585 మార్కులు సాధించి కురుపాం నియోజకవర్గ టాపర్‌గా నిలిచింది. పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



**కురుపాం, మే 6 ప్రభాతవార్త :**
గిరిజన సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం మండలంలో నీలకంఠపురం గిరిజన ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన పక్షపాతి ప్రభుత్వంగా పనిచేస్తుందన్నారు. ఆమెతో పాటు జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడు, కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావు, జెడ్పీటీసీ గొర్లె సుజాత, మాజీ ఎంపీపీ ఇందిరాకుమారి, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, ఉప మండలాధ్యక్షులు అన్నజీ, రంగారావు, సర్పంచ్ మన్మథ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సత్యనారాయణస్వామి నూతన ఆలయంలో

## ఘనంగా ప్రతిష్టా మహోత్సవాలు



**నెల్లిమర్ల, మే 6 ప్రభాతవార్త :**
మండలంలోని కొత్తపేట సమీపంలో రామతీర్థం రోడ్‌లో నూతనంగా నిర్మించిన రమా సహిత సత్యనారాయణస్వామి వారి ఆలయంలోప్రతిష్టా మహోత్సవాలు భాగంగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 7.30 గంటలకు ప్రాదరౌపాసన, మండప పున:పూజలు, క్షీరాధివాసం, జప పారాయణలు, సకల దేవతా మహా మంత్ర హోమాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం సాయమౌపాసన మండప పున: పూజలు, ధాన్యోనవాసం, మూల మంత్ర సహిత సూక్త హోమాలు, స్నపన, అభిషేకం, కళాన్యాస హోమాలు, పంచశయ్యాదివాసం, వేదస్వస్థి పూజలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సురేష్ కొండేటి, పార్వతి దంపతులు పాల్గొన్నారు.

## పదోతరగతి ఉత్తీర్ణత 61 శాతం




**బాడంగి, మే 6 ప్రభాతవార్త :**
పదోతరగతి ఫలితాలు పరీక్ష రాసినవారు 147 ఉత్తీర్ణులైన వారు 89 ఉత్తీర్ణత శాతం 61 శాతం పాఠశాలలో అత్యధిక మార్కులు పొందిన వారిలో బాడంగి గ్రామానికి చెందిన రాజాన సుధీర్ 559 మార్కులతో స్కూల్ ప్రథమ స్థానం, ముగడ గ్రామానికి చెందిన ప్రతాప్ రావు హిరణ్మయి 557 మార్కులతో ద్వితీయ స్థానం, బాడంగికి చెందిన చింతా పవన్, ఏగిరెడ్డి సుధీర్ 528 మార్కులతో తృతీయ స్థానం పొందారు. దివ్యాంగులు ఇద్దరు పరీక్ష రాయగా వారిలో మేడపాటి మోహన్ 391 మార్కులు, చింతల హేమసుందర్ 317 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## సారా కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు వేలం



**సాలూరు, మే 6 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణంలో ఉన్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ వద్ద పలుసారా కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వేలం వేయడం జరుగుతుందని ఎస్.ఇ.బి. సీఐ ఈశ్వరరావు స్థానిక విలేకరులకు తెలిపారు. శనివారం ఆయన తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.ఇ.బి. జాయింట్ డైరెక్టర్ ఇంకా విశాఖపట్నం డిప్యూటీ కమీషనర్ ఆదేశాల ప్రకారం సారా కేసుల్లో సీజ్ చేసిన 8 ద్విచక్ర వాహనాలు, ఒక కారు ఈనెల 8న వేలం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు ఉదయం 10 గంటలకు ఎస్ఇబి స్టేషన్ వద్దకు రావాలని అలాగే వారి యొక్క ఆధార్ కార్డు తీసుకురావాలని తెలియజేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌ంట్ బ్యూరో ఎస్ఐ నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి ఉత్తీర్ణత 66.6 శాతం



### మండల టాపర్ కర్రి ప్రణతి

**గజపతినగరం, మే 6 ప్రభాతవార్త :**
పదోతరగతి పరీక్ష ఫలితాలలో గజపతినగరం మండలం 66.6% ఉత్తీర్ణత సాధించింది. మండలంలోని ఎనిమిది ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 638 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 425 మంది ఉత్తీర్ణత సాధించారు. మరో 213 మంది విద్యార్థులు పరీక్ష ఫెయిలయ్యారు. మండల విద్యాశాఖ అధికారిని ఎస్. విమలమ్మ అందించిన వివరాలు ప్రకారం స్థానిక హర్షవర్ధన స్కూలుకు చెందిన కర్రీ ప్రణతి మండలంలో అత్యధిక మార్కులు 587 సాధించి టాపర్ గా నిలిచింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి గంగచొళ్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి 584 మార్కులతో టాపర్‌గా నిలువగా, జిన్నాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థి 581 మార్కులు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన బూడి ప్రవీణ్ 576 మార్కులతో తర్వాత స్థానాల్లో నిలిచారు. అత్యధిక ఉత్తీర్ణత శాతం జిన్నాం జిల్లాపరిషత్ హైస్కూల్ 82శాతం సాధించింది. ఆ తర్వాత కేజీబీవీ 75%, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 75శాతం, ఏపీ మోడల్ స్కూల్ 70 శాతం, లోగిశ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 64శాతం, గంగచొళ్లపెంట 59శాతం ,మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 57.8శాతం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 51 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

## 8న మహిళా పార్కు ప్రారంభం

### కమిషనర్ శ్రీరాములునాయుడు వెల్లడి




**విజయనగరం కార్పొరేషన్, మే 6 ప్రభాతవార్త :**
ఈనెల 8వ తేదీన మహిళా పార్కును ప్రారంభిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు వెల్లడించారు. ఈ మేరకు ఈరోజు పార్కులో పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రారంభోత్సవం నాటికి సర్వం సిద్ధం కావాలని అక్కడున్న అధికారులను, ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో అలనాటి ప్రకాశం పార్కును అభివృద్ధి చేసి మహిళల కోసం ప్రత్యేకంగా వివిధ రకాల పరికరాలను, సదుపాయాలను కల్పించి మహిళా పార్కుగా నామకరణం చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈనెల 8వ తేదీన విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతుల మీదుగా పార్కును ప్రారంభించి, మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేకించి ఈతకొలను (స్విమ్మింగ్ పూల్) వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు క్రీడా సామాగ్రి, రైన్ డాన్స్ కోసం ఏర్పాట్లను చేశామన్నారు. కేవలం మహిళలకు మాత్రమే ఈ పార్కులో ప్రవేశం ఉంటుందని తెలిపారు. మహిళలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మధుసూధనరావు, డిఈ అప్పారావు, ఏఈ రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

25 Glorious years

# వార్త

ఆదివారం, 07 మే 2023

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, మే 6 ప్రభాతవార్త :**
తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతిఅమ్మవారి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనములు, విశేష హోమాలు, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు సర్వదర్శనం కార్యక్రమానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయప్రధాన అర్చకులు వి.వి. అప్పలాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలుప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధంగాపూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి బుద్ధ.మహాలక్ష్మినగేష్ తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం పార్వతీపున్కు చెందిన ద్వారపురెడ్డి.వెంకట తిరుపతిరావు, శకుంతల దంపతుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమ్ములో మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు మార్కొండ పకీరు నాయుడు, వడ్డీ మహేశ్వరరావు (మహేష్) దేవస్థానం సిబ్బంది పోలిరాజు, శ్రీదర్ పాల్గొన్నారు.

## భద్రత, బాధ్యత మధ్య ఆటోలు నడపాలి



**గరివిడి, మే 6 ప్రభాతవార్త :**
ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వాహనాలు నడపాలని గరివిడి ఎస్.ఐ ఎల్.దామోదరావు ఆటో డ్రైవర్లకు సూచించారు. శనివారం గరివిడి ప్రధాన రహదారి వంతెన దిగువన ఆటోడ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించి కూడదన్నారు. ఆటో నడినప్పుడు తన వెనుక కుటుంబం ఉందన్న ఆలోచన ఆపై ప్రయాణీకుల ప్రాణాలు తమ చేతుల్లో ఉన్నాయని గుర్తు పెట్టుకోవాలన్నారు. భద్రత బాధ్యత మధ్య ఆటోలు నడపాలని ఎస్.ఐ డ్రైవర్లకు సూచించారు. రహదారి ప్రమాదాల నుంచి విముక్తికి డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. సి.ఐ జి.సంజీవరావు సూచన్ల ఎసీప పాటిల్ ఆదేశాలు మేరకు నిర్వహించే ప్రమాదాల నివారణ డ్రైవర్ల చైతన్య కార్యక్రమానికి డ్రైవర్లు నుంచి సానుకూల స్పందన లభించింది.

## ఫోర్ట్‌సిటీలో శతశాతం ఉత్తీర్ణత



**విజయనగరం కలెక్టరేట్, మే 6 ప్రభాతవార్త :**
పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ఫోర్ట్‌సిటీ పాఠశాల విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగురవేసారు. పరీక్షకు హాజరైన 148 మంది విద్యార్థులు సి,హెచ్ ప్రీతి 589 మార్కులు సాధించింది. ఇందులో 580 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 9 మంది. 540 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 55 మంది ఉన్నారు. మొత్తం విద్యార్థులలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన వారు 145 మంది, ద్వితీయ శ్రేణిలో ముగ్గురు విద్యార్థులున్నారని ముగ్గురున్నారని పాఠశాల వర్గాలు వెల్లడించాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ గర్వకారణంగా ఉందని పాఠశాల చైర్మన్ కెపి రాజు (శివ), వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## నర్సిపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్



**పార్వతీపురం, మే 6 ప్రభాతవార్త :**
మండలంలోని నర్సిపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . బందులుప్పి పీహెచ్‌సీ వైద్య అధికారి డా. తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో గర్భిణీలకు మరియు మంచాన పడ్డ ఉన్న వృద్ధులకు ఇల్లు వద్ద వైద్య సేవలు అందించారు. అలాగే రోగులకు అవసరమైన మందులు అందజేశారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎత్తు కొలతలు పరీక్షలు నిర్వహించి అంగన్వాడి సిబ్బందికి అవసరమైన సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ గ్రామంలో నెలకు రెండుసార్లు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా గ్రామంలో 18 రకాలు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామ ప్రజలకు మరియు రోగులకు ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా మీ దగ్గరలో మీ ఫ్యామిలీ డాక్టర్ ఉంటారని గ్రామ ప్రజలందరూ ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఉపయోగించుకోవాలని డాక్టర్ తిరుమల ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో నర్సిపురం సర్పంచ్ అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎం, ప్రజలు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 85 శాతం ఉత్తీర్ణత



**కొత్తవలస, మే 6 ప్రభాతవార్త :**
మండలంలో వియ్యంపేట డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులు 85శాతం ఉత్తీర్ణులు అయినట్లు పాటశాల ప్రిన్సిపల్ టి.జయశ్రీ తెలిపారు, 10వ తరగతి పర్క్షలకు 78 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని అందులో 66మంది పాసయారని, 12 మంది పరీక్షలు తప్పారని తెలిపారు, పాసైన 66 మందిలో జి.అంజలి అనే విద్యార్ది 600/539 మార్కులతో స్కూల్ మొదటి స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ జయశ్రీ తెలిపారు. మొదటి స్థానం సాధించిన అంజిలిని ప్రిన్సిపల్ జయశ్రీ, స్కూల్ టీచర్లు అభినందించారు.

## అభ్యుదయ విద్యార్థులు జయభేరి






**బొబ్బిలి, మే 6 ప్రభాతవార్త :**
అభ్యుదయ పాఠశాల విద్యార్దులు 600 మార్కులకు 592 మార్కులు సాంధించి విజయ భేరి మోగించారు. విడుదల చేసిన ఫలితాలలో అభ్యుదయ విద్యార్ది ఎం.ఉషాగీతిక పట్టణ పరిధిలో సత్తా చాటింది. 591మార్కులు సాధించిన ప్రసన్నకుమారి, జి శ్రావణి 590 మార్కులు సాదించిన వి.నీరజ, మ్యాథమెటిక్స్ లో వందశాతం, 44మంది విద్యారులు, సోషల్‌లో 7మంది, 580మార్కులు సాధించిన 26మంది, 570మార్కులు సాధించిన 51మందివిద్యార్దులు, కరస్పాండెంట్ మర్రాపు కూర్మినాయుడు, ప్రిన్సిపాల్ చింతా శారద విద్యార్దులకు అభినందనలు తెలియజేసారు. ఈవిజయానికి మా సిబ్బంది కృషి ఫలితమే అన్నారు.

# విస్తృతంగా వాహన తనిఖీలు : శ్రీధర్



**రాజాం, మే 6 ప్రభాతవార్త :**
రాజాం ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కొత్తపేట జంక్షన్ వద్ద స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. రాజాం ప్రధాన కేంద్రంగా గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలు దిగుమతులు ఎక్కువగా అవుతున్నాయన్న సమాచారం రావడంతో తనిఖీలు చేపడుతున్నామని తెలియజేశారు. మత్తు పదార్థాలు ఎవరైనా సేవించినా, రవాణా చేసి పట్టుబడిన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం



**విజయనగరం టౌన్, మే 6 ప్రభాతవార్త :**
జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక యూత్ హాస్టల్ సమావేశ మందిరంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా డా. ఎన్.సూర్యనారాయణ, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ మరియు లెప్రసి) వారు మాట్లాడుతూ జిల్లాలో హెచ్‌ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఎటువంటి వివక్షత లేకుండా సేవలు అందించాలని తెలియజేశారు. హెచ్.ఐ.వి.నివారణలో స్వచ్ఛంద సంస్థల సహకారం ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమములో డా.ఎన్.సూర్యనారాయణ, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్, లెప్రసి), విజయనగరం, డా.శ్యామ్‌కుమార్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్, లెప్రసి), పార్వతీపురం మన్యం జిల్లా, మహేష్, సమన్వయ కర్త, ఏ.పి.సాక్స్, పి.బాలాజీ, జిల్లా పోగ్రామ్ మేనేజర్, ఎన్.సాక్షి గోపాలరావు, జిల్లా సూపర్‌వైజర్, ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత



**రాజాం, మే 6 ప్రభాతవార్త :**
రాజాం మండల పరిధిలో ఉన్న వస్త్రపుకాలనీ 7వ లైన్ వీధిలో నివాసం ఉంటున్న వారణాసి శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి సుమారుగా 300 కేజీలు వరకు అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని సమాచారం మేరకు తనిఖీ చేసి పట్టుకున్నట్లు సివిల్ సప్లయి డిటి చిరంజీవిరావు చెప్పడం జరిగింది. అతనిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. పట్టుబడిన బియ్యం ఖరీదు సుమారుగా 10,500 రూపాయలు ఉంటాయని వెల్లడించారు. ఈ బియ్యాన్ని ఎంఎల్‌స్ పాయింట్లకు తరలిస్తున్నట్లు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చూపిన రేగిడి అక్షిత




**రాజాం, మే 6 ప్రభాతవార్త :**
పదో తరగతి ఫలితాల్లో రాజాం ప్రభుత్వ పాఠశాలలో చదివిన రేగిడి అక్షిత 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె ఒక నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక అయినప్పటికీ ఎంతో కష్టపడి ఈ మార్కులు సాధించినందుకు పాఠశాల ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆ అమ్మాయి విజయానికి కారుకులైన ట్యూషన్ మాస్టర్ రాముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# పొదుపు సంఘాల్లో లేని మహిళలను విధిగా చేర్పించాలి



**గరుగుబిల్లి, మే 6 ప్రభాతవార్త :**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇంతవరకు మహిళా సంఘాల్లో లేని మహిళలను విధిగా సంఘాల్లో చేర్పించాలని లేదా కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలనిమండల వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు. ఈ విషయంలో ఇటు వైయస్సార్ క్రాంతిపదం అధికారులు అటు గ్రామపంచాయతీల్లోని వివోఏలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉందని ఈ సందర్భంగా ఏపీఎం అప్పలనాయుడు దిశా నిర్దేశ్ణ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఇంతవరకు గ్రూపులలో లేని వారిని గ్రూపుల్లో చేర్పించడం, నిలిచిపోయిన సంఘాలను పునరుద్ధరించడం తదితర అంశాలపై మండల పరిధిలోని వివోఏలు, వైయస్సార్ కాంతిపదం అధికారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పొదుపు సంఘాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో వివోఏలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ క్రాంతి పదం సీసీలు చందాన తిరుపతిరావు బొంగు రామినాయుడు, చింతాడ ప్రసాద్, వి.లక్ష్మణరావు, అలజంగి కృష్ణ, కొప్పర రమేష్ విఓఏలు, గొట్టాపు జ్యోతి, గంటేడ స్వాతి, బొబ్బిలి జ్యోతి, ఇజ్జురోతు గౌరీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మండల అధికారులు సఖి గ్రూప్ సభ్యులతో

# ప్రత్యేక అధికారిని సమీక్ష సమావేశం



**లక్కవరపుకోట, మే 6 ప్రభాతవార్త :**
మండలం లోని సఖి గ్రూఫ్‌ల పని తీరుపై ఎల్ కోట మండల ప్రత్యేక అధి కారిని శారదాదేవి అద్వర్యంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు గ్రామా లలో కౌమార దశ బాలికలు శరీరక సుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుంటు న్నది లేనిది ప్రత్యేక అధికారిని అడిగి తెలుసుకున్నారు అలాగే బాలిక ల సంరక్షణ పట్ల ఎప్పటికప్పుడు సఖి గ్రూప్ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి అని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా బాలికల్లో అవగాహన పెంచాలి అని ఆమె సకి గ్రూప్ సబ్యులకు సూచించారు బాల్య వివాహాలు నివారణ కౌమార దశ బాలికలు విద్య అభివృ ద్ధి కి సహకారము అందించాలి అన్నారు ఆ లాగే మండలం లోని అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పై చర్చించారు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేసేలా చూడాలని శారదాదేవి అధికారులకు సూచించారు మళ్లి వచ్చే సమావేశం లో ప్రగతి కనిపించాలి అని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు తహసీల్దార్ రామకృష్ణ, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సదస్సును విజయవంతం చేయాలి

### – రాష్ట్ర ప్రధానకార్యదర్శి దామోదర రావు విజ్ఞప్తి

**విజయనగరం కార్పొరేషన్, మే 6 ప్రభాతవార్త :**
ఏపిజెఏసి అమరావతి రాష్ట్రకమిటి పిలుపు మేరకు గత 59 రోజులుగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మూడవదశ కార్యచరణలో మొదటి ప్రాంతీయ ఉద్యోగుల సదస్సును శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో ఈనెల 9వతేదీన జరుగుతుంది. ఈ సదస్సుకు విజయనగరం, పార్వతీపురం మణ్యం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఉద్యోగ, ఉపాధ్యయ, కార్మిక, రిటైర్డు,కాంట్రాక్టు , ఔట్ సోర్శింగు ఉద్యోగులంతా వేలాదిగా పాల్గొంటారు. ఈ సదస్సులో ఆర్టీసి ఉద్యోగులు కూడా ఈ మూడు జిల్లాలకు చెందిన 9 డిపోల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఆర్టీసి ఉద్యోగులకు విలీనం అనంతరం కోల్పోయిన సౌకర్యాలు సాధించు కునేందుకు,లీవ్ ఎన్ క్యాష్ మెంట్, కొత్త డిఎ అమలు చేసుకునేందుకు ఓల్డు పెన్షన్ సాధించుకునేందుకు ఈ ఉద్యమంలో భాగస్వాములై సదస్సులో పాల్గొనాలని ఏపిపిటిడి (ఆర్టిసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రప్రధానకార్యదర్శి, ఏపిజెఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు పిలుపు నిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా ఏపిజెఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుతో పాటు జెఏసిలో అనుబంధ సంఘాలుగా ఉన్న 100 సంఘాల రాష్ట్ర కమిటి అధ్యక్ష,కార్యదర్శులు, టీచర్సు సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొంటారని దామోదరరావు తెలిపారు. అన్ని డిపో,గ్యారేజ్ కమిటి నాయకులు, ఆర్టీసి ఉద్యోగులంతా అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం దామోదరరావు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం



**బొబ్బిలి, మే 6 ప్రభాతవార్త :**
బొబ్బిలి శ్రీచైతన్య విద్యార్థులు 600 వందలకు 592 మార్కులు సాధించి బి దీక్షిత విజయ కేతనం మోగించారని ప్రిన్సిపాల్ మురళీధర్ తెలియజేసారు.శనివారం స్థానిక చర్చి సెంటర్‌లో వద్ద ఉన్న శ్రీచైతన్య విద్యార్థులు 600 మార్కులుకు గాను కర్రోతు రిషీత్‌నాయుడు 591మార్కులు సాదించారని అన్నారు. ఈ విజయానికి మా పాఠశాల ఉపాధ్యాయులు నిరంతర కృషియే అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేర్ తదితరులు పాల్గొన్నారు.

# 18 నుంచి దేవస్థానం భూముల సాగు హక్కు వేలం



**నెల్లిమర్ల, మే 6 ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్తానం భూములకు సంబంధించి సాగు హక్కులు పొందేందుకు ఈ నెల 18 నుంచి 31 వరకు ఆయా గ్రామాల్లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థానం ఇఓ బిహెచ్‌విఎస్ఎన్ కిషోర్‌కుమార్ చెప్పారు. ఈ నెల 18న సీతారామునిపేటలోనూ, 23న తంగుడుబిల్లిలోనూ, 26న దన్నానపేటలోనూ,31న రామ తీర్థంలోనూ ఈ వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు. దేవదాయ శాఖ అధికారులతోపాటు దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఈ వేలం జరుగుతుందని అన్నారు. ఆసక్తి దారులు ఈ వేలం నకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు రామతీర్థంలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# సత్తా చాటిన సాయినికేతన్ హైస్కూల్ విద్యార్థులు



**గరుగుబిల్లి, మే 6 ప్రభాతవార్త :**
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి శనివారం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని శ్రీ సాయినికేతన్ హై స్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా గరుగుబిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు సంబంధించి 89%మేర విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి నికేతన్ హై స్కూల్ నుంచి 11 మంది విద్యార్థులు పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రొంపిల్లి. ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ మేరకు అల్లు.మాధురికి577 మార్కులు, ద్వారపురెడ్డి రమ్యకు 535,తుమ్మగుంట. శివకు 522,మార్కులు వచ్చాయని పేర్కొన్నారు.ఈ మేరకుమండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన అల్లు.మాధురికి పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు పెద్దిరెడ్డి శ్రీనివాసరావునాయుడు, పక్కి.సదాశివరావు, పెద్దింటి.శ్రీధర్, చిగురువలస.లీలాప్రసాద్ లు అభినందించారు.అదేవిధంగా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 71 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎనిమిది మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎల్. పాత్రుడు,ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్రలు తెలిపారు. అదేవిధంగా బాణాలు వర్షితకు 561 మార్కులు, వావిలిపల్లి అభిషేక్ కు 561 మార్కులు వచ్చాయని తెలిపారు.ఉల్లి భద్ర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పొడుగు.పూజిత 562 మార్కులు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రి.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా పూజితను గ్రామపంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి అభినందించారు.

# వెలుగు సీసీలకు విఓఏలకు శిక్షణ కార్యక్రమం



**పార్వతీపురం, మే 6 ప్రభాతవార్త :**
స్థానిక వై.ఎస్.ఆర్ క్రాంతిపథం మండల సమాఖ్య కార్యాలయంలో మినిస్టర్ ఆఫ్ రూరల్ డెవలపిమెంట్ సెర్ప్ ద్వారా లోకొష్ యాప్‌పై మండల పరిధిలో సీసీలకు, విఓఏలకు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి వై.ఎస్ఆర్ క్రాంతి పదం ఏపిడి వై.సత్యం నాయుడు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ప్రాజెక్ట్ లోనికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన ద్వారా ఏర్పాటు చేసిన సంఘాలను లో విలీనం చేయుటకు యాప్ ద్వారా ఈ యొక్క చిన్న సంఘాల యొక్క సమగ్ర సమాచారం పూర్తిగా ఆప్ లోడ్ చేయుటకు ఆదేశించారు. అలాగే ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ బ్యాంకు ద్వారా నైపుణ్యఅబివృద్ధి శిక్షణను ఆసక్తి ఉన్న మహిళా సంఘ సభ్యులు వినియోగించేలా గ్రామ స్థాయిలో విఓఎలు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏపియం పి.సురేష్ మాట్లాడుతూ సంఘ సభ్యుల సమాచారం నమోదు చేసినప్పుడు సరైన పూర్తి సమాచారం నమోదు చేయాలని తెలిపారు. ఈ శిక్షణ లో మేనేజర్ రమణ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న మహిళా సంఘ సభ్యులకు వారి గ్రామాల్లోనే శిక్షణా కార్యక్రమం నిర్వహించి వసతి మరియు భోజన సదుపాయాలు కల్పించి సర్టిఫికేట్‌తో పాటు బ్యాంకు రూణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి వై.జగదీశ్వరి సీసీలు, విఓఎలు హాజరయ్యారు.

# బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షునిగా 'గదుల' కొనసాగింపు




**విజయనగరం కలెక్టరేట్, మే 6 ప్రభాతవార్త :**
జాతీయ బీసీ సంక్షేమ సంఘ విజయనగరం జిల్లా అధ్యక్షునిగా గదుల వెంకటరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని ఆయన నాయకత్వంలో జిల్లా కార్యవర్గం పనిచేస్తుందని ఆ సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ నెల ఐదో తేదీన రాజమహేంద్రవరంలో 26జిల్లాల నాయకులతో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర అధ్యక్షునిగా లాకా వెంగళరావు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముదిలి నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చోడి ఆదినారాయణ,యువజన నాయకునిగా పట్నాల వెంకటేష్,మజ్జి ఆదినారాయణ తదితరులకు నియామక పత్రాలను అందజేసారు. జిల్లాలో బీసీలను బలోపేతం చేసి రాజకీయాధికారం దిశగా మలచడ జరుగుతుందని కృష్ణయ్య ఆదేశాల మేరకు పని చేస్తామన్నారు.

# జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### – ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ కరణం



**వంగర, మే 6 (ప్రభాత వార్త) :**
జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయనని ఎంపీపీ యు .సురేష్ ముఖర్జీ, జడ్పిటిసి ప్రతినిధి కరణం. సుదర్శనరావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో హౌసింగ్ ఈఇ గౌరీశంకరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉత్తరావల్లి. సురేష్ ముఖర్జీ. జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ మండలంలో 2022 2023 సంవత్సరానికి గాను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చుటకు గాను జగనన్న ఇల్లు మంజూరు చేయగా అందులో మనలానికి సుమారుగా 1757లో మంజూరు కాగా వాటి పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల సిబ్బంది సమిష్టిగా పనిచేసి పనులు వేగవంతం చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఇఇ. గౌరీశంకర్రావు, తాసిల్దార్ డి. ఐజాక్,ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన సిబ్బందికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పైడితల్లి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం : డిప్యూటీ సీఎం



**సాలూరు, మే 6 ప్రభాతవార్త :**
సాలూరు మండలం మామిడి పంచాయతీ లో ఉన్న పలు గ్రామాలలో వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించగా డిప్యూటీ సీ ఎం పీడిక. రాజన్న దొర పాల్గొన్నారు. ముం దుగా గ్రామ సచివాలయాన్ని ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లగా రాజన్న దొరకు అపూర్వ ఆదరణ, జగనన్న ప్రభుత్వా నికి నిండు మనసుతో ప్రజలు దీవెనలు అందించారు. అలాగే వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదే శాలు ఇచ్చారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రె డ్డిని దీవించాలని ఆయనతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని భరోసా కల్పించారు. ఎంపీడీవో గొల్లపల్లి పార్వ తి వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, దండి. శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

### – జడ్పిటిసి గార తౌడు



**గజపతినగరం, మే 6 (ప్రభాతవార్త) :**
రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి గార తవుడు అన్నారు. శనివారం మండలంలోని తుమ్మికాపల్లి ఆర్బికే కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన కనిపించాలంటే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతు పండించిన పంట దళారీలు పాలు కాకుండా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. కనీస మద్దతుగా ధర 1962 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు తప్పకుండ పాటించాలన్నారు. తేమ శాతం 14% కంటే తక్కువ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లాన త్రినాథ, వ్యవసాయా సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ కర్రీ రామనాయుడు, లెంక గణేష్,గజపతినగరం సంయుక్త సంచాలకులు కె. మహారాజన్ మండల వ్యవసాయధికారి సిహెచ్.ధనలక్ష్మి గజపతినగరం వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వైసీపా హయాంలో ఆకాశాన్నంటుతున్న ధరలు



**భోగాపురం, మే 6 ప్రభాతవార్త :**
వైసిపి ప్రభుత్వ హయాంలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు విమర్శిం చారు. మండలంలోని రామచంద్రపేటను శనివారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడారు. వైసిసి పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని ఓడించి చంద్రబాబును సీఎం చేయాలని ప్రజలు కోరుకుంటున్నార న్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న కల్తీ మద్యం, నాసిరకం మద్యం, ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, పార్టీ నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి, భోగాపురం మండల పార్టీ ఉపాద్యక్షుడు కోలా రామసూరి, ఎంపిటిసి దువ్వ కొత్తయ్య, తెలుగు యువత అధ్యక్షుడు, సరగడ తోగులురెడ్డి, మౌలి, దుక్క రామకొండ పాల్గొన్నారు.

# డాక్టర్ మక్కేన శ్రీనుకి ఎక్స్‌లెన్స్ అవార్డు



**గరివిడి, మే 6 ప్రభాతవార్త :**
గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీనుకి విజయవాడ రోటరీక్లబ్ ఒకేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డుతో సత్కరించింది. డాక్టర్ శ్రీను ఆదర్శవంతమైన సేవలకు గుర్తింపుగా అవార్డు బహూకరించి, దుశ్శాలువతో క్లబ్ ప్రతినిదులు సత్కరించారు. డీన్ శ్రీను వృత్తిపరమైన సేవలు అందించి విద్యార్థుల్లో కొత్త ఆలోచనలకు విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కి పునాది వేసిన ఈయన సేవలు శ్లాఘనీయమని వక్తలు కొనియాడారు. రోటరీ క్లబ్ (విజయవాడ) అధ్యక్షులు డాక్టర్ నాగ రాజు, కార్యదర్శి బి.సీతారాం రెడ్డి తదితరులు డాక్టర్ శ్రీను సేవలను కీర్తించారు. నిబద్ధత, అంకిత భావంతో వృత్తికి న్యాయం చేస్తూ పశువైద్య రంగాన్ని పశువైద్య విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కి అనేక ప్రణాకలు రూపకల్పన చేసిన శ్రీను సేవలను మేదావులు కొనియాడారు. డీన్ శ్రీనుకి అవార్డు లభించడం పట్ల గరివిడి పశువైద్య కళాశాల, వెటర్నరీపాలిటెక్నిక్ కళాశాల ప్రొపెసర్లు, బోదకులు బృందం, కళాశాలల సిబ్బంది హర్షం వ్యక్తం ఏసి అభినందించారు.

# ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో రివ్యూ



**వంగర, మే 6 ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో ఎంపీడీవో వి శ్రీనివాసరావు శనివారం రివ్యూ నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న వేతనదారులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు కూలి గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపట్టాలని, అలాగే కూలి గిట్టుబాటు అయ్యేలా ముందుగానే పని ప్రదేశాల్లో కొలతలు చేపట్టి అప్పజెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని టెంట్లు, మెడికల్ కిట్ వంటి వాటితో పాటు, కూలీలకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఈ మండలం తలగాం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సంగం నాయుడు, ఈసీ, టిఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు తల్లి గుడి పునః ప్రతిష్ట

**గుర్ల, మే 6 ప్రభాతవార్త:**
బంగారు తల్లి గుడి పునః ప్రతిష్ట మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహంచారు. ఆదివారం విగ్రహాలు ఏర్పాటుకు ముందు ముర్రాటకు గ్రామంలో మహిళలు బారీ ఎత్తున గ్రామంలో ఉన్న రామాయలయానికి చేరుకొని కళశానికి పూజించి తరువాత అమ్మవారిని చల్లపరిచెందుకు మహిళలు బిందులుతో మూర్రాట పట్టుకొని బంగారు తల్లి గుడికి వెళ్ళి అమ్మవారిని చల్లపరిచారు. తరువాత ముత్యాల తల్లి, పైదితల్లమ్మ తల్లిని మహిళలంతా వెళ్లి పూజలు నిర్వహించి దర్శించు కున్నారు. సాంప్రదాయం ప్రకారం పుజారు కుటుంబాలు పూజా కార్యక్రమాలులో పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. ఈ గుడి నిర్మాణ పనులను గ్రామ పెద్దలు, పలువురు భక్తులు చందాలు వేసుకుని పునః ప్రతిష్ట మహోత్సవంకు పాత్రులు అయ్యారు. ఆదివారం విగ్రహాలు ప్రతిష్ట మహోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో టెన్త్ పరీక్ష ఫలితాల్లో బాలికలదే పైచేయి

**గుమ్మలక్ష్మీపురం, మే 6 ప్రభాతవార్త :**
మండలంలోని గత నెల జరిగిన టెన్త్ పబ్లిక్ పరీక్షల భాగంగా శనివారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో మండలంలోని బాలికలే పై చేయి సాధించారు. మండల కేంద్రంలోని భద్రగిరి పిటిజి పాఠశాలకు చెందిన బిడ్డిక అఖిల 559 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా రెండవ స్థానంలో గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సర్లపు దివ్య 558 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. విజయం సాధించిన విద్యార్థులకు స్థానిక ఎంపీడీవో సాల్మన్ రాజ్ తహసిల్దార్ రాములమ్మ, ఎంఈఓ జె.నారాయణస్వామి, ఏటిడబ్ల్యూఓ సురేష్ కుమార్‌తో పాటు ఆయా స్కూల్లో ప్రిన్సిపాల్‌లు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## 92వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

గోపాలపట్నం, మే 6, ప్రభాతవార్త



మహావిశాఖ 92వ వార్డు పరిధి గణేష్‌నగర్, ఇందిరానగర్ ప్రాంతాలలో శనివారం ఎపిఎంఎస్ఎంఇడిసి ఛైర్మెన్ ఆడారి ఆనంద్‌కుమార్ జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావుతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారుగా 450 గడపలను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, జి.ఎ.నాయుడు, త్రినాథ్, అనురాధ, కిషోర్, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడీ సాయిబాబా లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

స్థానిక మహారాణిపేట అంగడిదిబ్బలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యాలయం ఆవరణలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా లక్ష్మి గణపతి ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారరు. ఆలయ అర్చకులు జి జగన్నాధశర్మ ఆలయ కమిటీ అధ్యక్షులు జి సత్యనారాయణ, కార్యదర్శి వై.సత్యనారాయణ, ఉత్సవ కమిఈ అధ్యక్షులు ఒమ్మి కిషోర్‌ల పర్యవేక్షణలో ఉదయం నుంచి శ్రీ షిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, క్షీరాభిషేకాలు, నారికేళ అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, 108బిందెలతో ఘటాభిషేకాలు జరిగాయి. ఈ వేడకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ షిరిడీ సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ప్రసాద వితరణ, మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణి, ఆలయ కమిటీ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ అంటూ మానవత్వం చాటుకుంటున్న ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్

### పెరాసిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి 20వేలు అర్ధిక సహాయం

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



విశాఖలో గత కొన్ని సంవత్సరాలుగా గాజువాక ప్రాంతంలో పెద్ద గంట్యాడ లో ఎండ ప్రదీప్ జీవనం కొనసాగిస్తున్నారు. పేదరికంతో ఎన్నో కష్టాల్ని ఎదుర్కోంటూ కూటి కోసం కోటి విద్యలు అన్నట్టు గవర్నమెంట్ ఉద్యోగం నిమిత్తం ఎస్ఎస్‌సి ఎక్సమ్ రాయడానికి వెళ్ళిన ఎండ ప్రదీప్ ట్రెన్ ఆక్సిడెంట్ లో తిరిగిరాని లోకాలకకు పయనం అయినారు. ప్రదీప్ తల్లి తన చిన్నతనంలోనే చనిపోవడం, తన తండ్రి గత పది సంవత్సరాల నుంచి పెరాలసిస్ తో బాధపడుతున్నారు. చెల్లి డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది. కుటుంబ బాధ్యతలు మోస్తూ ఉన్న కొడుకు మరణిచడంతో తండ్రి మానసికంగా కృంగి పోయి కుటుంబం దీన పరిస్థితుల్లో ఉన్నట్ట ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ 20వేల రూపాయలను ఈ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ అసోసియేషన్ కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు, ప్రజల మనసులో తమ ఉనికిని చాటుకుంటున్న ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామని అసోసియేషన్ ప్రెసిడెంట్ బాల తెలిపారు. ఈ కార్యక్రమంలో 73వ వార్డు జనసేన ఇంచార్జి రౌతు గోవింద్, అప్పలరాజు, గంగవరం రాజు, గల్లా వంశీ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అనకాపల్లి జిల్లాకు చెందిన ఆర్మీ జవాన్ దుర్మరణం

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

పెళ్లై రెండు నెలలు గడవక ముందే ఆయన మృతి చెందడంతో కుటుంబమంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మరోవైపు గుంటూరు జిల్లాలో పిడుగుపాటుకు గురై ఓ మహిళ మృతి చెందింది. అనకాపల్లి జిల్లాలో ఓ విషాదకర ఘటన చోటు చేసుకుంది జిల్లాలోని చీడికాడ మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన ఓ ఆర్మీ జవాన్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే జిల్లాలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన మధుమంతి మహేశ్ అనే వ్యక్తి ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పంజాబ్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన డ్యూటీలో భాగంగా తోటి ఆర్మీ ఉద్యోగులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఈ క్రమంలో ప్రత్యేక వాహనంలో తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ట్రాఫిక్ అధికంగా ఉంది. దీంతో ఆయన వాహనం దిగి ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా అధిక వేగంతో ప్రయాణిస్తున్న ఓ బైక్ మహేశ్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన మహేశ్‌ను తోటి ఆర్మీ ఉద్యోగులు సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మహేష్ మృతి చెందిన సమాచారాన్ని ఆర్మీ ఉన్నత అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. మహేష్‌కు ఇటీవలే వివాహమైంది మాకవరపాలెం మండలానికి చెందిన యువతితో ఈ ఏడాది ఫిబ్రవరి 22వ తేదీన వివాహం జరిగింది. వివాహమైన తర్వాత నెల రోజుల పాటు మహేష్ గ్రామంలోనే ఉన్నారు. సెలవుల అనంతరం ఇటీవలే మహేశ్ రక్షణ రంగంలో విధి నిర్వహణకు వెళ్లారు. వివాహమై రెండు నెలలు కాకుండానే మహేశ్‌ను బైక్ రూపంలో మృత్యువు కబళించింది. పారాణి ఆరకముందే ఆ ఇంటి దీపం ఆరిపోయింది మహేష్ మృతితో ఆయన భార్య తల్లి కన్నీటిపర్యంతమయ్యారు. దీంతో ఆ గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం మధ్యాహ్నం మహేష్ పార్థివ దేహం ఆయన గ్రామానికి చేరే అవకాశం ఉంది.

## త్వరలో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-2

ఆరిలోవ, మే 6, ప్రభాతవార్త




ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ వారు ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-2 త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. 2022లో నిర్వహించిన అత్యంత ప్రజాదరణ పొందిన టీ-20 క్రికెట్ లీగ్ భారీగా అభిమానుల ప్రోత్సాహాన్ని పొందిందని, అదే ప్రేరణతో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారు ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్ – 2 త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి గోపినాధ్ మాట్లాడుతూ గత ఏడాది మొదటి ఎడిషన్‌లో ఆరు టీములు పాల్గొంటే ఈ సారి రెండవ ఎడిషన్ నందు మరొక టీము అదనంగా చేరి మొత్తం ఏడు టీములు పాల్గొవటం మాకు ఎంతో ఉత్సాహాన్ని అందించినట్లు సభ్యులు తెలిపారు. రాష్ట్ర నలుమూలలు నుండి క్రికెట్ క్రీడాకారులందరు వివిధ నగరాలకు మరియు జోన్లకు ప్రాతినిధ్యంవహిస్తూ ఒకే ప్రదేశంలో కలవడం క్రికెట్ పట్ల అభిరుచి కలిగి తమ క్రికెట్ నైపుణ్యతలను ప్రదర్శించుటకు మరియు జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా పోటీ పడేందుకు ఈ లీగ్ వేదిక ఎంతో సహకరిస్తుందన్నారు. ఈ టోర్నిలో 21 మ్యాచ్‌లు జరిగుతాయని, ప్రతి టీమ్ ఒకదానితో మరొకటి చొప్పున మొత్తం ఆరు మ్యాచ్‌లను ఆడుతుందని, టాప్ నాలుగు జట్టులో రెండు జట్లు గ్రాండ్ ఫినాలేకు చేరుతాయని, ఈ మ్యాచ్‌లు విశాఖపట్నం, కడప స్టేడియల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మ్యాచ్‌లు జాతీయ స్పోర్ట్స్ చానల్స్ ప్రసారం కానున్నట్లు తెలిపారు.

## వైసీపీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, మే 6, ప్రభాతవార్త



వైసీపీ పాలనకు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. శనివారం 69వ వార్డు వైసీపీ ఇంచార్జి బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో తుంగ్లాం సచివాలయం పరిధిలో గడపగపడకు వైసీపీ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా నాగిరెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఇచ్చే పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు కాకి అప్పలరెడ్డి, అంగ బాబురావు, గిడుతూరి పోలరాజు, సామోజి అప్పలాచారి, బొడ్డు శ్రీరాములు, మల్ల కుమార్, వాకాడ అప్పలరెడ్డి, వాకాడ రాము, వాకాడ రామిరెడ్డి, కొల్లి వినోధ్‌రెడ్డి, కాకి ఉదయ్‌కుమార్‌రెడ్డి, వాకాడ శ్రీనివాసరెడ్డి, జీరు క్రాంతికుమార్, గొందేశి రవి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మునగపాక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



మునగపాక మండలం మునగపాక సచివాలయం -1 పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎలమంచిలి ఎమె ్మల్యే యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ), రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడపగడపకి తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ ప్రజలను అర్హత ఉండి ఇళ్ల స్థలాలు గాని ఇళ్ల స్కీమ్ గాని సంక్షేమ పథకాలు గాని రాలేదు అన్నవారికి తక్షణమే వారికి ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ప్రభుత్వాధికారులను ఆదేశించారు. ఈసమయంలో పిల్ల సింహాద్రి టిబి వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. నాయకుల ద్వారా ఎమె ్మల్యే వారి కుటుంబానికి పదివేల రూపాయలు కండవల్లి లక్ష్మి ఆర్థికంగా కడు పేదరికంలో వుండ ఇతమ సొంత ఇల్లు పూర్తి స్థాయిలో నిర్మించుకోలేక ఇబ్బదలు పడుతున్న విసయంనాయకులు ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి ఎమ్మెల్యే 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడమైంది. ఈ కార్యక్రమంలో మునగపాక అచ్యుతాపురం, రాంబిల్లి, మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరాయ విద్యుత్తే ఈపీడిసిఎల్ లక్ష్యం

### ఏపీఈపిడిసిఎల్ సీఎండి ఇమ్మడి పృధ్వీతేజ్

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్‌ను సరఫరాల చేయాలని ఏపీఈపీడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృధ్వీతేజ్ సంస్థ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం లోని ఏపీఈపీడీసిఎల్ కార్పొరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయన సంస్థ పరిధిలోని ఐదు సర్కిళ్లకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సీఎండి పృధ్వీతేజ్ సంస్థ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సత్వర సేవలను అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలను



మెరుగుపరచుకునేందుకు ప్రణాళిక బద్ధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అదేశించారు. ఫీడర్ వారీగా విద్యుత్ అంతరాయాలను సమీక్షించి వాటిని తగ్గించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. వినియోగదారులకు నిర్ధేశింత ప్రామాణిక సమయంలో సేవలందించడంలో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వినియోగదారుల సమస్యలకు సంబంధించి సర్కిల్ డివిజన్ స్థాయిలో తరచూ సమీక్షలను నిర్వహించాలని సూచించారు. వినియోగదాఉలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాల చేసేందుకు విదుయత్ ప్రమాధాలను అరికట్టేందుకు విద్యుత్ భద్రత అంశాలపై ఎనర్జీ అసిసెంట్ల కు శిక్షణా కారయక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు తగు చర్యలను సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. లైన్ మెన్లు ఎనర్జీ అసిస్టెంట్లు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా కొంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు అటువంటి సంఘనలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులందరకి సీఎండి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు అదేవిధంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్తు పొదుపు అంశాలపై వినియోగదారులకు కూడా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు పారిశ్రామిక వినియోగదారుల అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాని సూచించారు. విద్యుత్ బకాయిల వసూళ్లకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ఈసమావేశంలో సంస్థ డైరెక్టర్లు బి రమేష్‌ప్రసాద్, డి చంద్రం, ఎవివి సూర్యప్రతాప్, చీఫ్ జనరల్ మేనేజర్లు వి విజయలలిత, డి సుమన్‌కళ్యాణి అచ్చి రవికుమార్, ఓ సింహాద్రి, జె శ్రీనివాసరావు, బి రామచంద్రప్రసాద్, ఎస్ మసిలామణి, ఎం రామకృష్ణ, ఎ వెంకటేశ్వరరావు, ఎం రవీంద్ర జనరల్ మేనేజర్లు ఐదు సర్కిళ్ల ఎస్‌ఈ లు ఈఈలు పాల్గొన్నారు.

## దొడ్డపురెడ్డి అప్పలరాజు సహకారంతో అన్నదానం



గాజువాక, మే 6, ప్రభాతవార్త

షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప దేవాలయ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య స్థిరవార అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం వైసీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొడ్డపురెడ్డి అప్పలరాజు, సన్యాసమ్మ దంపతులు ఆర్థిక సహకారంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ తమ 33వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి సన్నిధిలో గడిపామన్నారు. తనకి అవకాశం రావడం అదృష్టింగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆయన కుమారుడు సాయి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ ఎస్‌పి నాయుడు, పీవీ శేషగిరిరావు, బి.ఫైడిరాజు, వీరారావు, అప్పారావు, శీరంశెట్టి విశ్వేశ్వరరావు, చరపాక నాగార్జునరాజు తదితరులు పాల్గొన్నారు. సుమారు 4వందల మంది భక్తులు అన్నసమారాధనలో ప్రసాదాన్ని స్వీకరించారు.

## కోర్టు మానిటరింగ్ సెల్, జిల్లాలోని అన్ని కోర్టుల కానిస్టేబుల్స్‌కు దిశా నిర్దేశం

### జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ



అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త

సకాలంలో వివిధ కేసుల్లోని సాక్షులను కోర్టులలో ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు చేట్టాలి మెగా లోక్ ఆదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులలో రాజీపడే విధంగా ఇరు పార్టీలకు కౌన్సిలింగ్ చేయాలి అని జిల్లా ఎస్పీ మురళికృష్ణ అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లాలోని వివిధ కోర్టులలో పనిచేస్తున్నకానిస్టేబుల్స్ హెడ్ కానిస్టేబుల్స్ ఏఎస్ఐ, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందితో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూడిఎస్పి,సీఐ, ఎస్సైలకు అప్పగించిన తీవ్రమైన, సాధారణ కేసులు, ముఖ్యమైన కేసలు పురోగతి తెలుసుకొని పోలీస్ స్టేషన్ ఎస్సైలతో కోర్టులు మరియు పిపిలతో అనుసంధానం చేసుకుంటూ సకాలంలో సమన్‌స సర్వ్ చేయడం ఎన్‌బిడబ్ల్యూలు ఎగ్జిక్యూట్ చేయడం సాక్షులకు బ్రీఫింగ్‌చేసి కోర్టులో ప్రవేశపెట్టి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. వివిద కోర్టులలో జరిగే వాదనల వివరాలు ఎప్పటికప్పుడు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరో మరియు కోర్టు మానిటరింగ్ సెల్ అదికారులకు కేసుల సమాచారం తెలియజేయాలన్నారు. ఈనెల 13న మెగా లోక్ఆదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులు రాజీపడే విధంగా ప్రీ లోక్ఆదాలత్ నిర్వహించి ఇరు పక్షాల ను కౌన్సిలింగ్ చేసి రాజీ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్ కేసులలో మెటీరియల్ అబ్జెక్ట్స్ ను కేసు ట్రెల్ కు ముందే ప్రవేశపెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ డి సి ఆర్ బి ఎస్ లక్ష్మణ్‌మూర్తి, సిఎంఎస్ ఎస్సై రమణయ్య జిల్లాలోని అన్ని కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## 2వ జోన్ అభివృద్ధి పనులపై ఆరా తీసిన నగర మేయర్

### జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో మేయర్ సమీక్ష

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త



జోన్-2 లో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి సమీక్షించారు. శనివారం ఆమె రెండో జోన్ పెదగదిలి లో తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, ఉపకార్యనిర్వాహణ ఇంజనీరు వంశీకృష్ణ, సహాయ ఇంజనీర్ అప్పాజీ పైనాపిల్ కాలనీ, 9వ వార్డు నుంచి 13వ వార్డు వరకు ఎస్ఎస్ఆర్ నగర్ ఆరిలోవలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి వార్డులు వారిగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెదగదిలి సాయిబాబా గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల రోడ్లు కాలువు,గేడ్డలు ఆధునీకరణ, అర్బన్ హెల్త్ ప్రైమరి సెంటర్లు, అపోలో హాస్పిటల్ వెనుక ఉన్న స్మశానవాటికి అభివృద్ధి పనులు పార్కుల ఆధునికరణ సీఎస్ఆర్ నిధులతో మడసరిలోవ నర్సరీ పక్కన కళ్యాణ మండపం నిర్మాణము, ముస్లిం సోదరులకు సామాజిక భవనం నిర్మాణం కొండవాళ్లు ప్రాంతంలో నివాసితులకు రక్షణ గోడ నిర్మాణము వాటిపై వివరాఉ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఏఏ ప్రాంతాలో అభివృద్ధి పనుల ఎంతవరకు పూర్తయ్యాయి ఇంకా పనులు ఏ దశలో వున్నాయి అని నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వార్డులో కేటాయించిన నిధులు యొక్క పనులను రెండు నెలల్లో యుద్ధప్రతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు.

## విశాఖ డెయిరీ డిజిఎంకు ఎయు డాక్టరేట్



విశాఖపట్నం, మే 6,ప్రభాతవార్త

విశాఖ డెయిరీ డిజిఎం (ట్రైనింగ్) ఉగ్గిన చిట్లోడికి ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. న్యాయకళాశాల ఆచార్యులు డి.సూర్యప్రకాశరావు పర్యవేక్షణలో రైట్‌టువర్కక అండ్ వర్కర్స్ రైట్స్ విత్‌రిఫరెన్స్ టు లేబర్‌కోడ్స్-2020 ఎ సోషియో లీగల్ స్టడీ అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నుంచి శుక్రవారం డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ఉగ్గిన చిట్టోడుని అభినందించారు. నూతనంగా కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్‌పై ఈ అధ్యయనం చేశారు. అదేవిధంగా విశాఖ డెయిరీలో కార్మిక చట్టాల అమలు, కార్మికుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను తన పరిశోధనలోభాగంగా అధ్యయనం చేశారు. విశాఖ డెయిరీ విజయవంతంగా నిర్వహించడానికి కారణమైన విభిన్న అంశాలను ఈ పరిశోధనలో అధ్యయనం చేయడంపట్ల విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అభినందించారు. విశాఖ డెయిరీ పూర్వ చైర్మన్‌ఆడారి తులసీరావు స్ఫూర్తితో తాను పిహెచ్‌డి చేయడం జరిగిందని ఉగ్గిన చిట్టోడు తెలిపారు.



## పాడ్ కాస్ట్ విడుదల చేసిన డెట్టాల్ బనేగా స్వస్త్ ఇండియా

విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త

ప్రపంచ చేయి పరిశుభ్రతా దినం సంబరం చేయడానికి రెకిట్, ప్రపంచ ప్రముఖ వినియోగదారు హెల్త్ అండ్ హైజీన్ కంపెనీ తమ ఫ్లాగ్ షిప్ కాంపైన్ డెట్టాల్ బనేగా స్వస్త్ ఇండియా ద్వారా భారతదేశపు మొదటి ప్రజారోగ్యం పరిశుభ్రతలకు ప్రాధాన్యతమిచ్చిన పాడ్ కాస్ట్ బనేగా స్వస్త్ ఇండియా స్వస్త్య మంత్రాను ఆరంభించింది. పాడక్ కాస్ట్ యువతరాన్ని నిమగ్నం చేసి మంచి పరిశుభ్రతా అలవాట్లను ఏర్పరిచే సందేశాన్ని వ్యాప్తి చేసే లక్ష్యాన్ని కలిగి ఉంది. స్పాటిపై యాపిల్ పాడ్ కాస్ట్ గూగుల్ పాడ్ కాస్ట్ యూట్యూబ్ వంటి ప్లాట్ ఫాంలలో ప్రేక్షకులు కోసం ఇంగ్లీషు హిందీలలో లభిస్తుంది. వరల్డ్ హ్యాండ్ హైజీన్ డే 2023 తో అనుసంధానమై కలిసికట్టుగా చ్యను పెంచండి జీవితాలను కాపాడండి మీ చేతులనుశుభ్రం చేసుకోండి స్వచ్ఛమైన ఆరోగ్యవంతమైన భారతదేశంగా ఉండగలదు అని తమ జోక్యాలు ద్వారా వినియోగదారులకు అవగాహన కలిగించడానికి దృష్టి కేంద్రీకరించిందనీ ఆసంస్థ ప్రతినిధి వెల్లడించారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రీజనల్ ఆఫీస్, డోర్ నెం.51-1-2/1, ఎమ్.ఆర్.ఓ. ఆఫీసు ఎదురుగా, పాత ఈనాడు జంక్షన్, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530013. ఫోన్ నెంబర్: 0891-2546710, మొబైల్ నెంబర్: 8527672972, ఇ-మెయిల్ ఐడి: cmcrldrovisakhapatnam@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంచనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 25.05.2023న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 25.05.2023, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు**

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 24.05.2023, సా॥ 4.00 గం.ల లోపు

**గోపాలపట్నం బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2520739, 8099194004**

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): (1). M/s పద్మావతి ఎంటర్‌ప్రైజెస్, E 105, పంచవటి టౌన్‌షిప్, అక్కిరెడ్డిపాలెం, బిహెచ్‌పివి పోస్టు, విశాఖపట్నం-530012, (2). శ్రీమతి పొన్నగంటి శిల్ప, భర్త: లేటు పొన్నగంటి శివ నాగరాజు, E 105, పంచవటి టౌన్‌షిప్, అక్కిరెడ్డిపాలెం, బిహెచ్‌పివి పోస్టు, విశాఖపట్నం-530012, (3). మాస్టర్ పొన్నగంటి ఓం సాయిరామ్, తండ్రి: లేటు పొన్నగంటి శివ నాగరాజు, E 105, పంచవటి టౌన్‌షిప్, అక్కిరెడ్డిపాలెం, బిహెచ్‌పివి పోస్టు, విశాఖపట్నం-530012. 4. శ్రీ పొన్నగంటి శశాన్వి, తండ్రి: లేటు పొన్నగంటి శివ నాగరాజు, E 105, పంచవటి టౌన్‌షిప్, అక్కిరెడ్డిపాలెం, బిహెచ్‌పివి పోస్టు, విశాఖపట్నం-530012.

బకాయి మొత్తం: రూ. 6,61,332.66 పై. (అక్షరాల ఆరు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల ముప్పై రెండు రూపాయలు మరియు అరవై ఆరు పైసలు మాత్రమే) + తేది. 31.01.2020 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఐటమ్-ఎ: విశాఖపట్నం, గాజువాక, తుంగ్లం, కుమిలినగర్ లే-అవుట్, షీలా నగర్, ఎస్.నెం. 71/2బి2, ప్లాట్ నెం. 172 నందు పొన్నగంటి శివ నాగరాజు, తండ్రి: వెంకట సుబ్బారావు పేరుసగల 212.50 చ॥గ॥ ఖాళీ రెసిడెన్షియల్ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 173, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 172 భాగం నందు 212.50 చ॥గ॥ విస్తీర్ణం, ఉత్తరం: ప్లాట్ నెం. 159. ఐటమ్-బి: విశాఖపట్నం, గాజువాక, తుంగ్లం, షీలా నగర్, కుమిలినగర్ లే-అవుట్, ఎస్.నెం. 71/2బి2పి, ప్లాట్ నెం. 172 నందు పొన్నగంటి శివ నాగరాజు, తండ్రి: వెంకట సుబ్బారావు పేరుసగల 212.50 చ॥గ॥ ఖాళీ రెసిడెన్షియల్ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 172, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 172 భాగం యొక్క 212.50 చ॥గ॥ విస్తీర్ణం, ఉత్తరం: ప్లాట్ నెం. 159.

రిజర్వు ధర: రూ. 61,20,000/- ధరావత్తు: రూ. 6,12,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

**ఆశీలమెట్ట బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2740464, 91826 55322**

2 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): (1) మెస్సర్స్ శ్రీ నంజన ఎంటర్‌ప్రైజెస్, డోర్ నెం. 49-3-1, మొదటి అంతస్తు, మారుతీ ఆశ్రమం రోడ్డు, లలితా నగర్, అక్కయ్యపాలెం ఏరియా, విశాఖపట్నం. (2) శ్రీ పి. నాగరాజు, డోర్ నెం. 49-3-1, మొదటి అంతస్తు, మారుతీ ఆశ్రమం రోడ్డు, లలితా నగర్, అక్కయ్యపాలెం ఏరియా, విశాఖపట్నం. (3). శ్రీమతి ఎం. నాగమణి, భర్త: శ్రీ పి. నాగరాజు, డోర్ నెం. 49-3-1, మొదటి అంతస్తు, మారుతీ ఆశ్రమం రోడ్డు, లలితా నగర్, అక్కయ్యపాలెం ఏరియా, విశాఖపట్నం. బకాయి మొత్తం: రూ. 20,75,391.61 పై. (అక్షరాల ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల తొంబై ఒక్క రూపాయలు మరియు అరవై ఒక్క పైసలు) + తేది. 01.05.2021 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, జివిఎంసి లిమిట్స్, లక్ష్మీ పురం గ్రామం, (సుజాతనగర్ దగ్గర), గొల్లలవిల్లివాని పాలెం, సర్వే నెం. 93/1, మొత్తం 1029 చదరపు గజాలలో 28.52 చదరపు గజాల అవిభాజ్యపు మరియు అనిర్దేష్ట స్థలంతో "రాఘవేంద్ర రెసిడెన్సీ" నాలుగవ అంతస్తులోని కామన్ ఏరియాలతో కలిపి 1150 చదరపు అడుగులు కలిగిన, డోర్ నెం. 8-101-32 కలిగిన ఫ్లాట్ నెం. 404 పాలకుర్తి నాగరాజు గారికి చెందినది. నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 404కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.403, దక్షిణం: ఈ అపార్టుమెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, పడమర: ఈ అపార్టుమెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, ఉత్తరం: వరండా మరియు ఫ్లాట్ నెం. 405.

రిజర్వు ధర: రూ. 24,60,000/- ధరావత్తు: రూ. 2,46,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

**విశాఖపట్నం-3 బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2567558, 9564734771**

3 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1. శ్రీమతి భోగవరపు కుమారి, ఎల్ఐజి-33, సెక్టార్-6, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-17, 2. శ్రీ భోగవరపు కె.వి.జి ప్రసాద్, ఎల్ఐజి-33, సెక్టార్-6, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-17.

బకాయి మొత్తం: రూ. 5,21,734.61/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మరియు అరవై ఒక్క పైసలు) + తేది. 01.06.2022 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీసు, ఆనందపురం మండలం, గిడిజాల గ్రామ పంచాయితీ, మదుర వేమ గొట్టి పాలెం, ఎస్.నెం 4/పి, 5/పి, 7/పి & 8/పి, ప్లాట్ నెం.126 & 127, ఎల్.పి. నెం. 48/2012, "సువర్ణ కుటీర్" ఫేజ్ III, బి-బ్లాక్ నందు 180 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. స్థలానికి హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్రహరీ గోడ, పడమర: ప్లాట్ నెం. 100 & 101, ఉత్తరం: ప్లాట్ నెం. 125

రిజర్వు ధర: రూ. 13,13,000/- ధరావత్తు: రూ. 1,31,300/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

4 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): (1). తమ్మిశెట్టి సుజాత, ఫ్లాట్ నెం. 221, డి.నెం. 1-58-1, ఇమ్మానుయేలు లూథరన్ చర్చి, సెక్టార్-2, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017, (2). తమ్మిశెట్టి ప్రదీప్ కుమార్, ఫ్లాట్ నెం. 221, డి.నెం. 1-58-1, ఇమ్మానుయేలు లూథరన్ చర్చి, సెక్టార్-2, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017. బకాయి మొత్తం: రూ. 26,39,425.25 /- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు) + తేది. 10.02.2020 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

విశాఖపట్నం జివిఎమ్‌సి పరిధి, పెందుర్తి గ్రామం, మొత్తం 591 చ॥గ॥ విస్తీర్ణంలో 394 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 51.54 చ॥గ॥ లేదా 43.09 చ॥మీ॥ వాటాతో సాయి శివ గంగ ఎన్‌క్లేవ్, 3వ అంతస్తునందు 1125 చ॥అ॥ ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ కారు పార్కింగ్ కలిగిన ఫ్లాట్ నెం. 401 యావత్తు. హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: మెట్లు మరియు లిఫ్ట్, ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్.

రిజర్వు ధర: రూ. 30,92,000/- ధరావత్తు: రూ. 3,09,200/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.

1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.

2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.

3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 03.05.2023, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పదో తరగతిలో మంచి ఫలితాలు సాధన, ఉపాధ్యాయులకు అభినందనలు



నక్కపల్లి, మే 6, ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాలలో మొదటి స్థానం సాధించడం పట్ల, అలాగే రాష్ట్రంలో ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు యుటిఎఫ్ రాష్ట్రకమిటీ అభినందనలు తెలియజేస్తుందని యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలో యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 87.4% ఉత్తీర్ణతతో పార్వతీపురం జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదని, కానీ ఈ జిల్లా ఉపాధ్యాయులు విద్యార్థులకు సరిగ్గా చదువు చెప్పడం లేదనే కారణంతో జిల్లా విద్యా శాఖధికారిణి, అధికారులను, ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారని తెలిపారు. ఉపాధ్యాయులు, అధికారుల సమిష్టి కృషితో ఈ విజయం సాధించడం జరిగిందని తెలిపారు. పార్వతీపురం జిల్లాతోపాటు మిగిలిన జిల్లాలు 10వ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయడం వల్లనే 10వ తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధ్యం అయిందని తెలిపారు. ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందనేది వాస్తవం కానీ ఉపాధ్యాయులు సరిగ్గా బోధించడం లేదని, సమాజంలో చులకన భావన ఏర్పర్చడం వల్ల ప్రభుత్వ విద్యారంగానికి నష్టమనే విషయం ప్రభుత్వం, విద్యాశాఖాధికారులు గమనించాలని కోరారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులను కించపర్చకుండా ప్రోత్సాహం అందజేస్తే ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు అందుతుందనే విషయం అర్థం చేసుకోవాలని కోరారు. 10వ తరగతి పరీక్ష ఫలితాలను దృష్టిలో పెట్టుకుని గతకాలంలో విద్యాశాఖాధికారులు సందర్శన సందర్భంగా సస్పెండ్ చేసిన పార్వతీపురం డిఈఓతో పాటు, అధికారులు, ఉపాధ్యాయులకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. యూటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.మురళి మోహన్, రెడ్డి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిని కలిసిన తోట



నక్కపల్లి, మే 6, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య ప్రభుత్వ మాజీ సలహాదారులు, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్ర రావు బిజెపి రాష్ట్ర నేత మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ రాజమండ్రిలో ఒక కార్యక్రమంలో కలిశారు. ఆ సందర్భంలో తోట నగేష్ కెవిపి తో ఉన్న పరిచయాలు గుర్తు చేసుకున్నారు. ఇదే కాకుండా తోట నగేష్ ఈ మధ్య కాలంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి మాజీ అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ లతోపాటు వైకాపా రీజియన్ కన్వీనర్ టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఇలా పలువురు ప్రముఖులను కలవడంపై రాజకీయాల్లో చర్చ జరుగుతుంది తోట నగేష్ పేరు ఉమ్మడి విశాఖ జిల్లాలో తెలియని వారు ఉండరు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పట్లో జిల్లా మంత్రిగా ఉన్న కొణతాల రామకృష్ణతో కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా కొనసాగారు. జిల్లాలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన తోట నగేష్ ఒక మార్కు కనిపించేది. అటువంటి తోట నగేష్ అటు విశాఖ ఇటు మన్యం అనకాపల్లి జిల్లాలో చర్చ నియాసం అవుతున్నారు. పలు రాజ కీయ పార్టీ నాయకుల్లో తోట నగేష్ భవిష్యత్తులో ఏ పార్టీలో చేరుతారు. పాయకరావుపేట నియోజక వర్గంలో ఏ పార్టీకి పెద్దపేట వేస్తారు అనే చర్చ ఇప్పటినుంచి మొదలైంది. ఇదిలా ఉండగా తోట నగేష్ తోపాటు పలువురు ప్రముఖులు కొద్దిరోజుల క్రితం విశాఖపట్నంలోని ఒక హోటల్లో సమావేశం అయ్యారు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై మాట్లాడుకున్నట్లు అప్పట్లో తెలిసింది ఈ నేపథ్యంలో చర్చి జరిగిన అనంతరం మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ టిడిపిలో చేరడం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కూడా టిడిపిలో చేరుతారని ప్రచారం జరగడం తోట నగేష్ మాత్రం వైకాపా వైపు మొగ్గు చూపుతున్నట్లు తన అనుచరులు చెబుతున్న మాట తోట నగేష్ వైకాపాలో చేరితే అనకాపల్లి జిల్లాలో కాపు సామాజిక వర్గానికి సంబంధించిన ఒక బలమైన నాయకుడు చేరినట్లు అవుతుంది ఎందుకంటే ఇప్పటికే చోడవరంలో ఉన్న ధర్మ శ్రీ ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. మరో వ్యక్తి రాష్ట్ర మంత్రిగా ఉమ్మడి విశాఖ అనకాపల్లి జిల్లా వాసుగా ఉన్నారు. ఇటువంటి నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలో పాయక రావుపేట నియోజకవర్గానికి చెందిన తోట నగేష్ వైకాపాల చేరితే ఆ నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగిరేందుకు అన్ని దారులు సరైనట్లే. తోట నగేష్ నియోజకవర్గంలో తనకంటూ ఒక వర్గం కాదు అన్ని వర్గాల నుంచి మంచి సంబంధాలు కలిగిన వ్యక్తి!! ఆ కోవలోనే ఆయన ఎటు అడుగేస్తే అటు అడుగు లేసే అనుచరుగణం ఉంది. మరి తోట నగేష్ ఈ మధ్యకాలంలో తన కలుస్తున్న తన పాత మిత్రులు బట్టి అటు వైకాపా వెళ్తారా ఇటు బిజెపిలో ఉంటారా లేక టిడిపికి బలమైన కాపు నాయకుడు కావాలను కుంటే నగేష్‌ను టిడిపి గాళం వేస్తుందా.. ఆ గాలంలో నగేష్ పడతారా.. అనేది చర్చనీయాంశం.

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ ఆదర్శ స్కూల్



ఎస్.రాయవరం, మే 6, ప్రభాతవార్త

మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురంలో గల శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ నల్లపరాజు రామరాజు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో భాగంగా వరుసగా మండలంలోని 2,3వ స్థానాలను కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎస్.నాగ సాయి ప్రవీణ్ (586/600) మండలంలో రెండవ ర్యాంకును, టి.ప్రవల్లిక (581/600) మూడవ ర్యాంకును సాధించారని, వీరితో పాటుగా బి.మణికంఠ మనోజ్ (574/600), కె.అంజి (571/600), ఎస్.ప్రమీల (570/600), ఎన్.పూజిత (569/600), వి.నికిత(564/600), ఉత్తమ ప్రతిభ కనబరిచా రని, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ముగిసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాలు

### భారీ అన్న సమారాధన... పలువురుకు సత్కారం





నక్కపల్లి, మే 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లిలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాలు శనివారం మధ్యాహ్నంతో ఘనంగా ముగిశాయి. పది రోజుల పాటు ఎంతో కన్నుల వైభవంగా ఈ సంవత్సరం స్వామివారి ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వహించారు. ముగింపురోజైన శనివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయంలో హెూమం నిర్వహించారు. ఆలయ ఆవరణలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాసరావు, సామాజిక సేవా కార్యకర్తలు ఎన్.ఎన్.శర్మ, జిల్లా కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి మేడేటి శంకర్, జాతీయ గురుభవానీ సంఘం నిర్వాహకులు డి.రాంబాబులను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ ఏడాది ఇంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## పదో తరగతి పరీక్ష ఉత్తీర్ణతలో సత్తా చాటిన కోటవురట్ల విద్యార్థులు



కోటవురట్ల, మే 6, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో పదవ తరగతి పరీక్షలో 467 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 386 మంది ఉత్తీర్ణత సాధించారు. 20081 మంది విద్యార్థులు పరీక్షల్లో విఫలమయ్యారు. మండలం మొత్తం మీద 82.6% ఉత్తీర్ణత సాధించారు. ఇందులో కోటవుట్ల గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు మండలంలో అత్యధిక వ్యక్తిగతమార్కులు సాధించారు.అందులో సింగంపల్లి మౌనిక (600/585) మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానం నాగ హన్సిక (600/575) కైవసం చేసుకుంది. వీరిద్దరూ మండలంలో మొదటి రెండవ స్థానాలు సంపాదించడం పట్ల స్థానిక ఎంఈఓ అప్పారావు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మండలంలో కోటవురట్ల హైస్కూల్ విద్యార్థులు వాసు(600/516) స్కూల్ మొత్తం (74.3%),జల్లూరు హైస్కూల్ విద్యార్థులు గుడివాడ హేమలత(600/565), పాములవాక హై స్కూల్ విద్యార్థులు రెడ్డి పావని(600/540), లోకవరపు భవాని(600/528), వెంకటాపురం హై స్కూల్ విద్యార్థులు మాకిరెడ్డి తులసి(600/539), లాలం భారతి(600/533) మార్కులు సాధించారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా టాపర్‌గా కూనవరం విద్యార్థిని జాత్నవి

### మండలంలో 56శాతం ఉత్తీర్ణత - జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి ప్రశంసలు



కూనవరం, మే 6, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కూనవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని పోసిన జాత్నవి శ్రీనిధి అల్లూరి సీతారామరాజు జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ విద్యార్థిని 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ మేరకు జిల్లా కేంద్రం నుండి సమాచారం అందినట్లు ప్రధానోపాధ్యాయులు బాబురావు వెల్లడించారు. మండలంలో వివిధ పాఠశాలల్లో 364 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 197 మంది ఉత్తీర్ణత సాధించారు. 56శాతం ఉత్తీర్ణత సాధించారు. కూనవరం జిల్లా పరిషత్ హైస్కూ ల్ నందు 33 మంది విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మర్రిగూడెం హైస్కూల్ నందు 42 మంది విద్యార్థులకు గానూ కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఏజిహెచ్ఎస్ నర్సింగ్ పేటలో 68 మంది విద్యా ర్థులకు గానూ 14 మంది ఉత్తీర్ణత సాధిం చారు. ఎ.జి.హెచ్ రెపాకలో 21 మంది విద్యార్థులకు గాను 12 మంది ఉతిర్ణత సాదిం చారు. కోతుల గుట్ట వద్ద వున్న కెజిబివి నందు 41 విద్యార్థులకు గాను 23 మంది ఉతిర్ణత సాధించారు. ఏపి.ఆర్ నుండి 87 మంది విద్యార్థులకు గాను 72 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేటు స్కూల్ విషయా నికి వస్తే మాంటిసోరి పబ్లిక్ స్కులు నందు 27 మంది విద్యార్థులకు గాను 21 మంది విజయసాధన పబ్లిక్ స్కూల్‌లో 35 మంది 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా టాపర్‌గా నిలిచిన జత్నావి శ్రీనిధికి ఉపాధ్యాయులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పదవతరగతి ఫలితాల్లో మండలం మొదటి ర్యాంకును సాధించిన నాగ వైష్ణవి



ఎస్.రాయవరం, మే 6, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో గల వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కి చెందిన విద్యార్థిని కొలగాని నాగవైష్ణవి (588/600) హాల్ టికెట్ నెంబర్. 2306110921, ఎస్.రాయవరం మండల పదవతరగతి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ వెలగా అప్పారావు, కరస్పాండెంట్ బత్తుల శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మొదటి ర్యాంకును మా విద్యార్థిని సాధించడం సంతోషంగా ఉన్నదని, పదవతరగతికి సంబంధించి వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మొత్తం 21 మంది విద్యార్థులు ఉండగా విద్యార్థులందరూ విజయం సాధించి శతశాతం ఉత్తిర్ణత సాధించారని, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియచేస్తున్నామని అన్నారు.

## నాగబాబుకు ఘన స్వాగతం



నక్కపల్లి, మే 6, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు విశాఖపట్నం వస్తున్న సందర్భంగా విమానాశ్రయంలో ఘనంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



నక్కపల్లి, మే 6, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం నక్కపల్లి జూనియర్ కాలేజ్ నందు ఇంటర్‌లో తప్పిపోయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ తరగతులు ప్రిన్సిపాల్, వివిధ సబ్జెక్టుల అధ్యాపకుల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి, ప్రతిరోజు ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ తరగతులను ఎంపీడీఓ దెందుకూరు సీతారామరాజు, ఎంఈఓ డివిడి ప్రసాదులు కలిసి శనివారం పరిశీలించారు.

## డిఏవిలో నూరుశాతం ఉత్తీర్ణత.. వెనకబడ్డ జిల్లా పరిషత్



మోతుగూడెం, మే 6, ప్రభాతవార్త

చింతూరు మండలం మోతుగూడెంలో ఏ.పి.జెన్కో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా డిఏవి పబ్లిక్ స్కూల్లో పదోవ తరగతి పరీక్షా ఫలితాల్లో 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నూటికి నూరు శాతం విజయకేతనం ఎగర వేసి అందరు పాస్ అవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్‌లో నిలిచింది. ప్రథమస్థానంలో వేదాక్షయ 579 మార్కులతో ద్వితీయ స్థానంలో 567 మార్కులు సాయికౌరణ్, శంకర్, తృతీయ స్థానం 566 మార్కులతో వేమగిరి జోషిత్ ప్రేమ్ నిలిచారు. ఎల్.ఎం.సి. చైర్మన్ చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్ ఎస్.ఇ, వెంకటేశ్వరరావు డి.ఇ బాలకృష్ణ ఈఇ బాబురావు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఎం.వి.జియస్ నాయుడుకి, ఉపాధ్యాయులు బృందానికి విద్యార్థులకు అభినంద నలు తెలిపారు. కాగ ప్రభుత్వ జిల్లాపరిషత్ హైస్కూల్ లో 20మంది విద్యార్థులకు 10 మంది మాత్రమే ఉత్తీర్ణులైయ్యారు. అందులో 442 మార్కులతో ఐసురాయ్ విద్యార్ధిని స్కూల్‌టాపర్‌గా ఉత్తీర్ణత సాధించింది. యాభైశాతం ఫలితాల్లో వెనకబడి వుండటం భోదన పనితీరుపై తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## చింతూరు జిల్లా పరిషత్‌లో టాపర్స్



మోతుగూడెం/చింతూరు, మే 6, ప్రభాతవార్త

చింతూరు మండలంలోని చింతూరు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవతరగతి ఫలితాలలో 545 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచిన చింతూరు విద్యార్థిని గొడే హన్సిక, రెండవ స్థానంలో 541 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సీసం జ్యోతిర్మయి, మూడవ స్థానంలో 540 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సుప్రీత. చింతూరు మండలంలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు తుర్రం లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం స్థానిక చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ ఎం.డి జీక్రియా విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు వీరిని సోషల్ మీడియాలో అభినందించారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ..రచ్చబండ కార్యక్రమం



మాడుగుల, మే 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలం గుల్లిపల్లి గ్రామంలో శనివారం జరిగిన ఇదేమి ఖర్మ.... రచ్చబండ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ విధానాల మూలంగా నిరుద్యోగ యువత, రైతులు, దళిత, గిరిజన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పీవీజీ కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాళ్లపల్లి దేముడు, ఎంపీటీసీ కసిరెడ్డి దేముడుబాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాళ్లపల్లి శ్రీరామమూర్తి, తంగేటి శ్రీను,కడుపుట్ల గంగరాజు, చౌడువాడ దేముడు, చౌడువాడ ఎర్రయ్య, బండారు గోవిందా, తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ అగ్రహారంలో గడపగడపకు మన ప్రభుత్వం

### సమస్యలు పరిష్కార వేదిక గడపగడపకు మన ప్రభుత్వం ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, మే 6, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చక్కని వేదికల పని చేస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం చోడవరం నియోజకవర్గం పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం కెపి అగ్రహారంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి రావాలంటే మరల జగనన్న ముఖ్యమంత్రి కావాలని అందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అలాగే గ్రామాలలో మంచినీరు విద్యుత్తు రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతుందని అవసరమైన చోట్ల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. పలువురు ఎమ్మెల్యేని సాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలి

### చౌడువాడ ఆసుపత్రిని సందర్శించిన హెల్త్ కమిషనర్ నివాస్



మాడుగుల, మే 6, ప్రభాతవార్త

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా వైద్యాధికారులు చొరవ తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జై నివాస్ అన్నారు. శనివారం చౌడువాడ పీహెచ్‌సీని జిల్లా కలెక్టర్ రవి సుభాష్‌తో కలసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలు జరుగుతున్న వివిధ పథకాల తీరుతెన్నులను ఆసుపత్రిలో ఓపి వివరాలు పరిశీలించి, ఫార్మసీ గదిని తనిఖీ అలాగే రోగులతోనూ, సిబ్బందితోను మాట్లాడారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని విస్తృతం చేస్తున్నామన్నారు. ఇందుకోసం వైద్యాధికారులను ప్రత్యేకంగా నియమిస్తున్నట్లు తెలిపారు. పీహెచ్సీల్లో అన్ని రకాల మందులు సిద్ధం చేస్తున్నామని రోగులకు నిర్వహిస్తున్న అన్ని రకాల టెస్టు పీహెచ్‌సీలోనే అందుబాటులోకి వచ్చేటట్లు చూస్తున్నామన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రా లను ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా ప్రభుత్వ ఆసు పత్రిలో కూడా తీర్చిదిద్దుతున్న తరుణంలో ప్రజలు ప్రభుత్వ సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ రవి సుభాష్ కూడా పీహెచ్సీలో పరిస్థితులను పరిశీలించి తగు సూచనలు చేశారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ హేమంత్, పిహెచ్సి వైద్యాధికారులు సుబ్రహ్మణ్యం, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం



పద్మనాభం, మే 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం వెంకటాపురం గ్రామంలో ఆదివారం ఆరు గంటలకు శ్రీశ్రీశ్రీ హనుమత్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగునని ఆలయ కమిటీ తెలిపారు. ఆలయ నిర్మాణ దాతలైన పూసర్ల రామస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగునని అనంతరం భారీ అన్న సంతర్పణ జరుగునని ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులైన రేవిడి ఎంపీటీసీ ఎస్ సురప్పుడు స్థానిక రేషన్ డీలర్ కర్రి శ్రీను తెలిపారు.

## ముకుందపురం ఆర్బికేను సందర్శించిన ప్రత్యేక అధికారి నివాస్



మాడుగుల, మే 6, ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి జే.నివాస్ శనివారం సాయంత్రం మాడుగుల మండలం ముకుందపురం రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టితో కలసి సందర్శించిన ఆయన రైతులతో కొద్దిసేపు ముచ్చటించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులకు అవసరమైన మెరు గైన సేవలందిస్తుందని వాటిని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాడి రైతులతో కూడా నివాస్, కలెక్టర్ ముచ్చరించారు. అక్కడే ఉన్న వ్యవసాయ శాఖ సహాయసంచాలకులు పి.మోహన్ రావు, మాడుగుల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావుతో కూడా వారు చర్చించి ఆర్బికే ద్వారా రైతులకు సకాలంలో సేవలు అందిస్తున్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా పుష్పాంజలి సేవ



మాడుగుల, మే 6, ప్రభాతవార్త

మాడుగులలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహెూత్సవంలో భాగంగా శనివారం రాత్రి స్వామివారి పుష్పాంజలి సేవ ఘనంగా జరిగింది. గత నెల 30న ప్రారంభమైన ఈ ఉత్సవాలు పుష్పాంజ సేవతో ముగిశాయి. మాడుగుల చెందిన కరణం వెంకటేశ్వరరావు సోదరులు, కొల్లి వెంకట కృష్ణయ్య సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని పుష్పమాలలు సమర్పించారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రఘునాథచార్యులు, నున్న శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

## జగనన్న బడిబాటలో భాగంగా పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన ఉపాధ్యాయులు



భీమునిపట్నం, మే 6, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి అందరూ కలిసి జగనన్న బడిబాటలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నారు. ఇంకా ఎవరైనా ఐదవ తరగతి వరకు చేరే విద్యార్థులు ఉంటే వారి తల్లిదండ్రులను పాఠశాలకు వచ్చి గాని, ఫోన్ ద్వారా గాని సంప్రదించమని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. నూతనంగా చేరిన విద్యార్థుల యొక్క వివరాలను (ఆధార్ కార్డ్, పుట్టిన తేదీ ధృవపత్రం, రేషన్ కార్డ్ తదితర వివరాలు) తల్లిదండ్రుల ద్వారా సేకరించారు. వారం రోజుల నుండి జగనన్న బడిబాటలో భాగంగా వెంకటేశ్వర మెట్ట, రాజవీధి ఇంటింటికి తిరిగి వెళ్లి బడి ఈడు పిల్లలను తమ పాఠశాలలో చేర్చమని తెలియజేశామని చెప్పారు. ఒకటో తరగతికి ప్రస్తుతం ఆరుగురు విద్యార్థులు, మూడో తరగతికి ఇద్దరు విద్యార్థులు, నాలుగో తరగతికి ఇద్దరు విద్యార్థులు తమ పాఠశాలలో చేరారని తెలియజేశారు. జగనన్న బడిబాట ద్వారా చేరే విద్యార్థులకు పాఠశాల తెరిచిన తర్వాత జగనన్న విద్యా కానుకలు అందజేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలు, అమ్మఒడి వరాలని ప్రధానోపాధ్యాయులు వివరించారు.

## పది ఫలితాల్లో భీమిలి కేజీబివికి శతశాతం ఉత్తీర్ణత

### -హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ గంగా కుమారి



భీమునిపట్నం, మే 6, ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరంలో పదవతరగతి ఫలితాల్లో భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాల యంకి వందకు వందశాతం రావడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. శనివారం విద్యా శాఖమంత్రి బొత్స సత్యన్నారాయణ పదవతరగతి ఫలితాలను విడుదల చేసారు. పదవతరగతి ఫలితాల్లో భీమిలి పాఠశాల విద్యార్థినిలు శతశాతం ఉత్తీర్ణతతో విజయఢంకా మోగించారని ఆమే తెలిపారు. పాఠశాల నుండి 34 మంది విద్యార్థినులు పాల్గొనగా 28 మంది ప్రథమ శ్రేణి, 6 మంది విద్యార్థినులు ద్వితీయ శ్రేణిలో పాస్ అయ్యారని తెలియజేసారు. మొత్తం 600 మార్కులకు గాను 500 మార్కులు దాటిన వారు 9 మంది ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. కనకల జాహ్నవి అనే విద్యార్థినికి 575 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారని అన్నారు. జాహ్నవి ఇద్దరు అక్కలు కూడా ఇదే పాఠశాలలో చదువుకొని పాస్ అయ్యారని తెలియజేసారు. కనకల జాహ్నవి నాన్న వ్యవసాయం చేస్తారని, తల్లి అంగన్వాడీ టీచర్ అని ప్రిన్సిపాల్ తెలియజేసారు. విజయం సాధించిన విద్యార్థినులకు ఆమే శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిదంగా విద్యార్థుల విజయానికి కారణం అయిన సబ్జెక్ట్ టీచర్స్‌ని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం పాఠశాలలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరిదీ అని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలిపారు.

## టెన్త్ ఉత్తీర్ణతలో ప్రభుత్వ పాఠశాలలో పద్మనాభం కేజీబీవీ ప్రథమ స్థానం



పద్మనాభం, మే 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో ఉన్న కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు పద్మనాభం మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలన్నింటి కన్నా 2023 ఎస్ఎస్సి పరీక్షల ఫలితాలలో 568 మార్కులతో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. కే.జస్వంతి అనే విద్యార్థిని 568 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిందని ఈ విద్యార్థిని తర్లువాడ గ్రామానికి చెందినదని తండ్రి కూలి పనులు చేస్తూ జీవిస్తారని తెలిపారు. అదేవిధంగా 36 మంది విద్యార్థులు 2023 ఎస్ఎస్సి పరీక్షలు రాయిగా 36 మంది కూడా పాస్ అయ్యారని వందకు వంద శాతం రిజల్ట్ వచ్చిందని తెలియపరిచారు. మొదటి స్థానం సంపాదించిన కె. జస్వంత్‌కి స్కూల్ సిబ్బంది తోటి విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పద్మనాభం స్టేషన్లో యువకుని అదృశ్యంపై ఫిర్యాదు



పద్మనాభం, మే 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామంలో నివసిస్తున్న గంట్యాడ సీతం నాయుడు గత మూడు నెలల నుండి కనిపించడం లేదని పద్మనాభం స్టేషన్లో యువకుని తల్లి గంట్యాడ సీతమ్మ ఫిర్యాదు ఇచ్చుట జరిగినది. ఫిర్యాదు సారాంశం ఏమనగా, వయసు 33, సంవత్సరములు ఉంటుందని ఛామన ఛాయరంగు, ఐదు అడుగుల ఎత్తు ఉంటాడని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై పద్మనాభ స్టేషన్ వర్గాలు కేసు నమోదు చేసి సిఐ సన్యాసి నాయుడు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పద్మనాభం కేజీబీవీ విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్



పద్మనాభం, మే 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న కేజీబీవీ విద్యార్థిని కే.జస్వంతి 2023 ఎస్ఎస్‌సి పరీక్షల లో 568 మార్కులను మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల కంటే ఎక్కువ మార్కులు సాధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అత్యంత పేదరికం నుండి వచ్చి చదువుపై అత్యంత పట్టుదలతో శ్రద్ధ చూపి నందుకు మరింత ఉత్సాహపరిచేందుకు కలెక్టర్ స్వయంగా విద్యార్థినికి కేకు తినిపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ముఖ్య అధికారులు పద్మనాభం కేజీబీవీ ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ ఏకఛత్రాధిపత్యం!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6:** ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి- 2022-23 ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. 597,597,596,596, 595, 595,595,594(8 మంది),593(10 మంది), 591(27 మంది),590 ఆపైన 89 మంది, 580 ఆపైన 668 మంది, 570 ఆపైన 1460 మంది సాధించారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి. శరణి నారాయణ తెలిపారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో 100కి 100 మార్కులు 598 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. 37 బ్రాంచీలలో 100శాతం పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. ఏటేటా నారాయణ తన ఫలితాలను తానే అధిగమించటం నారాయణకు ఆనవాయితీగా మారిందన్నారు. ఈ ఘన సాధించిన విద్యా సంస్థ ఆంధ్రప్రదేశ్ నారాయణ తప్ప మరొకటి లేదన్నారు. అదే విధంగా గ్రేడ్ పాయింట్ అయినా, మార్కులైనా పదవ తరగతి ఫలితాల్లో నారాయణే నెం.1 అని తెలిపారు. నారాయణ పటిష్ట ప్రణాళికకు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అదే సమయంలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజు వారి సిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓ-స్పార్క్, ఒలింపియాడ్, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘన విజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

## విజయసాయిరెడ్డిని కలిసిన బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ

అగనంపూడి, మే 6, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డిని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతగా పూర్ణానందశర్మ (పూర్ణ) మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి పూర్ణను అభినందించి మాట్లాడుతూ పూర్ణ పార్టీ ప్రారంభం నుంచి నిబద్ధత కల కార్యకర్తగా పార్టీ పటిష్టతకు కృషిచేసారని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేయాని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతంలో మరింత చురుగ్గా పాల్గొనాలని 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపి గెలుపులో శక్తివంచన లేకుండా కృషిచేయాలని మరల జగన్మోహనరెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవడంలో తన వంతు భాధ్యత నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్, ఉత్తరాంధ్ర జెఎసి సమన్వయకర్త హర్షవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో జిల్లాల వారీగా

### బాల-బాలికల హాజరు, ఉత్తీర్ణత, ఉత్తీర్ణత శాతం

జగదాంబ,మే 6,ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం నుంచి బాలురు 5255, బాలికలు5434 మంది మొత్తం 10639 మందిహాజరుకాగా మొత్తం 9350 మది ఉత్తీర్ణులయ్యారు. దీనిలో బాలరశాతం 85.98, బాలికలు 88.92శాతం మొత్తంగా 87.47.శ్రీకాకుళం జిల్లానుంచి బాలబాలికలు మొత్తం 28,724 మంది హాజరుకాగా బాలబాలికలు 24,279 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలురు 82.66శాతం, బాలికలు 86.48 శాతం మొత్తం 84.53శాతం. విశాఖపట్నం జిల్లా నుంచి బాల,బాలికలు మొత్తం 27,447 మంది హాజరుకాగా, వీరిలో బాలురు,11,507, బాలికలు 11185 మొత్తం 22692 , దీనిలో బాలురు80.96, 84.52 మొత్తం 82.68, వైఎస్ఆర్ నుంచి బాలబాలికలు మొత్తం 27097 మందికాగా, వీరిలో బాలురు 10,632,బాలికలు మొత్తం 21524 వీరిలో బాలుర శాతం77.47, బాలికల శాతం 81.55 మొత్తం 79.43 ఉత్తీర్ణతా శాతం, అనకాపల్లి బాలురు 11199, బాలికలు10952, మొత్తం22151, ఉత్తీర్ణులైన బాలురు 8320, 8901 మొత్తం 17,221,ఉత్తీర్ణతా శాతం బాలురు 74.29, 81.27 బాలికలు మొత్తం శాతం 77.74.గుంటూరు 13681 బాలురు, బాలికలు 12524, మొత్తం 26205 మంది హాజరుకాగా, వీరిలో బాలురు 10253, బాలికలు 10030 మొత్తం20283 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలురశాతం 74.94, బాలికలు80.09, మొత్తం శాతం 77.40, విజయనగరం 12242 బాలురు, బాలికలు 11798 వీరిలో ఉత్తీర్ణలయినవారు బాలికలు 9285, బాలికలు మొత్తం 18430, వీరిలో బాలురు 74.70, బాలికలు 78.70 మొత్తం ఉత్తీర్ణతాశాతం 76.66, తిరుపతి మొత్తం హాజరైన బాలబాలికలు26388, బాలురు 10139, ఉత్తీర్ణులయినవారు మొత్తం 19976 ఉత్తీర్ణతాశాతం 75.70, పొట్టిశ్రీరాములు నెల్లూరు బాల బాలికలు మొత్తం 27067 మొత్తం ఉత్తీర్ణులైన బాలబాలికలు 20466, మొత్తం 75,61 శాతం, బాపట్ల బాలబాలికలు మొత్తం16621, ఉతీర్ణులైన బాలబాలికలు 12517, మొత్తం ఉత్తీర్ణతాశాతం75.31, కృష్ణ జిల్లా మొత్తం బాలబాలికలు 19670, ఉత్తీర్ణులైన వారు 14688, మొత్తం ఉత్తీర్ణతాశాతం 74.67.ప్రకాశం జిల్లా హాజరైన బాలబాలికలు మొత్తం 19670, ఉత్తీర్ణులైన వారు21177, మొత్తం శాతం 73.14, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా బాలబాలికలు మొత్తం18936, ఉత్తీర్ణులైన వారు 13915,మొత్తం బాలబాలకల శాతం 73.48, ఎన్టీఆర్ జిల్లా హాజరైన బాలబాలకలు 27,136వీరిలో ఉత్తీర్ణులైన వారు19828 మొత్తం శాతం 73.07గా వివరించారు.

## మండల టాపర్‌గా నిలిచిన గుండుపాల విద్యార్థి

### పది పరీక్షల్లో 86 శాతం ఉత్తీర్ణత

### మండల టాపర్లగా ఎఎల్‌పురం, గుండుపాల విద్యార్థులు

గొలుగొండ మే 6, ప్రభాతవార్త

పదోవతరగతి పరిక్షా ఫలితాల్లో మండలంలో విద్యార్థులు 86శాతం ఉత్తీర్ణత సాదించారు. మెత్తం 8 హైస్కూళ్లు,గురుకుల పాఠశాల,కస్తూభా పాఠశాల,ఒక ప్రవేటు పాఠశాలతో కలిపి 529మంది విధ్యార్థులు పరిక్షలకు హాజరుకాగా 462మంది ఉత్తీర్ణత సాదించారు. వీరితో మండలంలో టాపర్‌గా ఇద్దరు విద్యార్థులకు 561మార్కులు సాగించారు. ఎఎల్ పురం హైస్కూలు నుండి గండేపల్లి రాజ్యలక్ష్మి,గుండుపాల హైస్కూలు నుండి కె నిఖిల్‌బాబు సమాన మార్కులతో మండల టాపర్లగా నిలిచారు. రెండవ స్ధానంలో కోత్తమల్లంపేట,సెంటేయిన్సు స్కూలు ఎఎల్ పురం విద్యార్థులు సాహితి,అప్పన గాయినీ ఇద్దరు సమాన మార్కులు 557 సాగించారు. ఇక్క జోగంపేట హైస్కూల్లో జక్కు యశస్విని 543 మార్కులు సాగించి స్కూలు టాపర్‌గా నిలించింది. అలగే గురుకుల పాఠశాలలో కె ప్రబాస్ నాయుడు 516 మార్కులు సాదించించారని ప్రిన్సిపాల్ రుత్తల రామకృష్ణ తెలిపారు. అలాగే గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. అలాగే చోద్యం పాఠశాలలో దాడిశెట్టి దుర్గాప్రసాద్ 549మార్కులు సాదించగా 31మంది విధ్యార్థులు పరిక్షల్లో పాల్గోనగా 25ంది ఉత్తీర్ణత సాదించాలరని ప్రాధాన ఉపాధ్యాయులు రత్నాజీ తెలిపారు.

## ఇంటర్ సప్లమెంటిరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు

గొలుగొండ మే 6, ప్రభాతవార్త

కృష్ణాదేవిపేట కళాశాలలో ఇంటర్ పరిక్షలు తప్పిన విధ్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను పరిశీలించిన ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజ్. కళాశాలలో ప్రత్యేక తరగతులు ద్వారా పరిక్షలు తప్పిన విధ్యార్ధిని విధ్యార్థులకు మఖ్య అంశాలను భోందించి పరిక్షలకు సిద్దం చేసే విలుగా ఈ తరగతులు ఏర్పాటు చేసారన్నారు. అలాగే ఇంటర్ పరిక్షలు తప్పిన విధ్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని అయన కోరారు. ఉపాధ్యాయులు సమయ పాలనతో విధ్యార్థులకు భోదన చేయాలని అన్నారు. సప్లమెంటిరీ పరిక్షల వరకు ప్రత్యేక తరగతులు కోనసాగుతాయాన్నారు. మెదటి,రెండవ సంవత్సం విధ్యార్థులు పాల్గోవాలన్నారు. ప్రిన్సిపాల్ గంగరాజు,సిబ్బంది పాల్గోన్నారు.

## త్వరతిగతిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలి

### ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజ్

గొలుగొండ మే 6, ప్రభాతవార్త

గొలుగొండ గ్రామం పంచాయితీలో జగనన్న కాలనీలో లబ్ధిదారుకలు కేటాయించిన స్ధలాల్లో ఇంటి నిర్మాణాలు త్వరతగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజ్ అన్నారు. కాలనీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంటి నిర్మాణాలు ప్రస్తుత స్టేజ్‌లపై సమీక్ష నిర్వహించారు. అలాగే ఇప్పటికీ ప్రారంభం కాని ఇంటి నిర్మాణాలు ప్రారంభించే విదంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పనులు ప్రాంరంభించేలా ప్రోత్సహించాలన్నారు. ఇప ్పటికే ప్రారంభించి వివిద దశల్లో ఉన్న నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్దం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఇ మందు,కార్యదర్సి టివి రమణ,హౌసింగ్ సిబ్బంది,టెక్నికల్ సిబ్బంది పాల్గోన్నారు.

## వేసవి విజ్ఞాన తరగతుల గోడ పత్రిక ఆవిష్కర్ణ

గొలుగొండ మే 6, ప్రభాతవార్త

ఈనెల 8వ తేది నుండి గొలుగొండ శాఖ గ్రందాలయంలో ప్రారంభం కానున్న వేసవి విజ్ఞాన తరగతుల శిక్షణా శిభిరం గోడ పత్రిక విష్కరణ కావించారు. తాహాశీల్ధార్ జి అనందరావు,ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజ్,ప్రభుత్వం ధికారులు విధ్యార్థులు కలసి గోడ పత్రికను ద్వారా ప్రచారం ప్రారంభించారు. అలాగే జిల్లా గ్రందాలయ శాఖ అదేశాలతో వేసవిలో విజ్ఞాన విభిరం ఏర్పాటు చేసి అపలు అంశాలపై శిక్షణ,డిబేట్‌తో పాటు రీడింగ్,క్విజ్ వంటి కార్యక్రమాలు ఉంటాయని అధికారి రాజుబాబు తెలిపారు.

## వార్డు కమిటీలను స్థానికులతో ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** అధికారులతో నడిచే ప్రస్తుత వార్డు కార్యా లయాల స్థాపనను నిలిపివేసి వాటి స్థానంలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి తాజాగా మంత్రికి లేఖ రాశారు. ప్రతీ వార్డులో స్థానికులతో వార్డు కమిటీలు వేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందన్నారు. ఇక జిహెచ్ఎంసిలోని ప్రతీ వార్డులో స్థానికులు, మహిళలు, నిష్ణాతులు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో వార్డు కమిటీ నియమించాలని చెప్పారు. వార్డు కమిటీలు జిహెచ్ఎంసికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తాయని, మున్సిపల్ పాలనలో పారదర్శకత, పనుల్లో అవినీతి అరికట్టడం వంటి వాటిని వార్డు కమిటీలు నిర్వహిస్తాయన్నారు. అయితే జిహెచ్ఎంసి ఎన్నికలు జరిగి మూడేళ్లయినా వార్డు కమిటీల నియామకంపై ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దివ్యాంగులకు ట్యాబ్ ట్యాబ్‌లు ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అర్హులైన వారికి వీటిని అందచేయనుంది. ఇందుకు అర్హులైన దివ్యాంగుల జాబితాలను రూపొం దించేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. మరోపక్క సదరన్ క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు సర్టిఫికెట్లను అందచేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అంతేకాకుండా చక్రాల కుర్చీలను పంపిణీ చేయాలని తెలిపింది. పేర్కొంది.

## విశాఖలో భారీ చోరీ

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో మరో సారి దొంగలు భారీ ఎత్తున దొంగతనానికి పాల్పడ్డారు. రెక్కీ నిర్వహించి, కాపు కాసి ఓ వైద్యుడి ఇంటిని కొల్లగొట్టారు. ఈ ఘటన ఏయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే ఎన్‌ఏడీ ప్రాంతంలో ఓ వైద్యుడు తన భార్య, కుమార్తె, అల్లుడితో కలిసి వైష్ణవి అపార్ట్ మెంట్లో ఉంటున్నారు. శుక్రవారం రాత్రి వైద్యుడి భార్య అదే అపార్ట్‌మెంట్లో ఉంటున్న తన బంధువుల ఇంట్లో నిద్రించేందుకు వెళ్లారు. మిగతా అందరూ రాత్రి 2గం.ల వరకూ మేల్కొనే ఉన్నారు. 3నుంచి 5గం.ల మధ్య ఓ వ్యక్తి పిట్టగోడ దూకి వైద్యుడి ఇంటి గ్రిల్ను తొలగించి బెడ్రూంలో ఉన్న కప్బోర్డులోని బంగారం, నగదు, వెండి, వస్తు సామగ్రి దోచుకుపోయాడు. ఎయిర్‌పోర్టు క్రైం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్కులు తక్కువొచ్చాయని విద్యార్థి అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పదవ తరగతి పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని ఓ విద్యార్థి ఇంటి నుండి అదృశ్యమయ్యాడు. పోలీసుల సమాచారం మేరకు పెద వాల్తేరుకు చెందిన వంటాకు జయబాబు(15) ఈ మధ్య పదవ తరగతి పరీక్ష ఫలితాలు రాశాడు. ఈ మేరకు శనివారం ఫలితాలు వెలువడ్డాయి. అయితే జయ బాబుకు మార్కులు తక్కువ రావడంతో మనస్థాపానికి గురైయ్యాడు. సాయం త్రం 4 గంటల సమయంలో ఎవరీ చెప్పకుండా ఇంటి నుండి అదృశ్యమయ్యాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఎంవిపి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్కే బీచ్‌లో గుండెపోటుతో వృద్ధుడు మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ ఆర్కే బీచ్ ఓ గట్టు మీద కూర్చొన్న వృద్ధుడు గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు అన్నదమ్ములు నెల రోజుల క్రితం వ్యాపారం నిమిత్తం విశాఖ వచ్చారు. ఈ మేరకు శనివారం వారిలో పెద్దాయన (75) వాకింగ్ నిమిత్తం ఆర్కే బీచ్‌కు వెళ్ళాడు. హెూటల్ సీ పెరల్ ఎదురుగా ఉన్న గట్టు మీద కూర్చొని ఉన్నట్టుండి ఒక్కసారిగా గుండె పోటుతో కుప్పకూలి మృతి చెందాడు. మృతి చెందిన వృద్ధుడికి గుండె సమస్య బాధపడుతున్నాడని పోలీసులు తెలిపారు. అయితే ఫిర్యాదు లేకపోవడంతో కేసు నమోదు చేయలేదు.

## డిఎస్పీల బదిలీలు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్పీలకు బదిలీలయ్యాయి. ఇటీవల ఒకేసారి 58మంది అధికారులకు స్థానం చలనం కల్పించగా, శనివారం మరో 50మంది డీఎస్పీలను వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తూ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా విశాఖ నగరానికి కొస్తే ట్రాఫిక్ జోన్ -1 ఏసీపీగా ఎం.జన్ మనోహర్, ట్రాఫిక్ జోన్-2 ఏసీపీగా జీ.రాజీవ్ కుమార్, రైల్వే డిఎస్పీగా బి.మోహన్‌రావు, ఏపీఎస్పీ బెటాలియన్ డీఎస్పీగా జి.ఏలీయాసాగర్‌లను నియమించారు. అధికారులు తక్షణమే విధుల్లో చేరాలని, యూనిట్ ఆఫీసర్లు కూడా సంబంధిత వివరాల్ని డీజీపీ కార్యాలయానికి సమర్పించాలని కోరారు.

## బ్రిటీష్ పాలకులకు ఎదురెళ్లి ప్రాణత్యాగం చేసిన అల్లూరి

### పోరాట పటిమపై... అల్లూరి జీవిత విశ్లేషణ

పాడేరు, మే 6, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర పోరాటంలో చిరస్మరణీయుడు అల్లూరి సీతారామరాజు. ఆయన అసలు పేరు శ్రీరామరాజు. వారి తండ్రి వెంకటపతి రాజు, తల్లి సూర్యనారాయణమ్మ. వారి స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లు. 4-7-1897న విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పాండ్రంగిలో జన్మించారు. బ్రిటిష్ నిరంకుశ పాలనలో గిరిజనులు అనుభవిస్తున్న దయనీయ పరిస్థితిని తొలగించి, గిరిజనుల జీవితాలలో వికాస అభ్యుదయాలు కలిగించడానికి రామరాజు మన్యవిప్లవం సాగించారు. సీతారామరాజుకు మొదట ఆశ్రయం కల్పించింది కృష్ణదేవపేటలోని చిటికెల భాస్కరుడు. అక్కడే ఆయన శ్రీరామ విజయనగరం అనే తన తొలి స్థావరాన్ని ఏర్పరచుకొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును అక్కడి నుండి తరలించి పైడిపుట్టలో యాబై ఎకరాల భూమిని, ఎడ్లను ఇచ్చింది. అక్కడ వ్యవసాయం చేస్తూనే తిరుగుబాటు చేయడానికి సరైన సమయం కోసం, బలమైన సందర్భం కోసం రామరాజు ఎదురుచుసాడు. ఆయన హృదయంలో అగ్నిజ్వాలలు, అయన మనస్సులో బడగాగ్నులు, రగులుతోన్న మన్యం.. విప్లవానికి ఎదురుచూసింది. చివరికి 20.08.1922 న పైడిపుట్టలోని భూమిని, ఎడ్లను వదిలిపెట్టి,రామరాజు విప్లవం వైపు సాగిపోయాడు. మే నెల 7 తేదీ భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో చిరస్మరణీయమైన రోజు. ఒక గొప్ప దేశభక్తుడు దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని ధారపోసిన రోజు. దుర్మార్గ బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఒక వీర యువకుడ్ని బ్రిటిష్ పాశవిక శక్తి పొట్టన పెట్టుకున్న రోజు. అమాయకులైన గిరిజనుల కోసం, వారి కనీస హక్కుల కోసం, వారు స్వేచ్ఛ కోసం పోరాడి, బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి నిలచిన అల్లూరి సీతారామరాజును కాల్చి చంపిన రోజుది. సరిగ్గా 99 ఏళ్ల క్రిందట, రాజేంద్రపాలెం (కొయ్యూరు) వద్ద చింత చెట్టుకు కట్టివేసి ఆ వీర యువకుడ్ని కాల్చివేశాడు మేజర్ గుడాల్. కేవలం 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం దేశ స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం జీవితాన్ని గర్వంగా అర్పించిన మహావీరుడే అల్లూరి సీతారామరాజు. ఆ వీరుడ్ని, మహాత్యాగాన్ని బలిదానాన్ని స్మరించడం మనందరి కర్తవ్యం మనందరి బాధ్యత. శ్రీ అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యవిప్లవం చాలా గొప్పది. ఈ విప్లవం భారత స్వాతంత్ర పోరాటంలో మన్యవిప్లవ పాత్ర చాలా ప్రత్యేకమైనది. ఇది సాయుధ పోరాటమే అయినా, గిరిజన వీరుల సౌజన్యం ఈ పోరాటంలో అడుగడుగునా కనిపించింది. ఈ పోరాటం కేవలం దుర్మార్గ విదేశ శక్తులపైనే సాగింది. ఏ పరిస్థితిలో కూడా సోదర భారతీయుల పైన తుపాకీ ఎక్కుపెట్టని పోరాటం... మన్య పోరాటం. అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యవిప్లవం దాదాపుగా రెండున్నర సంవత్సరాల పాటు సాగిన పోరాటం ఇది. భారత స్వాతంత్ర పోరాటంలో సుదీర్ఘకాలం సాగిన సాయుధ పోరాటం మన్యవిప్లవం అనడంలో ఎటువంటి సందేహం లేదు. 1922 జనవరి నుండి 1924 ఆగస్టు దాకా సాగిన పోరాటం ఇది. దీనికే మరొక పేరు మంప పితూరీ. ఈ పోరాటం లండన్ లోని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూడా గజగజలాడించింది. దాదాపుగా ఐదువందల మంది(500) గిరిజన వీరులు ఈ మన్య పోరాటంలో పాల్గొన్నారు. వీరందరిని గొప్ప యోధులుగా తీర్చిదిద్దడంలో సీతారామరాజు చూపిన శ్రద్ధ చాలా గొప్పది. మన్య విప్లవం 22-8-1922న చింతపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి చేయడంతో ఆరంభమైంది. పోలీస్ స్టేషన్ ఆక్రమించి తుపాకులు, తూటాలు తీసుకున్నాడు రామరాజు. 23-8-1922న కృష్ణదేవపేట పోలీస్ స్టేషన్, ఆ మరుసటి రోజు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లను ఆక్రమించి, తుపాకులు, మందు గుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నాడు రామరాజు. మన్య పోరాటంలో మరొక గొప్ప సంఘటన.. కర్కశులైన బ్రిటిష్ మిలటరీ అధికారులు స్కాట్ కవర్ట్, హైటర్ లను అంతం చేయడం. బ్రిటిష్ సామ్రాజ్యంలోని అనేక దేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలను అణిచివేయడంలో పేరుందిన స్కాట్ కవర్ట్, హైటర్‌లు మన్య విప్లవం అణచడానికి విశాఖ జిల్లా వచ్చినప్పుడు 24-9-1922న రామరాజు నాయకత్వంలో మన్య వీరులు వారిని అంతం చేశారు. ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి పెద్ద దెబ్బ. 15-10-1922న అడ్డతీగల పోలీస్ స్టేషన్ 19-10- 1922న చోడవరం పోలీస్ స్టేషన్లను ముందుగానే మొట్టడిస్తానని మిరపకాయ టపా పంపి, వశపరుచుకున్నాడు రామరాజు. అయినా బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును ఏమీ చేయలేకపోయింది.6-11-1922న పెద్దగడ్డపాలెం లో బ్రిటీష్ అధికారి జాన్‌తో జరిగిన పోరాటంలో నలుగురు విప్లవ వీరులు మరణించారు. 7-11-1922న స్వీనీ, కీనీ అనే బ్రిటిష్ మిలటరీ అధికారులతో విప్లవ వీరులకు సాగిన పోరాటంలో ఎనిమిది మంది విప్లవ వీరులు మరణించారు. ఈ లోగా ప్రధాన విప్లవ వీరుడైన గాం మల్లుదొర నడింపాలంలో బ్రిటిష్ అధికారులకు దొరికిపోయాడు. ఇది విప్లవానికి పెద్ద దెబ్బ. విప్లవాన్ని అణచడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో దుర్మార్గం చేసింది గ్రామాల్ని తగలబెట్టింది. గిరిజన పురుషుల్ని, బిడ్డల్ని చిత్రహింసలుకు గురిచేసింది. గిరిజన స్త్రీలను ఎన్నో రకాలుగా అవమానించింది. ఒక్క మాటలో చెప్పాలంటే... ప్రజా జీవితాన్ని నరకం చేసింది. తనకోసం మన్య ప్రజలు పడుతున్న వేదన చూసిన రామరాజు ఎంతో బాధపడ్డాడు. బ్రిటిష్ అధికారులు చేతుల్లో మన్య ప్రజలు అనుభవిస్తున్న చిత్రహింసలకు రాజు హృదయం కరిగిపోయింది. చివరకు తనంతట తానుగానే బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోవాలని నిశ్చయించుకొని, మంప గ్రామంలో మహా పర్వతం మీద వేదనాభరిత హృదయంతో రాత్రి తెల్లవార్లు గడిపాడు. తెల్లవారుఝామునే పర్వతాలు దిగివచ్చి మడుగులో స్నానం చేయబోతున్న రామరాజు గురించిన సమాచారాన్ని పోలీస్ అధికారులకు చేరావేశాడు ఒక ద్రోహి. అంతే నిరాయుధుడైన సీతారామరాజును పట్టి బంధించారు ఇన్‌స్పెక్టర్ ఆళ్వారు నాయుడు, జమేదార్ కుంజమేనన్. పరిస్థితి చేజారిపాయింది. నరాలు చిట్లిపోయేంత ఉత్కంఠ, గుండె బద్దలై పోయేంత ఒత్తిడి. నిరాయుధుడైన సీతారామరాజు చేతులు విరిచి, చింత చెట్టుకు కట్టి కిరాతకంగా కాల్చివేశాడు మేజర్ గుడాల్. 1924వ సంవత్సరం మే 7 వ తేదీ, భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు. జాతి కోసం, నేల కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది. రామరాజు మృతదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి, ఫోటో తీసి, పంచనామా చేసి, తెల్లవారుతుండగానే దహనం చేసింది బ్రిటిష్ ప్రభుత్వం. తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపాయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయ గీతం కొండల్లో, కోనల్లో, అరణ్యాల్లో, గిరిజన జీవితాలలో, జన జ్ఞాపకాలలో నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది. మన్య విప్లవ మహావీరుడు అల్లూరి సీతారామరాజు పాటు మన్య విప్లవంలో పాల్గొని బ్రిటీ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులు ఎందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో, వారందరి జీవిత చరిత్రలు ఎక్కడ ఎవరూ వ్రాయలేదు, సరికదా వారి వివరాలు దొరకడం కూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది. ఆ మయానీయుల్లో కొందరు పేర్లు మాత్రమే ఈనాడు మనకు లభిస్తున్నాయి. పెదవలస గ్రామవాసి కంకిపాటి ఎండు పడాల్, లక్కవరపుకోటకు చెందిన కంకిపాటి కొత్త పడాల్, పెదవలస నివాసి కంకిపాటి ఎండుపడాల్, లక్కవరపు కోటకు చెందిన కంకిపాటి కొత్తపడాల్, పెదవలస నివాసి కంకిపాటి శరభన్న పడాల్, పోతుని మల్లయ్య, సింగన్నపల్లి నివాసి సంకోజిముక్కుడు, గనగర్లపలెంకు చెందిన గొప్ప విలుకాడు గోకిరి ఎర్రేసు, చింతలపూడి వాసి బొంకుల మాదిగాడు, కొయ్యూరులో ఉన్న ముట్టాడు బుడ్డయ్య దొర, గనగర్లపలెంకు చెందిన సుంకర కొండయ్య, శరభన్నపాలెం నుండి బోనంగి పోతరాజు, గూడెం చింతపల్లిలో జన్మించిన మొట్టడం వీరయ్యదొర, గూడెం కొత్త వీధి జర్తా గంటయ్య, పూజారిపాకల నివాసి పూజారి బంగారయ్య వంటి వీరులంలెందరో ఈ పోరాటంలో పాల్గొని ప్రాణాలు అర్పించారు. మరికొందరు జైళ్ళల్లో చిత్రహింసలకు గురయ్యారు.

## భారీగా డిఎస్పీల బదిలీలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో దాదాపు 50మంది డీఎస్పీలను బదిలీలు చేస్తూ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.వీరిలో వెయిటింగ్‌లో ఉన్న 24 మంది డిఎస్పీలను వేరే ్వరు చోట్ల పోస్టింగ్ ఇస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేసారు.బదిలీలతో పాటు పోస్టింగ్ వచ్చిన డీఎస్పీలు తక్షణం విధుల్లో చేరాలని డీజీపీ తన ఆదేశాల్లో స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఇటీవల ఐపీఎస్‌లతో కలిపి సుమారు 85మంది డీ ఎస్పీలను,ఎఎస్పీలను,ఏసీపీలను బదిలీ చేసారు.తాజా ఉత్తర్వుల్లో వారిలో కొందరికి వేరే చోటికి బదిలీ చేసారు. ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌వర్ధన్‌ను మళ్ళీ బదిలీ చేసి దర్శి డీఎస్పీగా నియమించారు.ఒంగోలు డీఎస్పీగా నారాయణస్వామిరెడ్డిని నియమించారు.మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డిడ అబ్లిగేషన్‌గా పేర్కొన్న హరినాథ్‌రెడ్డిని అనంతపురం పీటీసీకి బదిలీ చేసారు.కనిగిరి డిఎస్పీగా రామరాజును నియమించారు.అమలాపురం ఎస్టీపీవోగా అంబికా ప్రసాద్,ఏసీబీ డిఎస్పీగా ఉన్న ఎస్ఆర్‌కె ప్రసాద్‌ను రామచంద్రాపురం ఎస్టీపీవోగా,మార్కాపురం డీఎస్సీ కిశోర్‌కుమార్‌ను రాజమహేంద్రవరం ఈస్ట్ డీఎస్పీగా బదిలీ చేసారు.రామచంద్రాపురం డిఎస్పి అంబికా ప్రసాద్‌ను అమలాపురం,ఏసీబీ డీఎస్పీ టీఎస్ఆర్‌కె ప్రసాద్‌ను రామచంద్రాపుకం,పోలవరం ఎస్‌డిపీవో బి,మహేశ్వరరెడ్డిని తిరిఇ విజయవాడ పశ్చిమ ఎసీపీగా నియమించారు.వెయింటింగ్‌లో వున్న ఎన్,సత్యానందనాన్ని పత్తికొండ ఎస్‌డీపీవోగా నియమించారు.అక్కడి ఎస్‌డిపివోను పోలవరానికి బదిల చేసారు.ఏసీబీ డిఎస్పి ఎన్,నాగరాజును జమ్మలమడుగు బదిలీ చేసారు.కోస్టల్ సెక్యూరిటీ నార్త్ డీఎస్పీ ఆర్.గోవిందరావును విజయనగరం ఎస్‌డిపివోగా బదిలీ చేసారు.అక్కడి డిఎస్పీ ఎన్,కాళీదాస్‌ను కోస్టల్ సెక్యూరిటీ నార్త్‌కి బదిలీ చేసారు.పీటీసీ డిఎస్పీ టి.శ్రీనివాసులను ధర్మవరం ఎస్‌డిపివోగా నియమించారు.వెయింటింగ్‌లో ఉన్న ఈ,శ్రీనివాసులను ఏలూరు పట్టణ ఎస్‌డీపీవోగా నియమించారు.విశాఖ సిటి ట్రాఫిక్ ఏసీపీ సి.శరత్‌కుమార్‌ను తాడేపల్లిగూడెం ఎస్‌డిపివోగా నియమించారు.రాజంపేట ఎస్‌డిపివో జి,శివభాస్కర్‌రెడ్డిని కుప్పం ఎస్‌డిపివోగా నియమించారు.విజయవాడ పశ్చిమ ఎసీపీ బి.జనార్ధనరావును తెనాలి ఎస్‌డీపీగా నియమించారు. వేయింటింగ్‌లో ఉన్న పి.శ్రీధర్‌ను బొబ్బిలి ఎస్‌డిపివోగా.కెవి మహేష్‌ను నరసరావుపేట ఎస్‌డీపీవోగా నియమించారు.వెయిటింగ్‌లో ఉండి పోస్టింగ్‌లు లభించిన మరి కొంతమంది డీఎస్పీల వివరాలు తెలియవలసి ఉంది.

## తడిసిన ధాన్యం తక్షణమే కొనండి

≫పించారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా కోసిన పంట పూర్తిదగా తడిసి,ధాన్యం మొలకెత్తాయని, కోయాల్సిన పంటలు అన్ని నేలవారాయని అన్నారు. ప్రభుత్వం తగినన్ని సంచులు ఇవ్వకుండా ఆర్‌బికె ద్వారా ధాన్యాన్ని మిల్లుకు తరలించమని చెబుతున్నదని,అయితే అక్కడ మిల్లర్లు తేమ శాతం పేరుతో తమ వద్ద వేలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం,అధికారులు పట్టించుకోకపోవడంతో మిల్లర్లు ఇష్టారాజ్యాంగా మారిందని వారు ఆరోపించారు. పంట పూర్తిగా మొలకెత్తడంతో తమ బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన చెందారు.రైతుల భాధలు విన్న చంద్రబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుండి ధాన్యాం కొనుగోలు ప్రారంభించాల్సి ఉన్నదని, ప్రభుత్వం అర్ధంలేని విదానాలతో కాలయాపన చేయడంతో రైతులు వర్షాలు భారీన పడ్డారని ఆయన అన్నారు.ఒక పక్క ధాన్యం నిలువచేసే గోదాములు లేవని,కావాల్సినన్ని గోనె సంచులు లేవని, తడిసి దాన్యాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక మిల్లులకు తరలిస్తే,మిల్లర్లు వేలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నరని అన్నారు.ఇది పూరి ్తగా ప్రభుత్వ వైఫల్యమని,ఇది రైతు దగా ప్రభుత్వం అని,ఈ ప్రభుత్వం రైతుల పట్ల శాపంగా మారిందని ఆరోపించారు.మా పంట మునిగింది పరిహారం ఇవ్వండని రైతులు అడుగుతుంటే తిరిగి రైతులు వద్ద తిరిగి తేమ పేరుతో డబ్బులు కట ్టించుకోవడం ఏంటని ప్రశ్నించారు. తడిసిన దాన్యాన్ని తేమ శాతంతో సంబందం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల ధీన స్దితిని ఆదారంగా చేసుకుని తక్కువ ధరకు కొనగోలు చేస్తున్న,రైతులు నుండి ఎదురు డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం రైతాంగనికి న్యాయం చేయకపోతే రైతాంగం పోరుబాటకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన టిఎస్ఆర్‌జెసి ప్రవేశపరీక్ష

### పరీక్షకు 49,836 మంది హాజరు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్-2023 పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించినట్టు సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 59,340 మంది విద్యార్థులు టీఎస్ ఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 55,232 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోగా.. వారిలో 49,836 మంది పరీక్షకు హాజరైనట్టు రమణకుమార్ తెలిపారు. ఈ యేడాది ఏప్రిల్‌లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు కూడా పరీక్ష రాయడానికి అవకాశం కల్పించినట్టు రమణ కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బంది రాకుండా ప్రశాంతంగా పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. 15 రోజుల్లో టీఎస్ ఆర్‌జేసీ ఫలితాలను విడుదల చేయనున్నట్టు రమణకుమార్ చెప్పారు.

## పన్నుల ఆదాయాన్ని పెంచాలి

- సంక్షేమ పథకాలకు ఇదే ఆధారం
- వాణిజ్య పన్నుల మేధోమథనంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ఆదాయాన్ని పెంచాలని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు సూచించారు. ఇందుకుగాను నిర్ణయించిన లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. గత 2022-23లో 72,564 కోట్ల రూపాయల మేర పన్నుల వసూలు చేసి లక్ష్యాన్ని సాధించడంలో చరిత్ర సృష్టించారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ ఆదాయాన్ని పెంపుదల చేసే విషయమై హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మేధోమధన సదస్సులో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 85,413 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని తెచ్చుకునేందుకు నిర్ధారించిన లక్ష్యాలను అధికమించాలన్నారు. దేశంలోని ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు వ్యయం చేయాల్సి వస్తోందని చెప్పారు. ఈ నిధుల సమీకరణలో వాణిజ్య పన్నులదే సింహాభాగమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవడం అనేది పన్నుల ఆదాయంపైనే ఆధారపడి ఉందన్నారు. మిషన్ భగీరథ, రైతు బంధు, పశువుల అంబులెన్స్, మెడికల్ కాలేజీలు ఇలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికి మోడల్‌గా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రతీ రూపాయి అట్టడుగు వర్గాల కోసం వినియోగించబడుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వివరించారు. కేంద్రం నుండి సెస్ తీసుకోని ఏకైక రాష్ట్రం మందేనని తేల్చిచెప్పారు.

## చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- సినీకార్మికుల సమస్యలు పరిష్కరించండి
- మంత్రి తలసానితో టిఎస్ సినిమా సంఘాల భేటీ

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు హైదరా బాద్‌లో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో శనివారం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, మూర్తి, స్టిల్ ఫొటో గ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్ణేకోట వెంకటేశ్‌తో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయి తాము ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తెలంగాణ కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. తమ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో అనుబంధంగా ఉందన్నారు. అంతేకాకుండా తమకు 22 క్రాఫ్ట్ యూనియన్‌లు సైతం అనుబంధంగా ఉండి దాదాపు 7 వేల మంది సభ్యులను కలిగి ఉన్నట్లు చెప్పారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించారని, అయితే అదే సమయంలో తెలంగాణకు చెందిన తమకు మాత్రం మొడిచెయ్యి చూపి అన్యాయం చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తమకు చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అలాగే తెలంగాణకు చెందిన అన్ని సినిమా యూనియన్ల వారికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. తెలంగాణ సినిమా కార్మికులకు పని కల్పించాలని 2018 సంవత్స రంలో జీవో విడుదలైనా, వివక్షతతో తెలంగాణ సినిమా కార్మికులకు పని చెప్పకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మంత్రి కలిసిన ఈ ప్రతినిధి బృందంలో చిత్ర పరిశ్రమకు చెందిన తెలంగాన సినీ కార్మిక సంఘాల నేతలు పలువురు ఉన్నారు.

# 'ఆదిపురుష్' ట్రైలర్ రిలీజ్ డేట్



2023లో ప్రపంచం అంతా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం ఆదిపురుష్... ఇప్పటికే భారీ అంచనాలు తెచ్చుకున్న ఆదిపురుష్ మూవీ ట్రైలర్ లాంచ్‌కే వేళయింది.. మే 9న గ్లోబల్ ట్రైలర్ లాంచ్‌తోచరిత్ర సృష్టించటానికి సిద్ధంగాఉంది.. ఈ మెగా ట్రైలర్ లాంచ్‌ను ప్రకటిస్తూ ఆదిపురుష్ నుంచి పాన్ఇండియా స్టార్ , ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ మాగ్నమ్ ఓవన్ ఇప్పటికే న్యూయార్క్‌లోని ట్రిబెకా ఫెస్టివల్‌లో అంతర్జాతీయ ప్రీమియర్‌కు సెలక్ట్ కావటం ద్వారా ఓ గొప్ప మైల్‌స్టోన్‌ను సాధించింది.. ఇప్పటికే విడుదలైన ప్రతి గ్లింప్స్ తో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచింది.. ఇక ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల కోసం అద్భుతమైన ట్రైలర్‌తో రెడీ అయ్యింది.. మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల్లో ఈ ట్రైలర్‌ను రికార్డుస్థాయిలో లాంచ్ చేయబోతున్నారు.. అందుకే ఇది వరల్డ్‌వైడ్‌గా మారింది.. భారతదేశంతోపాటు సింగపూర్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, మలేసియా, హాంకాంగ్, పిలిప్పీన్స్, యూకే అండ్‌యూరప్ , రష్యా దేశాల్లో ట్రైలర్ లాంచ్ జరగబోతోంది.. ఈ గొప్ప భారత ఇతిహాస కథ ప్రపంచ ప్రేక్షకులను ఓ సాహోసోపేతమైన యాక్షన్ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.. ప్రభాస్, కృతిసనన్, సైఫ్ ఆలీఖాన్, సన్నీ సింగ్, దేవదత్త నాగే, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటించారు..ఆదిపురుష్ జూన 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## మరో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం: విజయ్ అంటోనీ

2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు విజయ్ అంటోనీ.. ఈ మూవీకి సీక్వెల్‌గా ఇపుడు బిచ్చగాడు2 తో వస్తున్నారు.. విజయ్ అంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం ఈనెల 19న విడుదలకానుంది.. ఈసందర్భంగా ఈచిత్రం విశేషాల గురించి యూనిట్ మీడియాతో మాట్లాడింది. హీరో, దర్శకుడు విజయ్ అంటోనీ మాట్లాడుతూ, పిలవగానే వచ్చిన గెస్టలందరికీ ధన్యవాదాలు అన్నారు. మాసినిమాను విడుదల చేస్తున్న విజయ్ గారు థాంక్యూ



సో మచ్ అన్నారు. హీరోయిన్ కావ్య నన్ను పెద్ద యాక్సిడెంట్ నుంచి కాపాడిందని అన్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి నన్ను సపోర్ట్‌చేస్తున్న ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు.. బిచ్చగాడు తర్వాత మరో బిగ్ బ్లాక్‌బస్టర్ వస్తోందన్నారు. మొదటి భాగంలో మదర్‌సెంటిమెంట్ చూశారని, ఈ చిత్రంలో సిస్టర్ సెంటిమెంట్‌ను చూడబోతున్నారని అన్నారు. నటుడు జాన్ విజయ్ మాట్లాడుతూ, తొలిసారిగా తెలుగు సినిమా స్టేజ్ మీద నించున్నానని, ఇక్కడ ఉన్నందుకు చాలా హ్యాపీగా ఉంద న్నారు. ఈ అవకాశం ఇచ్చిన విజయ్ అంటోనీగారికి ధన్యవాదాలు అన్నారు. తెలుగు డిస్ట్రిబ్యూటర్ ఉషా పిక్చర్స్ విజయ్‌కుమార్, తెలుగుఅనువాద రచయిత భాష్యశ్రీ, .నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, ఆర్.నారాయణమూర్తి, హీరోయిన్ కావ్య థాపర్, నిర్మాత ఫాతిమా అంటోనీ, తదితరులు మాట్లాడారు.

## 'గడిచిన కాలం'



గడిచిన కాలం ఫ్యూచర్‌ఫిల్మ్‌ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతులమీదుగా శనివారం హైదరాబాద్‌లో తన నివాసంలో లాంచ్ చేశారు. ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ మూవీ చిత్తూరు మాజీ ఎంపి దివంగత శివప్రసాద్ మనుమడు కేతన్ శివప్రీతమ్ నిర్మించి దర్శకత్వం వహించారు.. ఈకార్యక్రమంలో మంచు మనోజ్ మాట్లాడుతూ, నా తమ్ముడు ప్రీతమ్ ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ చాలా బాగా తీశాడని అన్నారు. తను త్వరలో మేఘాఫోన్ పట్టుకుంటాడని అన్నారు. దానికి అన్ని రెడీ చేసకుంటున్నాడని తెలిసిందన్నారు. అలాగే ప్రీతమ్ కూడ తన తండ్రి దివంగత గుంతాటి వేణుగోపాల్, శివప్రసాద్ తాతగార్ల అడుగుజాడల్లో నడుస్తూ కళ, అన్నిరంగాల్లో రాణించటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శక, నిర్మాత ప్రీతమ్ మాట్లాడుతూ, తాను చాలా కవర్‌సాంగ్స్ షార్ట్ ఫిల్మ్లు చేయటం జరిగిందన్నారు. చాలా కష్టపడి ఖర్చుకు వెనుకాడకుండా ఈచిత్రాన్ని చేశామన్నారు. మే 6న తన యూట్యూబ్ ఛానల్ కెఎస్‌పి టాకీస్‌లో ఈ ఫ్యూచర్‌ఫిల్మ్ రిలీజ్ అయిందన్నారు. అఖల్, సతీష్, చంద్రశేఖర్, మధుసూదన్, హిమశేఖర్ పాల్గొన్నారు.

## 'కొత్త రంగుల ప్రపంచం'



కమెడియన్‌గా ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృధ్వీ.. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగాఉన్నారు. ఈయన ఇపుడు డైరెక్టర్‌గా మారారు. తన కూతురుని హీరోయిన్‌గా పెట్టి కొత్త రంగుల ప్రపంచం అనే సినిమా చేశారు. క్రాంతి హీరోగా నటిస్తునానరు. పృధ్వీ కూతురు శ్రీలు హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. శ్రీపిఆర్ మూవీస్ బ్యానర్‌పై పద్మరేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి కలిసినిర్మించిన చిత్రమిది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. నటుడు నాగబాబు ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.. అనంతరం మీడియాతో యూనిట్ మాట్లాడింది. ముందుగా నటుడు సుమన్ మాట్లాడుతూ, టీజర్‌నుచూస్తుంటే చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. నటుడు పృధ్వీ మంచి కథను ఎంచుకని దర్శకత్వం వహిస్తున్నారని అన్నారు. హీరో, హీరోయిన్లు కొత్తవారైనా చాలా బాగాచేశారన్నారు. నిర్మాతలకు ఈచిత్రం మంచి బిగ్‌హిట్ అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు పద్మ రేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి మాట్లాడారు. నటుడు, దర్శకుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ, నేను చెప్పిన కథ నచ్చటంతో ఈ సినిమా చేయటానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు.. ఈచిత్రం ద్వారా పరిచయం అవుతున్న హీరో, హీరోయిన్లను ఆశీర్వదించాలని కోరారు.

## మీడియా ఇండస్ట్రీలో వెలుగుచూడని మరోకోణం



ప్రముఖ ఓటిటి 'ఆహా' తాజాగా న్యూసెన్స్ సీజన్ 1 అనే వెబ్‌సిరీస్‌కు సంబంధించి ట్రైలర్‌ను విడుదల చేసింది.. దీనికి సంబధించి మీడియాతో మాట్లాడారు.. ఈ కార్యక్రమలో నటుడు నవదీప్, బిందు మాధవి, దర్శకుడు శ్రీప్రవీణ్, నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి నిర్మాత వివేక్ తదితరులు పాల్గొన్నారు.. న్యూసెన్స్ మే 12 నుంచి ఆహాలోస్ట్రీమింగ్‌కానుంది.. మీడియాకు సంబంధించి మరోకోణాన్ని ఇది ఆవిష్కరించనుందని మేకర్స్ తెలిపారు. సెన్సేషనల్‌న్యూస్‌ను ప్రజలకు అందించే క్రమంలో ముఖ్యమైన విషయాలను ఎలా పరిష్క రించాలనే విషయాన్ని ఇందులోచూపిస్తున్నా మన్నారు. మన సమాజంపై మీడియా పాత్ర ఎలా ఉందనే ఆలోచించేవారు తప్పకుండా చూడాల్సిన సిరీస్ అని మేకర్స్ తెలిపారు.




## నిఖిల్...థ్రిల్లర్‌గా 'స్పై' రిలీజ్ డేట్



కార్తికేయ 2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత హీరో నిఖిల్ మరోనేషనల్ థ్రిల్లర్‌తో వస్తు న్నారు ఇది భారత్ హిడెన్ స్టోరీ..2023 ఇండియన్ బెస్ట్ సీక్రెట్ కోసం పోరటం ..ఇది నిఖిల్ పాన్‌ఇండియన్ చిత్రం స్పై నేపథ్యం. బ్యాక్‌డ్రాప్‌ను రివీల్‌చేయటానికి మేకర్స్ ఒక చిన్న వీడియోను విడుదల చేశారు. కంట్రీ బెస్ట్ సీక్రెట్ ఏంటి? తుమ్ ముజే ఖూన్ దో, మై తుమ్హే ఆజాదీ దూంఆ.. అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ గురించి, సుభాస్ చంద్రబోస్ మరణం. ఇప్పటికీ మిస్టరీగా ఉంది..ఇలా దాగి ఉన్న కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా ప్రేక్షకులను థ్రిల్ చేయటం ఖాయంగా తెలుస్తోంది.. స్పై చిత్రం ఈ జానర్‌లో మరో డిఫరెంట్ మూవీ..ప్రముఖ ఎడిటర్‌గాఈ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్ టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖర్‌రెడ్డి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ఏడాది జూన్29న స్పై విడుదల కానుంది.. ఈమేరకు మేకర్స్ వీడియో ద్వారా అనౌన్స్‌చేశారు.. టీజర్‌ను మే 12న విడుదల చేయనున్నారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటి స్తోంది. సన్యా ఠాకూర్ సెకండ్ లీడ్‌గా ఓ పవర్‌ఫుల్ రోల్ చేస్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో విడుదల కానుంది..

## కస్టడీ' కోసం జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేశా

**అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్ మేకర్ వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌లో భారీ నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. మే 12న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతిశెట్టి మీడియాతోమాట్లాడింది.**



**కస్టడీ కథలో ఆసక్తికరమైన అంశం ఏంటి?**
దాదాపు సినిమాల్లో హీరో, విలన్‌ను అంతం చేయటానికి ప్రయత్నిస్తాడు.. కానీ కస్టడీలోమాత్రం హీరో విలన్‌ను కాపాడటానికి ప్రయత్నిస్తాడు.. ఇది చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

**కస్టడీలో మీ పాత్రలో నచ్చింది ఏంటి?**
కస్టడీ కథలో నా పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంది.. కథ సీరియస్ అవుతున్నపుడునా పాత్ర దాన్ని బ్యాలెన్స్ చేస్తుంది.. స్క్రీన్‌ప్లేతో నా పాత్ర ప్రయాణిస్తూ ఉంటుంది.. నటనకు ఆస్కారం ఉండే పాత్ర. నా పాత్ర నిడివి కూడ ఎక్కువే.. సాధారణంగా సినిమాలకు డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తాం. కస్టడీ కోసం జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేశాను.. ఇదియాక్షన్‌ఎంటర్‌టైనర్.. ఈసినిమా తర్వాత మార్వెల్స్ స్టూడియో నుంచి నాకు కాల్ వచ్చింది.. వెంకట్‌ప్రభుగారితో చెప్పాను ('నవ్వుతూ) నా పాత్రలో మంచి ఎమోషన్ ఉంటుంది

**నాగచైతన్యతో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**
నాగచైతన్యగారు నా ఫేవరేట్ నటుడేకాదు. వ్యక్తి కూడ.. తను చాలా నిజాయితీగా ఉంటారు. ఈ కథలోపాత్రలు చాలా కంఫర్ట్‌బుల్‌గా ఉండాలి..నేను ఆఫ్ స్క్రీన్‌చైతో కంఫర్ట్‌గా ఉంటాను కాబట్టి ఆన్‌స్క్రీన్ కూడచక్కగా వర్కవుట్ అయ్యింది..

**లేడీ ఓరియెంటెడ్ చిత్రాలుచేయాలని ప్రయత్నంచేస్తున్నారా?**
ప్రస్తుతానికి లేదు.. భవిష్యత్‌లో మంచి కథ వస్తే దాని గురించి ఆలోచిస్తా.

**దర్శకత్వంచేసే ఆలోచనలు ఉన్నాయా?**
నాకు దర్శకత్వం చేయాలనే ఉంది.. అయితే అది ఇపుడేకాదు. నేను ప్రతివిషయాన్ని పరిశీలిస్తాను. ఇంకా చాలా విషయాలు నేర్చుకోవాలి

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**
శర్వానంద్ గారితో ఓ సినిమా చేస్తున్నా.. ఓమలయాళ చిత్రం చేస్తున్నా.. ఇంకొన్ని ప్రాజెక్టులను మేకర్స్ అనౌన్స్‌చేస్తారు.



**స్వప్న సినిమా నిర్మాణలో నందినిరెడ్డి దర్శకత్వంలోసంతోష్ శోభన్ మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్‌కంటెంట్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. మే 18న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలోనిర్మాతలు స్వప్నదత్, ప్రియాంక దత్ మీడియాతో మాట్లాడారు.**

**ప్రాజెక్టు కె. లాంటి పెద్ద ప్రాజెక్టు చేస్తూ ఇపుడు ఈ చిన్నసినిమా చేయటానికి కారణం?**
ఏ సినిమాను చిన్న సినిమా, పెద్ద సినిమా అనలేం.. మాకు ఆ తేడా లేదు. ప్రాజెక్టు కె కచ్చితంగా చాలా హ్యూజ్ ప్రాజెక్టు. మేం ఎవడే సుబ్రహ్మణ్యంతో మొదలయ్యాం.. మా జీవితం టర్న్ తీసుకుంది ఆసినిమాతోనే.. మా వరకు అది మాకు కరెక్ట్ బిగ్గెస్ట్ మూవీ.. మంచి కథ చేయటం ముఖ్యం. అలా ఒక మంచి కథ చెప్పాలనే ఉద్దేశ్యంతోఅన్నీ మంచి శకునములే చేశాం... అయితే ఒకటి చెప్పాలి.. ఒకేసారి మూడు, నాలుగు, సినిమాలు చేయాలనే ఇష్టం కానీ బ్యాండ్‌విడ్త్ గానీ మాకు లేదు. ఒక సినిమా చేస్తున్నపుడు దర్శకుడికి సపోర్ట్‌గా వెనుక ఉండటం మాకు ఇష్టం.. అయితేకరోనా వలన మూడు సినిమాలు ఒకేసారి అవ్వటం జరిగింది

**అన్నీమంచి శకునములే.. ఎలాంటి సినిమా?**
వేసవిలో మన అమ్మమ్మగారి ఇంటికి వెళ్లి ఓ పది రోజులు హాయిగా గడిపి వస్తే ఆ జ్ఞాపకం ఎలా ఉంటుందో ..ఈ సినిమా అలా ఉంటుంది.



## జగదేకవీరుడు అతిలోకసుందరికి పార్ట్ 2 చేయాలనేది అందరి కోరిక

**ఈ కథకు నిజజీవిత సంఘటనలు స్ఫూర్తి ఉందా?**
ఈసినిమా అంతా కునూర్ స్టేషన్‌లోఅవుతుంది.. చిన్నపుడు నాన్నగారితో పాటు ఊటీ లాంటి ప్రదేశాలకు వెళ్లేవాళ్లం.. ఎప్పటి నుంచో హిల్‌స్టేషన్‌లో ఒక ఫ్యామిలీ కథ చేయాలని ఉండేది.. నందిని చెప్పిన కథ.. దీనికి సరిగ్గా సూట్ అయ్యింది.. హిల్‌స్టేషన్‌లోసినిమా చేయాలనే కోరిక అన్నీ మంచి శకునములే తో తీరింది.. ఈసినిమా కోసం ప్రత్యేకంగా ఓ టౌన్‌ని క్రియేట్ చేసిందినందిని.. చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. ఓచిన్న ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.

**సీతారామం విజయం ఎలాంటి నమ్మకాన్ని ఇచ్చింది?**
నమ్మకం కంటే గొప్ప తృప్తిని ఇచ్చింది. అందులో ప్రతి అడుగు ఒక సవాల్. పరభాస హీరో, ఖరీదైన లొకేషన్స్, మార్కెట్ ఎదురీత.,ఇలా ప్రతిదీ ఒక సవాలే.. ఇలాంటి సమయంలోసీతారామం మరోస్థాయి తృప్తిని ఇచ్చింది.. మనం నమ్మింది జరిగిందనే తృప్తి.

**మీరు కథలు ఎంపిక చేసుకునే విధానం ఎలా ఉంటుంది?**
కథని సింపుల్ ఫీలింగ్‌తో వింటాం.. ఒక ప్రేక్షకుడిగా తెరపై చూడాలనే ఆసక్తి ఆ కథ కల్గించగలిగితే దాన్ని ఎంచుకుంటాం

**మీ సినిమాల్లో లొకేషన్స్ ప్రత్యేకంగా ఉంటాయి.. ఈచిత్రం కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**
నందిని కథచెప్పినపుడు అది కూనూర్‌లో లేదు, వైజాగ్, విజయవాడ, హైదరాబాద్‌లోఏదో ఒక చోట అయ్యుండొచ్చు.. అయితే విజువల్‌ఆ ఒక ప్రత్యేక ఉండాలి.. ప్రేక్షకులు ఆ హాయిని పొందాలి.. ఇది ఖర్చుతోకూడుకున్న విషయమే.. అయితే ఒక బ్యూటిఫుల్ విజువల్ ఉండటం వలన ఒక ఎక్స్‌ఫ్యాక్టర్ వస్తుంది.. పైగా ఈసినిమా కథకుఏ అలాంటి లొకేషన్స్ అవసరం.

**వైజయంతీ మూవీస్‌కి 50ఏళ్లు పూర్తవుతుంది.. మీరు ఇండస్ట్రీకి వచ్చిన పదేళ్లు అవుతుంది.. అయినప్పటికీ మీచిత్రాలు ఎందుకు ఓవర్ బడ్జెట్ అనే మాట విన్పిస్తుంది?**
బహుశా.. అండర్ బడ్జెట్ చేసుకోవటం వలనేమో. మహానటి సినిమా తీసినపుడు నాన్నగారితో 10 కోట్లలో అయిపోతుందని చెప్పాం.. ఆయన ఒక నవ్వు నవ్వి 25 కోట్ల లోపల తీయండి నేను మార్చుకుంటాను..అన్నారు (నవ్వుతూ).. పేపర్ మీద చాలా పద్ధతి ప్రకారమే మొదలుపెడతాం..కానీ కథ డిమాండ్ చేస్తే దానికి పెట్టాల్సిందే..

**వైజయంతీ మూవీస్‌లో చాలా క్లాసిక్స్ ఉన్నాయి.. అందులో ఏసినిమా రీమేక్ చేయాలని ఉంది?**
జగదేకవీరుడు అతిలోకసుందరికి పార్ట్ 2 చేయాలనేది అందరి కోరిక.

## 'మా ఊరి పొలిమేర-2' పోస్టర్ లాంచ్

శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వలో మా ఊరి పొలిమేర2 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి,అక్షత, బాలాదిత్య, సాహితి దారి తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. శనివారం ఈచిత్రానికి సంబంధించిన ఫస్టలుక్‌ను తెలంగాణమంత్రి తలసాని



శ్రీనివాసయాదవ్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరంమంత్రి మాట్లాడారు. పోస్టర్ చాలా బాగుందన్నారు. ఈచిత్రానికి పనిచేసిన వారందరికీ శుభాకాంక్షలు అనితెలిపారు. నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలోతెరకెక్కినచిత్రమన్నారు.. నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడుతూ, మా ఊరి పొలిమేర చిత్రం చూసి చాలా ఎగ్జయిట్ అయ్యానని అన్నారు..దానికి సీక్వెల్ చిత్రమ న్నారు. మా బ్యానర్‌లో చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, ఈచిత్రం విడుదల తేదీని త్వరలో వెల్లడిస్తామన్నారు. డిఓపి ఖుషేందర్ రమేష్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

## ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'

సూపర్ హిట్‌చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం జిలేబి.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్‌కె ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రానిచిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈచిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయికగా నటిస్తోంది... ఇప్పటికే





విడుదలైన జిలేబి ఫస్టలుక్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. బ్యాంకాక్‌లో రెండు పాటలను గ్రాండ్‌గా చిత్రీకరించారు. దీంతో షూటింగ్ పూర్తయింది.. శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. రాజేంద్రప్రసాద్, మురళీశర్మ, గెటప్ శ్రీను, గుండు సుదర్శన్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ఇచ్ఛాపురం విద్యార్థుల విజయదుందుభి

ఇచ్ఛాపురం, మే 6 ప్రభాతవార్త



మండలంలో విడుదలైన పదో తరగతి పబ్లిక్‌పరీక్ష ఫలితాల్లో ఇచ్ఛాపురం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మండల టాపర్‌గా పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలకుచెందిన కె.విద్యారెడ్డి 583 మార్కులతో టాపర్‌గా నిలిచింది. ఈమెను ఎంఇఓ కె.అప్పారావు, హెచ్‌ఎం చారం లత, కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, 2వవార్డు ప్రతినిధి చాట్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలం,మున్సిపాలిటీ పరిధిలో 16 ఉన్నత పాఠశాలల్లో 1220 మంది విద్యార్థులు హాజరు కాగా 861 మంది ఉత్తీర్ణత సాధించి 70.6 శాతం ఫలితాలు సాధించారు. 500లకుపైగా మార్కులు సాధించిన వారు 91 మంది ఉన్నారు. మున్సిపల్ బాలికోన్నతపాఠశాలకు చెందిన మూలి పూజ 576 మార్కులు సాధించారు. వినాయక విద్యానికేతన్‌నకు చెందిన టి.సుమన్ 578, మీరాప్రధాన్ 574, జి.శైలు 570 సాధించారు. వీరిని విద్యానికేతన్ కరస్పాండెంట్ కోకిల కృష్ణమూర్తిలు అభినందించారు. భిర్లంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాల మౌనిక 527 మార్కులు సాధించారు. సత్యసాయి పాఠశాలలో 46 మంది హాజరు కాగా 41 మంది ఉత్తీర్ణులయ్యారు. మశఖపురంనకు కె.సాయిరెడ్డి 566 మార్కులు సాధించారు. 500 మార్కులు పైడి 8 మంది సాధించారు. వీరిని కరస్పాండెంట్ ఎస్.కృష్ణమూర్తి అభినందించారు. పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో 98 మంది హాజరు కాగా 79 మంది ఉత్తీర్ణత సాధించారు. 550 పైబడి ముగ్గురు విద్యార్థులు, 500పైబడి 11 మంది ఉత్తీర్ణత సాధించారు. కిరణ్‌సాహు 569, కీర్తి 558, లిఖిత 558 సాధించారు. వీరిని హెచ్‌ఎం శివప్రసాద్ అభినందించారు. స్వర్ణభారతి విద్యాసంస్థల నుంచి వై.స్వాతిరెడ్డి 579, టి.లావణ్యరెడ్డి 578, టి.శ్రావణి 569 మార్కులు సాధించారు. 500 పైబడి మార్కులు 11 మంది సాధించారు. వీరిని స్వర్ణభారతి విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అభినందించారు.

## అలరించిన కాంతారా నృత్యం

ఇచ్ఛాపురం, మే 6 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల్లో భాగంగా స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారుల నృత్యప్రదర్శన అలరించింది. కాంతారా ప్రదర్శనతో అదరగొట్టారు. మహాగణపతి, అరిగిరినందిని, పౌర్ణమి, జగదంబావ వంటి నృత్యాలతో పాటు ఒడిశ, సంబల్‌పూరి నృత్యాలు అలరించాయి. డ్యాన్స్ మాస్టర్ శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో 45 మంది చిన్నారులు నృత్యప్రదర్శన చేశారు. ఆలయ కమిటీ సన్మానించింది.

## సీనియర్ జర్నలిస్ట్ ఇంటిలో చోరీ

ఇచ్ఛాపురం, మే 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 8వ వార్డు డబ్బూరివీధికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పల్లంటి చిరంజీవి ఇంటిలో చోరీ జరిగింది. చిరంజీవి భార్య నీలవేణి ఇంటిలో ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలు తెరిచి సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు దోచుకుపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్,టౌన్ ఎస్సై కె.గోవిందరావు పరిశీలించి దర్యాప్తు చేశారు. ఎస్సై కేసు నమోదు చేశారు. శ్రీకాకుళం నుంచి క్లూస్‌టీం వచ్చి పరిశీలన చేశారు.

## ఎవరైతే విజయం సాధించగలుగుతారో చరిత్రలో వాళ్లకంటూ పేజీలు రాసుకోగలరు

పలాస, మే 6 ప్రభాతవార్త



ఇండస్ట్రీ అభివృద్ధి సాధించాలంటే అడ్డంకులు అన్ని దాటుకుని ఎవరైతే విజయం సాధించగలుగుతారో చరిత్రలో వాళ్లకంటు కొన్ని పేజీలు రాసుకోగలుగుతారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు అభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో కాష్యూ టెక్ ఎక్స్‌పో ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. అడ్డంకులన్నీ దశాబ్దాలు పాటు అధిగమించారు కనుకనే పలాస కాజ్యూ అనేది ప్రపంచంలోనే ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సాధించగలిగిందని నేనైతే బలంగా అభిప్రాయ పడుతున్నానని అన్నారు. ఇక ఇండస్ట్రీ అభివృద్ధి సాధించాలి అనుకుంటే ఫార్మర్ బాగుండాలి, ఈ ప్రాంతంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పండించే రైతులు ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో కరెన్సీ తక్కువగా ఉండడం వలన తక్కువకు ఇచ్చే పరిస్థితి ఉందని అయితే స్థానిక రైతుల మనోభావాలను మనసులో పెట్టుకోవాలని ఆ బ్యాలెన్స్‌ను ఎప్పుడైతే ఎక్స్‌యిట్ చేయగలుగుతామో రైతు కష్టాలను గౌరవించి, లేబర్ కష్టానికి అవసరమైన రెవెన్యూ అందించి మంచి లాభాలబాటలో పట్టుకెళ్లే పరిస్థితిలోకి ప్రభుత్వంగా మేమే ముందుకు తీసుకుని వెళ్లాల్సి వుందన్నారు. దీని కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటామని హామీ ఇచ్చారు.

## పది ఫలితాలల్లో 594 మార్కులు సాధించిన మంటు మహాపాత్రో

పాతపట్నం, మే 6 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుతున్న మంటు మహాపాత్రో పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి పాతపట్నం మండల చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించడమే కాదు జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచాడు. తమ కుమారుడుకి పదో తరగతి పరీక్షల్లో జిల్లాకే ఫస్ట్ రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు సామాన్య మధ్యతరగతి అగ్రకులానికి చెందిన ఒరియా బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. తండ్రి సైకిల్ షాప్ నడిపిస్తూ సామాన్య జీవనం గడుపుతున్నారు. మంటు మహాపాత్రో మంచి మార్కులు సాధించి పాతపట్నం గ్రామానికి పేరుప్రఖ్యాతలు తీసుకువచ్చినందుకు పలువురు ఉపాధ్యాయులు మరియు ఎంఇఓ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించినందుకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి కూడా అభినందనలు తెలిపారు.

## గ్రామాల్లో విచ్చలవిడిగా జోరుగా అడ్డాలపిక్కా

ఆమదాలవలస, మే 6 ప్రభాతవార్త



మండలంలో,పట్టణంలో ఎక్కడ చూసినా జూదక్రీడలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. మండలంలో, మున్సిపాలిటీలో దేవాలయాలు దగ్గర, జాతర్లు దగ్గర ఈ అడ్డాలపిక్కా జూదక్రీడయలు బహిరంగంగా జరుగుతున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని సంబంధిత అధికారులపై బాధితుల బంధువులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో ప్రతి రోజు రెండు గ్రామాల్లో ఈ జూదక్రీడయలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని బాధితులు పడిన పిల్లలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో సంబరాలు, దేవాలయాలు దగ్గర, జాతర్లు దగ్గర ఈ అడ్డాల పిక్కా నిర్వహకులు వెళ్లి అందరకు కలిపి లక్షల్లో మామూళ్లు ఇచ్చి ఈ జూదక్రీడలు నిర్వహిస్తున్నారంటే ఈ ఆట వల్ల ఎంత మంది బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. ఈ జూదక్రీడలు నిర్వహించే వారే అక్కడ అప్పులు ఇచ్చి మద్యం తాగించి ప్రాంశరీనోటు రాయించి డబ్బులు అప్పు ఇస్తున్నారని జూదం బారిన పడిన బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జిల్లాలో అప్పులబారిన పడి రోడ్డుపై పడిన కుటుంబాలు అనేకంగా ఉన్నాయని బాధిత కుటుంబాలు ఆరోపిస్తునా న్నరు. ఈ వ్యవహారం అంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి వారికి ఈ జూదనిర్వాహకులు ముందుగా కలిసి ఎవరికి ఇవ్వవల్సి న మామూళ్లు సకాలంలో అందించడంతో వారుకూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ప్రజలు, బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ అడ్డాలపిక్కా వల్ల ఆడేవారికి ఎప్పుడు డబ్బులు రావు. నిర్వాహకులు మాత్రం అడ్డగోలుగా తెల్లవార్లు బాధితులను దోచుకోవడం పనిగా పెట్టుకుంటారు. ఈ జూదక్రీడలపై ప్రభుత్వం నిషేదించినప్పటికి జిల్లాలో ఎక్కడ అమలు కాలేదు. ఇప్పటికే డేరింగ్ డైనమిక్ ఎస్పి పేకాట స్థావరాలపై ఉక్కుపాదం మోపి జిల్లాలో శభాష్ అనిపించుకున్నారు. ఇప్పటికైనా ఈ అడ్డాలపిక్కా జూదంపై ఉక్కుపాదం మోపి బాధితులను ఆదుకోవాలని పరిసర ప్రాంత ప్రజలతో పాటు జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస, మే 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పాతినవారివీధిలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్‌బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మెన్ టోల్ ఫ్రీ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి శ్రీదేవి,గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది, సిహెచ్ వెంకటేష్(చిన్నా), రామారావు నిర్వహించారు.

## చదువులతల్లి సింధు

కవిటి,మే6ప్రభాతవార



చదువులతల్లిగా బెందాళం సింధు నిరూపించుకుంది.శనివారంనాడు విడుదలైన పదవతరగతి పరీక్షాఫలితాల్లో ఎస్‌విజెకు చెందిన పలువురు విధ్యార్థులు హవా చాటారు.ముఖ్యముగా కవిటి గ్రామానికి చెందిన మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్ కుమార్తె బెందాళం సింధు 571మార్కులు సాదించి ఎస్‌విజె విధ్యాసంస్థల్లో టాపర్‌గా నిలిచింది.అలానే ఇదే పాఠశాలకు చెందిన దాసరి ప్రవీణ్(554)సందీప్ రౌళో(550)మార్కులు సాదించి అజేయంగా నిలిచారు.కాగా ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో చదువుతున్న గుడియా హేమలత 568మార్కులు, అలానేపిల్లి బార్గవి 554మార్కులు,వజ్జ స్వాప్నిక(537మార్కులు సాదించి తమ సత్తాచాటారు.బెందాళం సింధు అత్యధిక మార్కులు సాదించినందుకుగాను కరస్పాండెంట్ బివివి ప్రసాదరావుతోపాటు కవిటి ఉషోదయ బాట్మెంటెన్ క్రీడాకారులు,కవిటి గ్రామపెద్దలు పలువురు ప్రజాప్రతినిధులు తమ అభినందనలు తెలిపారు.

## మత్స్యకారులకు అన్యాయం జరిగితే ప్రత్యక్ష పోరాటం తప్పదు

### -మాజీ మంత్రి గౌతు శివాజీ

పలాస, మే 6 ప్రభాతవార్త



మత్స్యకారుల భరోసా అవకతవకలపై మాజీ మంత్రి గౌతు శివాజీ వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట మత్స్యకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మత్స్యకారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని శివాజీకి వివరించారు. మత్స్యకార నాయకుడు గుల్ల చిన్నారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మత్స్యకారులపై వివక్షత కొనసాగుతుందని, అధికారపార్టీ కక్షలకు పాల్పడి నిజమైన మత్స్యకారులకు అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు. గతంలో మత్స్యకారులపై మంత్రి సీదిరి అప్పలరాజు ప్రతీకారంతో ఆగిపోయిన మత్స్యకార భరోసా మాజీమంత్రి శివాజీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు న్యాయం చేశారని తెలియజేశారు. టీడీపీ పలాస ఇన్‌చార్జ్ గౌతు శిరీష సహకారంతో ఎంపీ రామ్మోహన్ నాయుడు ద్వారా అధికారులకు, వినతిపత్రం ఇచ్చామని పేర్కొన్నారు. వేట నిషేదం సమయంలో ఇస్తున్న దానిపై రాజకీయాలు తగదని హితవు పలికారు. శివాజీ మాట్లాడుతూ మంచినీళ్లపేట నాకో ప్రత్యేక గ్రామం అని పేర్కొన్నారు. మంచినీళ్లపేట నాకో ప్రత్యేక గ్రామం అని పేర్కొన్నారు. మత్స్యకారులకు అన్యాయం జరిగితే సహించేదిలేదని అన్నారు. ఈ నెల 15 తేదీలోగా మత్స్యకార భరోసా అందజేయకపోతే మత్స్యకారులతో ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమని పేర్కొన్నారు. అవసరమైతే మంత్రి ఇంటి ముందు నిరసనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోహనరావు, ఉమామహేశ్వరరావు, పాపారావు, భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్, దుర్యోధన, జోగ మల్లి, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ప్రతిభ సాధించిన బ్రాహ్మణతర్లా జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

పలాస, మే 6 ప్రభాతవార్త



శనివారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 104 మంది పరీక్షలు రాయగా 83 మంది ఉత్తీర్ణత పొంది 80శాతం ఫలితాలు సాధించారు. ఇందులో 12 మందికి 500పైగా మార్కులు వచ్చాయి. టి.జోషిక 575, ఎ.హ్యాపీ 563, ఎస్.రేష్మ 563, బి.పవిత్ర 561, కె.పూనరావు దొర 560మార్కులతో టాపర్స్‌గా నిలిచారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వైకుంఠరావు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

### -టాపర్స్‌లో బాలికలదే హవా

సంతబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సంతబొమ్మాళి మండలంలో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మండలంలోని 12 ఉన్నతపాఠశాల్లో 742 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 616 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో బాలికలు టాపర్స్‌గా నిలిచారు. దండుగోపాలపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని కానూరు సాధనప్రియ 574/600 మార్కులు సాధించి మండలంలోనే టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన కింజరాపు కావ్యశ్రీ 573/600 మార్కులు సాధించి రెండోస్థానం సాధించగా, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సూరిశెట్టి ఉషశ్రీ 571/600 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. మండలంలోని అని ్న పాఠశాలల్లో బాలికలే టాపర్స్‌గా నిలబడి సత్తా చాటారు. ఈ ఏడాది మండలంలోని ఎంజెపి స్కూల్ సంతబొమ్మాళి శతశాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ పాఠశాల నుంచి 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 39 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే వల్లేవలస ఉన్నత పాఠశాలలో 10 మంది విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా పాఠశాలలో 37 మందికి గాను కేవలం24 మంది ఉత్తీర్ణత సాధించి మండలంలో మిగతా పాఠశాలల కంటే అత్యల్పంగా 64.86 శాతం నమోదు చేసుకుంది. ఇదిలా ఉండగా ప్రతి పాఠశాల నుంచి బాలికలే టాపర్స్‌గా నిలిచి సత్తా చాటారు. సంతబొమ్మాళి పాఠశాలకు చెందిన డి.రోజా 566/600 మార్కులు సాధించింది. డీజీపురం పాఠశాల నుంచి కొన్న చాందిని 562/600 మార్కులు సాధించగా, నౌపడ ఉన్నత పాఠశాలకు చెందిన గిన్ని లిఖిత 558/600 మార్కులు, ద్రాక్షాయని 557/600 మార్కులు, సాహుకారు వింధ్య 556/600 మార్కులతో పాఠశాలలో మూడో ర్యాంక్ సాధించింది. మండలం మొత్తం మీద ఏ పాఠశాల చూసినా బాలికలు టాపర్స్‌గా నిలవడం విశేషం.

## ఘనంగా లక్ష్మినరసింహస్వామి సుదర్శనయాగం

కవిటి,మే6ప్రభాతవార్త



మండలంలో బల్లిపుట్టుగ గ్రామములో గత మూడురోజులుగా జరుగుతున్న శ్రీలక్ష్మినరసింహస్వామి సుదర్శనయాగం భక్తిశ్రద్ధలతో ఘనంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య జరిగాయి.శనివారం నాడు శ్రీలక్ష్మినరసింహస్వామి జయంతి సందర్భముగా జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు సుదర్శనయాగంలో ముఖ్యఅతిధిగా పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అలానే బొరివంకలోగల శ్రీలక్ష్మినరసింహస్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు,శ్రీకన్య దొళాయి, బెండాళం శ్రీరాంప్రసాద్,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ రజనీకుమార్ దొళాయి,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,ఎంపిటిసి దుద్ది సతీష్,మనోహార్ దొళాయలతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పదో తరగతిలో 581 మార్కులతో సత్తా చాటిన రక్షితరెడ్డి

సంతబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త



మండలం నరసాపురం గ్రామానికి చెందిన మోడీ రక్షితరెడ్డి పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటింది. శనివారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 581/600 మార్కులు సాధించి తన ప్రతిభ చాటింది. బాలిక తండ్రి మోడీ భాస్కర్‌రెడ్డి రైతు, తల్లి అరుణ గృహిణి. విశాఖపట్నం ఆర్.తాళ్లవలస తిరుమల ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో మోడీ రక్షితరెడ్డి పదో తరగతి చదువుకుంది.

## శతశాతం ఉత్తీర్ణత సాధించిన సాయివినీత్ పాఠశాల

సంతబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త



10వ తరగతి పరీక్షా ఫలితాల్లో వజ్రపుకొత్తూరు మండలం పూండిలో సాయివినీత్ స్కూల్ శతశాతం సాధించారు.సాయివినీత్ స్కూల్‌లో 60మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 60 మంది ఉత్తీర్ణత సాధించారు. సాయి లిఖిత 587 మార్కులతో టాపర్‌గా నిలిచింది. 585 మార్కులతో జాహ్నవి సెకండ్ టాపర్‌గా నిలిచింది. సందీప్ 574, ధరణి 574, ప్రీతి 561, రుషిగ్ని 561, శ్రీరాంప్రసాద్ 555, కార్తీక్ 550, ప్రశాంతి 548, వరుణ్ 545, సాయిశ్రీకర్ 538, మేఘన 533, వేణుకుమార్ 527, నేతాజీ 524, లీలావతి 522, ఈశ్వర్ 520, రవిశంకర్ 519, అభి 518, గగన్ 517 మార్కులతో ఫస్ట్‌క్లాస్‌లో నిలిచారు. సాయివినీత్ స్కూల్ మొదటి టాపర్ లిఖిత,రెండ టాపర్ జాహ్నవికి సాయి వినీత్ విద్యాసంస్థల యాజమాన్యం, డాక్టర్ సిహెచ్ కోదండరావు, డాక్టర్ లీల ఉపాధ్యాయులు, సిబ్బంది మిఠాయిలు తినిపించి పుష్పగుచ్ఛం అందజేశారు. సాయివినీత్ స్కూల్ శతశాతం ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కరస్పాండెంట్ డాక్టర్ చాపర సాయివినీత్, డాక్టర్ చాపర కోదండరావు, డాక్టర్ కొత్తకోట లీల ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో జలుమూరు మండలం 92శాతం

జలుమూరు, మే 6 ప్రభాతవార్త



మండలంలో ఎస్ఎస్‌సి ఫలితాల్లో జలుమూరు మండలం విద్యార్థులు 92 శాతం విజయదుందుబి మోగించారు. ప్రభుత్వ పాఠశాలలు నుంచి 770 మందిలో 709 మంది ఉత్తీర్ణులు కాగా (92.6శాతం) ప్రైవేటు పాఠశాలల నుంచి 191 మందిలో 180 మంది ఉత్తీర్ణులు (94.2శాతం) అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి మండల టాపర్‌గా వాన సాయిలిఖిత్ 578/600 ఎపిఎంఎస్ కరవంజ విద్యార్థి సాధించింది. గ్రామానికి వెళ్లి ప్రధానోపాధ్యాయులు గణేష్‌పట్నాయక్, ఎంఇఓ బడ్మిడి మాధవరావు,సిఆర్‌పి బృందం తల్లిదండ్రుల సమక్షంలో స్వీటు తినిపించారు. జెడ్పీహెచ్‌ఎస్ శ్రీముఖలింగం విద్యార్థి కె.సౌమ్యకు 573 మార్కులు సాధించగా ప్రైవేటు పాఠశాలలో అరుణోదయ విద్యాలయంకు చెందిన విద్యార్థి కోర్ను స్రవంతికి 579/600, విజ్ఞాన్, దుర్గా, గీతాంజలి ఎంఎస్ఎన్ పాఠశాలలకు 578, డి.లక్ష్మి ప్రసన్న, ఎం.యశ్వంత్ 578, ఎం.తేజేశ్వరరావు 570 మార్కులు సాధించారు. మండలంలో 16 ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు 861 మందికి 789 మంది, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 770 మంది విద్యార్థులకు709 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో శతశాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు ఎపిఎంఎస్ కరవంజ హాజరైనవారు 90 మంది 100శాతం ఫలితాలు, అదేవిధంగా జెడ్పీహెచ్ఎస్ యలమంచిలి, జెడ్పీహెచ్ఎ రామకృష్ణాపురం 100శాతం ఫలితాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు గణేష్ పట్నాయక్, కె.రఘునాధరావు, శోభారాణి జలుమూరు బాలుర పాఠశాల విద్యార్థులు 75శాతం ఉత్తీర్ణులు అయినట్లు హెచ్ఎం చందక గోవిందరావు, సిఆర్‌పిలు పట్టు వైకుంఠరావు, ఢిల్లేశ్వరరావు తదితరులు తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

బూర్జ, మే 6 ప్రభాతవార్త

మండలంలోని అన్నంపేట గ్రామంలో శనివారం విద్యుత్‌షాక్ కారణంగా అంపోలు సుందరమ్మ (35) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం అంపోలు సతీష్ అనే 11 సంవత్సరాల అబ్బాయి విద్యుత్ బోర్డులో ప్లగ్ పెడుతుండగా ఆ బోర్డునుంచి వెంటనే మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే ఉన్న తల్లి సుందరమ్మ కుమారుని ప్రాణం రక్షించేందుకు ఆ అబ్బాయిని పక్కకి నెట్టి విద్యుత్ షాక్‌కు తాను బలైపోయింది. ఏది ఏమైనా కుమారుడును రక్షించేందుకు తన ప్రాణం ఫణంగా పెట్టింది. కన్నప్రేమ కుమారుడిని కాపాడింది. అందరితో అంత వరకు సరదాగా గడిపిన సుందరమ్మ అకాల మరణం అన్నంపేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సతీష్‌కు చిన్న చిన్న గాయాలు కాగా సిబ్బంది వచ్చి ప్రథమ చికిత్స నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## సమీకృత వ్యవసాయంతోనే చిన్న సన్నకారు రైతులకు మేలు

కొత్తూరు, మే 6 ప్రభాతవార్త



సమీకృత విధానంతోనే చిన్న సన్నకారు రైతులకు మేలు జరుగుతుందని కొత్తూరు మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన కన్వర్జెన్సీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌కు వందన వికాస కేంద్రం సభ్యులకు ఏడాది పాటు ఆదాయం వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఎఫ్‌పిఓ డైరెక్టర్స్ రైతు సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. 5 నుంచి 10 వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు ఒక రైతుకు చేసినట్లయితే 365రోజులు రైతుకు ఆదాయం వస్తుందన్నారు. ఒక ఎకరా పొలం ఉన్న రైతుకి వ్యవసాయంతో పాటు ఆవులు, గొర్రెలు, కోళ్లు, స్థలం ఉన్నట్లయితే చిన్న చేపలగుంట, ఎకరా పొలం చిన్న గింజజాతి లేక పువ్వులు గాని మొక్కలు గాని వేసి ఆదాయం వచ్చే మార్గాన్ని చూపిస్తూ 250మంది నుంచి 300 వరకు ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి దీనిలో కన్వర్జెన్సీ మోడల్‌ఓ ఏఓ అగ్రికల్చర్, జెపిఎన్ఎం, వెలుగు, హార్టికల్చర్, అన్ని డిపార్ట్‌మెంట్‌ల సహకారంతో రైతులకు ఉపయోగపడే మార్గాలు చూపించడానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో సమావేశం పెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ శ్రీనివాసరావు ఎఫ్‌పిఓ, ఎపిఓ, ఎపిఎం ఈశ్వరరావు, కొత్తూరు వెలుగు ఎపిఎం త్రినాధమ్మ, జెపి ఎన్ఎంబాబాజీ, బోర్డ్ ఆఫ్‌డైరెక్టర్స్ విడివికె డైరెక్టర్స్, విఓఎలు హాజరయ్యారు.

## పది ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు టాప్



కంచిలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండలానికి టాప్‌గా నిలిచారు. ఈసారి పది ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఇందుకు ఉదాహరణే కంచిలి మండలం ఆదర్శ పాఠశాలలో చదువుకున్న జి.ధనలక్ష్మి, బి.నందినిలు 583 మార్కులు సంపాదించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచారు. మండలం మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న 703 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 534 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖాధికారి శివరాంప్రసాద్ తెలిపారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 76శాతం ఉత్తీర్ణత సాధించారు. డోలగోవిందపురం ఉన్నత పాఠశాలలో 74 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54 మంది విద్యార్థులు పాసయ్యారు. బూరగాం ఉన్నత పాఠశాలలో 18 మంది పరీక్షలు రాయగా 12 మంది, గోకర్ణపురం జెడ్పీహెచ్ఎస్ 47మందికి 35 మంది, కంచిలి 142కి 93, ఎంఎస్‌పల్లి 99కి 66, మకరాంపురం 42కి 27,ముండ్ల 30కి 28, పెద్దశ్రీరాంపురం 37కి 27, జలంత్రకోట 28కి 27, జాడుపూడి కెజిబివి 38కి 33, గురుకుల పాఠశాల 49కి 38 మంది, ఏపీ మోడల్ ఎంఎస్‌పల్లి 99కి 94 మంది విద్యార్థులు పాసయ్యారు. అలాగే కంచిలి జెఎంజె ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో 56కి 55 మంది విద్యార్థులు పాసయ్యారు. అత్యధికమార్కులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు పవన్ 565, అంజలి 518, పి.చాందిని 581, శిరీష పండా 574 మార్కులు, గేదెల నందిని సంపాదించారు. వీరికి పైల దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు అభినందనలు తెలిపారు.

## పది పరీక్షల్లో బహడపల్లి విజయకేతనం

మందస, మే 6 ప్రభాతవార్త



బాహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 90శాతం మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల హెచ్ఎం అంబటి కృష్ణమూర్తి తెలిపారు. పాఠశాలలో మొత్తం 38 మంది విద్యార్థులు హాజరవ్వగా 34మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమశ్రేణిలో 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బత్తిని సాయి అనే విద్యార్థి 556 మార్కులతో పాఠశాల కీర్తిని ఉద్దాన ప్రాంతంలో వినిపించారు. 500 మార్కులు దాటిన విద్యార్థులు 8 మంది ఉన్నారని ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి తెలిపారు. పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని దొక్కర దానయ్యతో పాటు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, సర్పంచ్, ఎంపీటీసీ మరియు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు అభినందించారు.

## రుక్మిణి కళ్యాణం చదవడం వల్ల కళ్యాణయోగం

కోటబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త

భాగవతంలోని రుక్మిణి కళ్యాణం ఘట్టాన్ని చదవడం వల్ల యువతులకు కళ్యాణయోగం కలుగుతుందని ప్రముఖ వేద పండితులు సుసరావు చంద్రశేఖర్‌శర్మ, శ్రీకాకుళంకు చెందిన ప్రముఖ ప్రవచనకారులు భాస్కరభట్ల శ్రీరాంశర్మలు అన్నారు. మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలోని శ్రీరామ మందిరంలో గత ఏడు రోజులుగా జరుగుతున్న ప్రణవనాధ,భాగవత భగవద్గీత సప్తహ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా చివరిరోజు శనివారం రుక్మిణి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ఆధునిక నాగరికత కొన్ని పద్ధతులను పక్కన పెడుతున్నా వివాహ వ్యవస్థ మాత్రం నేటికి తన విశిష్టతను నిలబెట్టుకుంటూనే ఉందన్నారు. వివాహం అనేది స్త్రీ జీవితంలో ఎంతగానో ప్రభావితం చేస్తుంది కాబట్టి ఆ విషయంలో వాళ్లు ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తుంటారు. ఇంకొందరు తమకు సంబంధం నచ్చకపోయినా పెద్దల మాట కాదనలేక తలవంచవల్సి వస్తుందని ఇలాంటి సందర్భాల్లో యువతులు తమ దురదృష్టాన్ని నిందించుకుని కుమిలిపోతుంటారని ఈ తరహా యువతులకు పరిష్కార మార్గంగా రుక్మిణి కళ్యాణంలో పేర్కొనబడుతుందని ఆయన అన్నారు. అనంతరం శ్రీరామకృష్ణ రవణకరుణ గీతాశ్రమంకు చెందిన సనపల కరుణకుమార్, గ్రామపెద్దలు కలిసి పలువురు ఆధ్యాత్మిక గురువులను ఏడు రోజులు తమ సేవలు అందించిన భక్తులను ఘనంగా సన్మానించారు. అలాగే ఉదయం ఓంకారంతో పాటు గాయత్రి మహాయజ్ఞం, గోపూజ, ఉపాహారం, భాగవతార్ భగవద్గీతలతో గ్రామమంతా శ్రీరామ స్మరణతో మారుమ్రోగింది.

## మండలస్థాయిలో మెరిసిన శ్యాంసంధ్య

కోటబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త



పదో తరగతి ఫలితాల్లో కోటబొమ్మాళి ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సత్తా చాటారు. శనివారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో రౌతు శ్యాంసంధ్య మెరిసింది. మొత్తం 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి మండలస్థాయిలో మొదటిస్థానంలో నిలిచింది. అలాగే మునీషా 576 మార్కులు సాధించింది. విద్యార్థు ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెల్పగా ఉపాధ్యాయులు విద్యా ర్థులకు అభినందించారు. వీరిరువురికి ట్యూషన్ చెప్పిన శ్రీవిజ్ఞాన్ స్టడీ సెంటర్ నిర్వాహకులు ఎస్.చైతన్యకుమార్, ఎన్.జగదీష్‌లు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కోటబొమ్మాళి మండలంలో పదవ తరగతి ఫలితాల్లో 97శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి ఎస్.గోవిందరావు తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

కొత్తూరు, మే 6 ప్రభాతవార్త



2022-23 ఏడాదికిగాను జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాలల హవానే సాగింది. శనివారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అధిక శాతం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులదే పైచేయి సాధించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన నివగాం జెడ్పీహెచ్ఎస్‌లోని మెట్టూరుకు చెందిన ఉత్తరకవాటం తనూజ 580 మార్కులు సాధించగా మెట్టూరు జెడ్పీహెచ్ఎస్‌కు చెందినలోతుగెడ్డ తిరుమల 577, పెదకోట దిలీప్ 571 సాధించగా కొత్తూరు హైస్కూల్‌కు చెందిన బి.మహేష్ 572, కడుము జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన వి.మహేష్ 556 మార్కులు సాధించగా వసప కెజిబివి అలాగే కురిగాం జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లకు చెందిన జి.గీతాంజలి, డి.అనితలు 535 మార్కులు సాధించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కొత్తూరు శ్రీరాజ్ శ్రీనివాస్ ఇంగ్లీష్‌మీడియంకు చెందిన కిల్లి మణికంఠ 589 మార్కులు సాధించి పాతపట్నం నియోజకవర్గంలోనే ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటన ద్వారా స్థానిక విలేకర్లకు తెలిపారు. మణికంఠతో పాటు అదేపాఠశాలకు చెందిన దారపు శ్రీజ 576 మార్కులు సాధించి పాఠశాలలో ద్వితీయస్థానం సాధించినట్లు తెలిపారు.

## పదవ తరగతిలో 79శాతం ఉత్తీర్ణత

### -591 మార్కులతక్ష లక్ష్మీనగర్ విద్యార్థి

ఆమదాలవలస, మే 6 ప్రభాతవార్త



ఆమదాలవలస పరిధిలో 15 ప్రభుత్వ పాఠశాలలకు గాను 79శాతం పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. గతంలో శతశాతం సాధించిన లక్ష్మీనగర్ పాఠశాల 591 మార్కులతో షన్ముఖ వికాస్ పట్టణంలో ప్రథమస్థానంగా ఉన్నప్పటికీ 254మంది హాజరుకాగా 204 మంది ఉత్తీర్ణులై 50మంది పది పరీక్షల్లో తప్పారు. గతంతో పోలిస్తే లక్ష్మీనగర్ పాఠశాల ఉత్తీర్ణత శాతం తగ్గింది. దూసి హైస్కూల్‌లో 12 మంది హాజరు కాగా మొత్తం ఉత్తీర్ణత సాధించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా మండలంలో నిలిచింది. కేజీబీవీ పాఠశాలలో జ్యోత్స్న 524 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. 35 మందికి 22 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికల హైస్కూల్‌లో అశ్వితరాజ్ 587 మార్కులు సాధించారు. మొత్తం ప్రభుత్వ పాఠశాలలో 742 మంది విద్యార్థులు పరీక్షలకు మాజరుకాగా 589 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం తగ్గింది. ప్రభుత్వం విద్యాప్రమాణాల్లో చేసిన మార్పులు కారణంగా ఉత్తీర్ణత శాతం తగ్గిందని కొంత మంది తెలియజేస్తున్నప్పటికీ పరీక్ష విధానంలో విద్యార్థులను అవగాహన కల్పించేదుకు ఉపాధ్యాయుల కృషి చేయవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

7-5Pg10:Layout 1 5/7/23 12:54 AM Page 1



# చేపాక్‌లో ముంబయిని చిత్తుచేసిన చెన్నై



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా 29వ మ్యాచ్‌లో చెన్నైజట్టు సులువుగా విజయం సాధించింది. ఆల్‌రౌండ్‌షోతో ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన చెన్నై సూపర్‌కింగ్స్ సులువుగా లక్ష్యంఛేదించింది. 140 పరుగుల టార్గెట్‌ను 17.4 ఓవర్లలోనే ఊదేసింది. ఆరువికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల టేబుల్‌లో ఈ విజయంతో రెండోస్థానానికి చెన్నైజట్టుచేరింది. జట్టులోని బ్యాటర్లలో డేవాన్ కాన్వే 42 బంతుల్లో

## ఆరువికెట్ల తేడాతో ముంబయి జట్టు ఓటమి

44 పరుగులు చేసాడు. రుతురాజ్‌గైక్వాడ్ 16 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, రెండుసిక్సర్లతో రాణించాడు. శివమ్‌దూబే 18 బంతుల్లో 26 పరుగులు మూడుసిక్సర్లతో సాధించాడు. నాటౌట్‌గా నిలిచి చెన్నైకి విక్టరీని అందించాడు.

ముంబయి బౌలర్లలో పియూష్‌చావ్లా రెండు వికెట్లతో సత్తా చాటాడు. ట్రిస్టన్ స్టబ్స్, ఆకాశ్‌మధ్వాల్‌కు చెరోవికెట్ లభించింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన సిఎస్కే ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, డేవాన్ కాన్వేలు అదిరిపోయే బోణీచేసారు. నాలుగు ఓవర్లలోనే 46 పరుగులుచేసారు. రుతురాజ్ దూకుడుతో ఆడగా డేవాన్‌కాన్వే యాంకర్‌గా వ్యవహ రించాడు. ఈజోడీని ముంబయి జట్టు పియూష్‌చావ్లా బ్రేకులువేసాడు. 30 పరుగులు తర్వాత రుతురాజ్‌గైక్వాడ్‌ని ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన రహానే కూడా దూకుడుగా ఆడాడు. దీనితో లక్ష్యఛేదనలో దూకుడు చూపించిన చెన్నై అదేతీరులో కొనసాగింది. 21పరుగులుచేసిన తర్వాత రహానె చావ్లా బౌలింగ్‌లో క్రీజును వీడాడు. 81 పరుగులవద్ద రెండో వికెట్‌ను చెన్నై కోల్పోయింది. తర్వాత వచ్చిన రాయుడు సిక్సర్‌కొట్టి దూకుడు చూపించాడు. వెంటనే ట్రిస్టన్ స్టబ్స్ బౌలింగ్‌లో ఐట్ అయ్యాడు. రాయుడు 12 పరుగులు మాత్రమేచేసాడు. తర్వాత వచ్చిన శివమ్ దూబే వరుస సిక్సర్లతో లక్ష్యం మరింత చేరువచేసాడు. డేవాన్‌కాన్వే 44 పరుగులుచేసి ఆకాష్ మధ్వాల్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. చివరిలో శివమ్‌దూబే తన దూకుడుతో చెన్నైకి సువులైన విజయం అందించాడు. ఈ విక్టరీతో చెన్నైజట్టు పాయింట్ల పట్టికలో రెండోస్థానంలోకి మారింది. అంతకుముందు ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌లో ఎనిమిది వికెట్లనష్టానికి 139 పరుగులుచేసింది.

ముంబయి బ్యాటర్లలో నేహాల్ వధేరా 51 బంతుల్లో 64 పరుగులుచేసారు. ఎనిమిదిఫోర్లు ఒక సిక్సర్‌సాధించాడు. సూర్యకుమార్‌యాదవ్‌ఖ 22 బంతుల్లో 26 పరుగులు మూడు ఫోర్లు సాధించాడు. మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. చెన్నై బౌలర్లలో మతీషా పతిరణా మూడు వికెట్లతో దుమ్మురేపాడు. దీపక్‌చాహార్ తుషార్‌దేశ్‌పాండే చెరోరెండు వికెట్లతో సత్తా చాటారు. రవీంద్రజడేజా ఒక వికెట్‌తీసాడు.




## రన్‌మెషిన్ కింగ్ కోహ్లీ
# చరిత్రాత్మక రికార్డు
### ఏడువేల పరుగులు సాధించిన తొలి బ్యాటర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ చరిత్రాత్మక రికార్డుసాధించాడు. ఢిల్లీ కేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 18 బంతుల్లో 19 పరుగులుచేసిన కోహ్లీ ఐపిఎల్‌లో ఏడువేల పరుగులుచేసిన తొలతి బ్యాటర్‌గా నిలిచాడు. మ్యాచ్‌కి ముందు 6988 పరుగులు రికార్డుతో ఉన్న కోహ్లీ పవర్‌ప్లే ముగిసేలోపే మూడు బౌండరీల సాయంతో ఈరికార్డుసాధించాడు. ఐపిఎల్ 2023 సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న విరాట్‌కోహ్లీ ఇప్పటికే ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో 376 పరుగులుచేసాడు. ఇందులో ఐదు అర్ధసెంచరీలు ఉండటం గమనార్మం. ఓవరాల్‌గా 233 మ్యాచ్‌లు ఆడి 129.53 స్ట్రైక్‌రేట్‌తో ఏడువేల పరుగులు కోహ్లీసాధించాడు. వీటిలో ఐదు సెంచరీలు ఉంటే 614 ఫోర్లు, 229 సిక్సర్లున్నాయి. ఓవరాల్‌గా ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలోకోహ్లీ తర్వాత శిఖర్‌ధావన్ 6536, డేవిడ్ వర్నార్ 6189, రోహిత్‌శర్మ 6063, సురేశ్‌రైనా 5528, ఎబిడివిలతియర్స్ 5162, మహేంద్రసింగ్‌దోనీ 5054, టాప్‌ఏడుర్యాంకుల్లో ఉన్నారు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుంటే మొదటిసీజన్‌నుంచి కూడా బెంగళూరు టీమ్‌కే విరాట్‌కోహ్లీ ఆడుతున్నాడు. 16 ఏళ్లఐపిఎల్‌చరిత్రలో ఇలా ఒకే టీమ్‌కి అన్ని సీజన్లు ఆడిన ఏకైక ప్లేయర్ కోహ్లీయేకావడం గమనార్హం.



## ఘర్షణలో నాదేమీ తప్పులేదు: కోహ్లీ

**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం గ్రౌండ్‌లోజరిగిన ఘర్షణలో జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్, ఆర్సీబీ కెప్టెన్ విరాట్ కోహ్లీల మధ్యజరిగిన ఘర్షణకు సంబంధించి ఇరువురినీ బిసిసిఐమందలించింది. ఐపిఎల్ నిబందనలమేరకు నూరుశాతం మ్యాచ్‌ఫీజు కోత విధించారు. అయితే వివరణ కోరిన బిసిసిఐకి విరాట్‌కోహ్లీ తనతప్పేమీలేదని వివరణ ఇచ్చాడు. బిసిసిఐలో పలువురికి కోహ్లీ లేఖలు రాసాడని తెలుస్తోంది. ఈ ఘర్షణకు సంబంధించి తనది ఎంతమాత్రం తప్పులేదని వివరించినట్లు సమాచారం. అయితే గ్రౌండ్‌లో కోహ్లీ చాలా ఉద్రేకంగా కనిపించినట్లు లక్నో జట్టు సభ్యులు పలువురు ఆరోపించిన సంగతి తెలిసిందే. తన వివరణలో తాను ఎవరినీ కించపరిచే వ్యాఖ్యలు చేయలేదని, తనపై ఇంత భారీ మొత్తం జరిమానా విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని కోహ్లీ అన్నాడు. ఈ ఘర్షణలో కోహ్లీగంభీర్ ఇద్దరిమధ్య వాగ్వాదాన్ని లెవెల్2 నిబంధనలు ఉల్లంఘించినట్లు బిసిసిఐ భావించింది. ఈ ఫైన్‌ను కట్టనక్కర్లేదని తామే దీన్ని చెల్లిస్తామని ఆర్సీబీ యాజమాన్యం స్పష్టంచేసినట్లు చెపుతున్నారు.

## ఐపిఎల్‌లో రోహిత్‌కు కలిసిరాని లక్



**చెన్నై:** ఐపిఎల్ 2023లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ చెత్తరికార్డు సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో చేపాక్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో మూడోస్థానంలో బ్యాటింగ్‌కి వెళ్లిన రోహిత్‌వర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన మహేంద్రసింగ్ ధోనీ ఫీల్డింగ్ ఎంచుకోగా ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్‌ని ఓపెనర్లుగా కామెరూన్‌గ్రీన్ ఆరు, ఇషాన్‌కిషన్ ఏడు పరుగులతో ఆరంభించారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే గ్రీన్ ఔట్‌కాగా తర్వాతరోహిత్‌శర్మ క్రీజులోకి ఎంట్రీ ఇచ్చాడు. సాధారణంగా ఓపెనర్‌గా వచ్చే రోహిత్‌శర్మ ఐపిఎల్ 2023సీజన్‌లో ఘోరంగా విఫలం అయ్యాడు. దాంతో ఈరోజుమ్యాచ్‌లో బ్యాటింగ్‌స్థానాన్ని మూడుకు మార్చుకున్నాడు. కానీ మ్యాచ్‌లోమూడు బంతులే ఆడిన రోహిత్‌శర్మ టీమ్ స్కోరు 14వద్దనే దీపక్‌ఛాహార్ బౌలింగ్‌లో రవీంద్ర జడేజాకి సింపుల్ క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. ఐపిఎల్‌లో 16వ సారి డకౌట్‌గా రోహిత్ వెనుదిరిగాడు. 16 ఏళ్ల టోర్నీ చరిత్రలో అత్యధికసార్లుడకౌట్ అయిన ప్లేయర్‌గానిలిచాడు. రోహిత్‌శర్మ తర్వాత ఈ డకౌట్ రికార్డులో సునీల్‌నరేన్, మన్‌దీప్‌సింగ్, దినేశ్‌కార్తీక్‌లున్నారు. ఈ మూగ్గురూ 15 సార్లు ఇప్పటికే డకౌట్‌గా వెనుదిరిగారు. దీపక్‌చాహార్ బౌలింగ్‌లో రోహిత్ ఔట్ కావడం వరుసగా ఇది మూడోసారి చాహార్ బౌలింగ్‌లో 49 బంతులు ఎదుర్కొన్న రోహిత్ 1122.44 స్ట్రైక్‌రేట్‌తో 60 పరుగులేచేసాడు. ఇందులో 20బంతులు డాట్‌కాగా తొమ్మిది బౌండరీలున్నాయి. రోహిత్ బ్యాటింగ్ ఆర్డర్‌మారినా లక్‌మాత్రం కలిసిరాలేదు.

## ఢిల్లీజట్టును వీడిన అన్రిచ్‌నోర్జే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023లో ఢిల్లీకేపిటల్స్‌కు బిగ్‌షాకన తగిలింది. ఆజట్టుప్రధాన బౌలర్ అన్రిచ్‌నోర్జే జట్టును వీడాడు. తన స్వదేశం దక్షిణాఫ్రికాకు బయలుదేరి వెళుతున్నాడు. ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కుకూడా అతడు అందుబాటులో ఉండటంలేదు. అత్యవసర వ్యక్తిగత కారణాలతో నోర్జే స్వదేశానికి వెళుతున్నట్లు ఢిల్లీకేపిటల్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఎనిమిద ఇమ్యాచ్‌లు ఆడిన ఎన్రిచ్‌నోర్జే ఏడు వికెట్లను తీసాడు. 2/20 ఆతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్. చ8.24 ఎకానమీరికార్డుచేసాడు. మొత్తంగా ఐపిఎల్‌లో 50 వికెట్లు తీసాడు. 38 మ్యాచ్‌ల్లో ఆతడు ఈ ఘనట సాధించాడు. 33 పరుగులు ఇచ్చిమూడు వికెట్లుతీసాడు. ఐపిఎల్‌సీజన్‌మొత్తానికి ఇదే ఆతని బెస్ట్ బౌలింగ్ గణాంకాలని చెప్పవచ్చు. నోర్జేస్థానంలో ఎవరిని రీప్లేస్‌చేయాలనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదనిఢిల్లీకేపిటల్స్ వెల్లడించింది. ప్రస్తుతానికి ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కోసం అందుబాటులో ఉన్న వనరులనే వినియోగిస్తామని తెలిపింది. తర్వాత నోర్జేస్థానాన్ని భర్తీచేస్తామని తెలిపింది. కుటుంబపరమైన అత్యవసర కారణాలతో ఆతను జట్టుకు అందుబాటులో ఉంవడటం లేదని, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని తెలిపింది.

# వాణిజ్యం

## క్రూడాయిల్ ధరలు పైపైకి

**ముంబై, మే 6:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కంటికి 75.37 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదైంది. 71.32 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. ఈ రెండు చోట్ల మూడుశాతం మేర పెరుగుదల కనిపించింది. ఇదే వేగం మున్ముందు కూడా ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను నమోదు చేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉండగా, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 వద్ద నమోదైంది. డీజిల్ ధర ఊ.94.28గా ఉంది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03గా ఉండగా, డీజిల్ ధర రూ.92.76గా ఉంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63గా ఉండగా, డీజిల్ ధర రూ.94.24గా ఉంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94గా ఉండగా, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57గా ఉండగా, డీజిల్ ధర రూ.89.76గా ఉంది. విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110,48గా ఉండగా, డీజిల్ ధర రూ.98.38గా ఉంది. అహ్మదాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.96.63గా ఉండగా, డీజిల్ ధర రూ.92.38గా ఉంది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్‌ధర రూ.109.66గా ఉండగా, డీజిల్ ధర రూ.97.82గా ఉంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24గా ఉండగా, డీజిల్ ధర రూ.94.04గా ఉంది. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87గా ఉండగా, డీజిల్ ధర రూ.96.67గా ఉంది. నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79గా ఉండగా, డీజిల్ ధర రూ.89.96గా ఉంది. గురు గావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18గా ఉండగా, డీజిల్ ధర రూ.90.05గా ఉంది. చండీగఢ్‌లో పెట్రోల్‌ధర రూ.96.20గా ఉండగా, డీజిల్ ధర రూ.84.26గా ఉంది.




## పేటిఎంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**ముంబై, మే 6:** ప్రముఖ ఆన్‌లైన్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్ పేటిఎం తన కొత్త టెక్ ప్లాట్‌ఫారమ్‌లో కృత్రిమ మేధస్సును (ఏఐ) ఉపయోగించనుంది. మోసాలను గుర్తించడం, కస్టమర్ కేర్ సర్వీస్‌లను మెరుగుపరచడం వంటి వాటి కోసం జనరేటివ్ ఏఐను వాడనున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ శేఖర్ శర్మ తెలిపారు. గత యేడాది కాలంగా దీని కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, మా వ్యాపారాన్ని మరిన్ని కొత్తపుంతలు తొక్కించడానికి, అలాగే టెక్స్ట్, ఆడియో, విడియో, కోడ్ మొదలైన వాటిని విశ్లేషించడం వంటి నిర్దిష్ట విధులను నిర్వహించడానికి, వివిధసమస్యల పరిష్కారానికి ఇది సహాయపడుతుందని అన్నారు. కొత్త టెక్ ప్లాట్‌ఫారమ్ పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేయబడిందని, ప్రస్తుత లావాదేవీల సంఖ్య కంటే 10 రెట్లు నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని కంపెనీ ఎగ్జి క్యూటివ్‌లు పేర్కొన్నారు. పేటిఎం ఆదాయం మార్చి త్రైమాసికంలో 52 శాతం పెరిగి రూ.2,335 కోట్లకు చేరుకోగా, నష్టం రూ.763 కోట్ల నుంచి రూ.168 కోట్లకు తగ్గింది. చెల్లింపుల సేవల ఆదాయం 41శాతం పెరిగి రూ.1,467 కోట్లకు చేరుకుంది. స్థూల వ్యాపార విలువ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసికంలో 40శాతం పెరిగి రూ.3.62 లక్షల కోట్లకు చేరుకుంది.

## హెచ్‌డిఎఫ్‌సికి 675 కొత్త బ్రాంచ్‌లు

**ముంబై, మే 6:** ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తాజాగా గుడ్‌న్యూస్ అందించింది. బ్యాంకు బ్రాంచులను మరింత విస్తరిస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. పాక్షిక పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోబ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు తెలిపింది. దీని వల్ల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరింత మంది కస్టమర్లకు చేరువ అవుతుందని పేర్కొంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు దేశవ్యాప్తంగా మరో 675 బ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వచ్చే 12 నుంచి 14 నెలల కాలంలో ఈ బ్యాంకు బ్రాంచులు అన్నీ అందుబాటులోకి వాస్తాయని తెలిపింది. దీంతో బ్యాంకు బ్రాంచుల సంఖ్య పాక్షిక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5వేలకు చేరువ అవుతుందని పేర్కొంది. మార్చి 31 నాటికి చూస్తే, బ్యాంకు మొత్తం బ్రాంచుల్లో పాక్షిక పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్రాంచుల వాటా 52 శాతంగా ఉంది. బ్యాంకు బిజినెస్‌ను మరింత పెంచుకోవాలనే లక్ష్యంతో బ్యాంకు ఈ విధంగా కొత్త బ్రాంచులను ప్రారంభిస్తోంది. డిపాజిట్లు, అడ్వాన్స్‌లను మరింత పెంచుకోవాలని బ్యాంకు భావిస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాలు, పాక్షిక పట్టణాలు లక్ష్యంగా ముందుకువెళ్తోంది. రైతులు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ సహా అన్ని వర్గాల వారికి మెరుగైన ప్రీమియం బ్యాంకింగ్ సేవలు అందించనుంది. వచ్చే యేడాది కాలంలో ఏకంగా లక్ష మంది కొత్త కస్టమర్లను ఈ ప్రాంతం నుంచి పొందాలని బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించుకుంది. మెట్రో నగరాలు, టైర్ 1 పట్టణాలు కాకుండా చాలా మంది జీవిస్తున్నారని, వీరందరూ కూడా మెరుగైన బ్యాంకింగ్ సేవలు కోరుకుంటున్నారని బ్యాంకు పేర్కొంటోంది. అందుకే బ్యాంకు సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించుకుంటూ వెళ్తున్నామని తెలిపింది. కస్టమర్లకు రుణాల నుంచి పలు రకాల సేవలు అందిస్తామని పేర్కొంది. రైతులకు అగ్రిటెక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపింది. గోల్డ్ లోన్స్‌పై ప్రాసెసింగ్ ఫీజు మాఫీ సహా ఇతర రకాల బెనిఫిట్స్ పొందవచ్చని వివరించింది.




## గోఫస్ట్ రికవరీకి 'వాడియా' ప్లాన్?

**ముంబై, మే 6:** దేశీయ విమానయాన రంగంలో లోకాస్ట్ బడ్జెట్ క్యారియర్ గో ఫస్ట్ అకస్మాత్తుగా దివాలా ప్రక్రియకు వెళుతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ క్రమంలో యజమాని వాడియా గ్రూప్ బ్యాంకులతో వన్-టైమ్ సెటిల్‌మెంట్‌కు ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఏ రుణంపై కూడా విమాన సంస్థ డిఫాల్ట్ కాలేదు కాబట్టి తాజా సెటిల్‌మెంట్ ప్రణాళిక ద్వారా భారీగా తగ్గింపును పొందవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గో ఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా దివాలా పిటిషన్ పరిష్కారం కోసం మాత్రమేనని, ప్రమోటర్ వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ నుంచి నిష్క్రమించడం లేదని చెప్పారు. 17 యేళ్లకుపైగా విమానాలను నడుపుతున్న గో ఫస్ట్, సెక్షన్ 7, సెక్షన్ 9కి బదులుగా సెక్షన్ 10 కింద ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ (ఐబిసి) పిటిషన్ దాఖలు చేసింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ వ్యవహారంలో తమ ప్రమేయం ఉండదని స్పష్టం చేసింది. ఎన్‌సిఎల్‌టి దీనిని పరిష్కరిస్తుందని తెలిపింది. సంచలన నిర్ణయంతో మార్చి 2న తన విమానాలను తాత్కాలికంగా రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అయితే ఈ గడువును కంపెనీ క్రమంగా పెంచుకుంటూ పోతోంది. ఈ క్రమంలో ఈ నెల 12 వరకు విమానాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. టిక్కెట్లు కొన్న ప్రయాణికులకు డబ్బు పూర్తిగా రిఫండ్ చేస్తామని వెల్లడించింది. ప్రతి రోజూ 180-185 ఫ్లైట్లను నడుపుతూ 30వేల మందిని గమ్యస్థానాలకు చేర్చేది. ఇంజిన్ల సప్లై కారణాలతో 28 విమానాలను ఇప్పటికే గ్రౌండ్ చేసింది. ఈయేడాది ఆగస్టు లేదా సెప్టెంబరు నాటికి విమానయాన సంస్థ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించవచ్చని అంచనా వేస్తోంది. అయితే భారత విమానయాన చరిత్రను ఒకసారి గమనిస్తే, గ్రౌండింగ్ తర్వాత ఏ విమాన యాన సంస్థ కూడా కార్యకలాపాలను తిరిగి ప్రారంభించిన దాఖలాలు లేవు. దీనికి ముందు జెట్ ఎయిర్‌వేస్ కంపెనీని తిరిగి పునరుద్ధరించాలని సుదీర్ఘంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అవి కార్యరూపం దాల్చడం లేదు.




## కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, మే 6:** గత మూడు, నాలుగు రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధరలు శనివారం క్షీణించాయి. 10 గ్రాముల 22 క్యారెట్లకు రూ.700, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.760మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,500లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. ఢిల్లీలో 10గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,650గా ఉండగా, 24క్యారెట్లు రూ.61,790గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా ఉండగా, 24క్యారెట్లు రూ.61,640గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరుచ్చి, తిరునవ్వేలలో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.56,920గా ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా ప్రతికూల ప్రభావాల నేపథ్యంలో ఇటీవల కాలంలో బంగారం ధరలకురెక్కలు వచ్చాయి. ఇక ఈ ధరలు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## పాక్‌కు ఐఎంఎఫ్ షాక్

**ఇస్లామాబాద్, మే 6:** దాయాది పాకిస్థాన్ ఐఎంఎఫ్ సహాయం కోసం పడరాని పాట్లు పడుతోంది. దీంతో అక్కడి ప్రజలు ఎన్నడూ లేని విధంగా ధరల భారాన్ని మోస్తున్నారు. కరెంటు, ఇంధనం నుంచి ఆహారపదార్థాల వరకు అన్నింటి ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతూ పోతోంది. ఈ పరిస్థితుల్లో అప్పు పొందేందుకు ఐఎంఎఫ్ పెట్టిన షరతులకు పాక్ తలొగ్గింది. ఈ క్రమంలో ఇప్పటికే అంగీకరించిన రుణ సదుపాయం కింద నిధులను విడుదల చేయడానికి ప్రపంచ ఆర్థిక సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడానికి అన్ని షరతులను నెరవేర్చినట్లు నగదు కొరత ఉన్న పాకిస్థాన్ ప్రభుత్వ వాదనను ఐఎంఎఫ్ తిరస్కరించింది. షరతులను నెరవేర్చితే 6 బిలియన్ డాలర్లను అందించడానికి ఒప్పందంపై 2019లో సంతకం చేసిన విషయం విదితమే. రుణం పొందాలంటే పాక్ అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేయాలని ఐఎంఎఫ్ పట్టుబట్టింది. అయితే పాక్ ప్రధాని, ఆర్థిక మంత్రి మాత్రం తాము ఒప్పందానికి అసవరమైన అన్ని షరతులను నెరవేర్చామని, రుణాన్ని వాయిదా వేయడానికి ఎలాంటి కారణాలు లేవంటూ పదేపదే చెబుతున్నారు. అయితే పాక్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఐఎంఎఫ్ మాత్రం నిరాకరిస్తూ తాజాగా ప్రకటన వెలువరించింది. ఈ యేడాది జూన్ నాటికి ఫైనాన్సింగ్ అంతరాన్ని పూడ్చేందుకు పాకిస్థాన్‌కు 6 బిలియన్ డాలరులన అవసరమని పాక్ ఆర్థిక మంత్రి చెప్పారు. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, యునైటెడ్, అరబ్ ఎమిరేట్స్ 3 బిలియన్ డాలర్లు అందచేస్తామని ఇప్పటికే దాయాదికి హామీ ఇచ్చాయి. అయితే మిగిలిన రుణాన్ని పొందడానికి ఎలాంటి హామీ లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో రుణాలు, రుణ వడ్డీలకు మాత్రమే పాక్ ఏకంగా 4 బిలియణ్ డాలర్లను చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. మరోపక్క విదేశీ మారక నిల్వలు వేగంగా కరిగిపోవడం పాకిస్థాన్‌ను పతనం అంచుకు నెడుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.